8-10Pg1exHMNWJQE.qxd:8-10Pg1exHMNWJQE.qxd 1/1/02 7:19 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
8-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 251 పేజీలు: 14 వెల: 6.50

అమెరికా ఎన్నికల్లో అంతరిక్షం నుంచే సునీత ఓటు 5వ
యేడాదిలో ఇజ్రాయెల్‌పై 26వేల రాకెట్ దాడులు

## ధరల అదుపునకు చర్యలు

### వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు



టమాటా, ఉల్లి ధరలు పెరుగుదలపై సమీక్షిస్తున్న వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు


**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు బజారు ద్వారా ఉల్లి.టమోటాలను మార్కెట్ కన్నా అత్యంత తక్కువ ధరకు అందిస్తాని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. టమాటా, ఉల్లి ధరలు పెరుగుదల అంశంపై సచివాలయంలో సమీక్ష నిర్వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వర్షాలు, వరదలు ప్రభావం,ఇతర కారణాలతో టమోటా,ఉల్లి ఉత్పత్తి తగ్గిపోయాయనే సాకుతో వాటిని బ్లాక్‌చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. >>2

## మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

### అత్యున్నత పురస్కారానికి ఎంపికైన అమెరికన్ శాస్త్రజ్ఞులు



విక్టర్ ఆంబ్రోస్



గారీ కువ్‌కున్

**స్టాక్‌హోమ్, అక్టోబరు 7:** వైద్యశాస్త్రంలో విశేష పరిశోధనలు చేసినందుకుగాను శాస్త్రవేత్తలు విక్టర్ ఆంబ్రోస్,గారీ కువ్‌కున్‌లకు నోబెల్ పురస్కారం లభించింది. స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ యూనివర్సిటీ, నోబెల్ అసెంబ్లీలు ఈఅవార్డుకు వీరిద్దరిని ఎంపిక చేసాయి. ఇరువురికి 11 మిలి >>2

# ఆ 15 వేల కోట్ల నిధుల్విండి



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

### వరదసాయం రూ.7వేల కోట్లుపైగా కేటాయించండి
### ప్రధాని మోడీని కోరిన సిఎం చంద్రబాబు
### రైల్వేజోన్, విశాఖ ఉక్కు, అమరావతికి ప్రపంచబ్యాంకు నిధులు, పోలవరానికి సాయం వంటి కీలకాంశాలపై ప్రధానితో చర్చలు జరిపిన సిఎం
### రాష్ట్ర పునర్నిర్మాణానికి సహకరించాలని వినతి

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అవసరమైన నిధులను అందివ్వడం ద్వారా సహకరించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు.రాష్ట్రానికి అత్యవసర సహాయక నిధులుగా రూ. 1050కోట్లుపైగా కేటాయించడం పట్ల ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థిక ప్రణాళికలో కేటాయించిన రూ.15వేలకోట్లు నిధులను విడుదల చేయాలని కోరారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. బుడమేరు వరదలపై నివేదిక తర్వాత తొలిసారి ప్రధానిని కలిశారు. వరద సాయంగా రాష్ట్రానికి రూ.7వేల కోట్లుకు పైగా కేటా యించాలని చంద్రబాబు ప్రధాని నరేంద్రమోడీని అభ్యర్థించారు.జ రైల్వే జోన్ ఏర్పాటు విశాఖ ఉక్కును స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియాలో విలీనం, అమరావతికి ప్రపంచ బ్యాంకు నిధుల విధులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చూడటం, పోలవరం నిర్మాణానికి నిధులు విడుదలపై ప్రధానితో చంద్రబాబు చర్చించినట్లు సమాచారం. రాజధాని అమరావతి నిర్మాణాన్ని రాష్ట్ర సర్కారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా బావిస్తోందని. ఈ క్రమంలోనే అమరావతి నిర్మాణం కోసం బడ్జెట్ అందించాలని కోరినట్లు తెలుస్తోంది. విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై కీలకంగా చర్చించారు.ఈ విషయంలో సీల్‌లో ప్లాంటును కలిపివేస్తే కలిగే ప్రయోజనాలను గమనించాలని చంద్రబాబు పీఎం మోడీని కోరారు. పోలవరం నిర్మాణం నిధులపై కొంత జాప్యం జరుగుతుందని,దీనికి వెంటనే నిధులను కేటాయించాలన్నారు.కీలకం ధయా ఫ్రమ్ వాల్‌ను నూతనంగా నిర్మిస్తున్నందున,ఇందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.నిర్మాణం వ్యయం జాప్యం వలన పెరిగితే ఇబ్బందన్నారు.అందువలన పోలవరం నిర్మాణంలో నిధుల కొరతలేకుండా చూడాలని ప్రధానిని సీఎం చంద్రబాబు ప్రత్యేకం చర్చించారు.ఆయన ఇటీవల ప్రపంచ బ్యాంకు అమరావతిలో పర్యటించి రూ.15కోట్లు నిధుల ఇచ్చేందుకు ప్రాథమికంగా అంగీకరించినట్లు సమాచారంవచ్చిందని. తొలి విడత రూ.3500లు కేటాయింపు ప్రతిపాదనలపై శ్రద్ధ తీసుకోవాలని సీఎం చంద్రబాబు పీఎం నరేంద్రమోడీని అభ్యర్థించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలుగా మీరు ఆదుకోవాలి,అందుకు అనుగుణంగా మాకు నిధులు కేటాయించండని ప్రధానిని సీఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రానికి ఆర్థిక సాయంతో సహా, రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందుల్ని ప్రధాన మంత్రికి నివేదించారు. ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రానికి ఆర్థిక సాయం ఇవ్వడంతోపాటు మౌలికవసతులను కల్పించాలని >>2



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు. రూపే డిజిటల్ పేమెంట్‌ను వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని

## మాల్దీవుల అభివృద్ధిలో భారత్ పాత్ర కీలకం

### ఇరుదేశాధినేతల ద్వైపాక్షిక భేటీలో ప్రధాని మోడీ
### రూపే కార్డు సేవలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని
### భారీ సాయం అందించడానికి ఒప్పందం

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ద్వీపకల్పదేశానికి కష్టమొస్తే ఆదుకునే విషయంలో ముందుండే తొలిదేశం భారత్ అని ప్రధానిమోడీ అన్నారు. అందుకు అనుగుణంగానే కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా,మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి తొలి లావాదే వీని మోడీ ముయిజ్జు విడియోకాన్ఫరెన్స్ ద్వారా చూసారు.ముందుగా ముయిజ్జు మాల్దీవుల >>2



కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మంత్రి అనిత

## వామపక్ష తీవ్రవాదం కఠినంగా అణచివేత

### కేంద్ర సమీక్షా సమావేశంలో రాష్ట్ర హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద ఉద్యమం అణచివేతకు అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉన్నామని ఏపీ హోంశాఖా మంత్రి అనిత వంగలపూడి స్పష్టం చేసారు. రాష్ట్రంలో తీవ్రవాద శక్తులపై కట్టుదిట్టమైన నిఘా ఉందన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నేడు వామపక్ష తీవ్రవాదంపై సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో,విజ్ఞాన్‌భవన్ నందు ఈ సమావేశం నిర్వహించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా రాష్ట్రాల ముఖ్యమంత్రులు,వివిధ రాష్ట్రాల హోం మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక పోలీసు అధి >>2

# వన్యప్రాణుల రక్షణకు ప్రణాళిక

### అడవులకు, జంతువులకు నష్టం జరిగితే సహించం
### విశాఖ ఉక్కు కోసం త్యాగాలు చేసిన వారిని మరవొద్దు
### వన్యప్రాణి వారోత్సవంలో డి.సిఎం పవన్
### సముద్ర జీవసాక్ష్యం అనే ప్రత్యేక యాప్‌ను ప్రారంభించిన డి.సిఎం



**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** వసుధైక కుటుంబంలో సమస్త జీవకోటికి చోటు ఉందని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.వాటిలో మనిషి ఒకడు. మన కున్న సాంకేతికత, విజ్ఞానంతో ఇతర జీవ రాశుల కంటే మనం ఉన్నత దశలో ఉన్నాం. మనపై ఆధారపడిన మనతోపాటు జీవనం సాగించే ఇతర జీవ రాశులన్నింటినీ రక్షించుకుంటేనే మనిషి సాగిస్తున్న ఈ దశ స్వచ్ఛంగా సాగిపోతుందన్నారు. ఈ మాటలనే వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు చెబుతున్నాయని పవన్ కల్యాణ్ అన్నారు. వన్య ప్రాణులు, సముద్ర జీవులు, ఇతర జీవరాశి పూర్తి మనుగడలో ఉంటేనే మనిషికి స్వచ్ఛమైన గాలి, నీరు అందుతుంది. ఇతర జీవుల మనుగడ మీద మన ఉనికి ఆధారపడి ఉందనే విషయం నిత్యం గుర్తుంచుకోవాలని సూచించారు. పర్యావరణ వన్య ప్రాణుల సంరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని అన్నారు. అరణ్య భవన్‌లో నిర్వహించిన 70వ వన్యప్రాణి వారోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవన్ కల్యాణ్ హాజరయ్యారు. అటవీశాఖ ఉన్నతాధికారులు, వివిధపాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వన్య ప్రాణుల రక్షణ అనేది మన జీవన విధానంలో భాగం కావాలి. నల్లమల చెంచులు తమ జీవన విధానంలో వణ్యప్రాణులను దేవుళ్లుగా భావిస్తారు. పెద్దపులిని పెద్దమ్మ దేవుడుగా ఎలుగు బంటిని లింగమయ్యగా, అడవిపందిని బంగారు మైసమ్మగా రేసు కుక్కను బవరమ్మగా కొలుస్తారు. మన వేదాలు, పురాణాల్లో సైతం మత్స్యావతారం, కూర్మావతారం. వరాహ అవతారానికి విశిష్టత ఉంది. మనతో పాటు వన్యప్రాణుల రక్షణ వాటికి ఇవ్వాల్సిన విలువ గురించి పురాణగాధలు చెప్పే గొప్ప విషయాలు ఇవే. సముద్ర జీవుల్ని రక్షించడానికి ప్రత్యేకంగా ఓ సంస్థ పని చేయడం నాకు ఆనందం కలిగించింది. సముద్ర తాబేళ్ల రక్షణ కోసం వారు పనిచేస్తున్న తీరు ప్రశంసనీయం. వీరిలో మత్స్యకారులు ఉన్నారు. ఒకప్పుడు వలలో తాబేళ్లుపడితే వాటిని ఒడ్డుకు తీసుకొచ్చేవారు. అలాంటి వారు ఇప్పుడు తాబేళ్లు వలలో చిక్కితే వల కోసి మరీ వాటిని మళ్లీ సముద్రంలోకి వదిలేస్తున్నారు. వేటాడే మత్స్యకారులే ఇప్పుడు రక్షకుల య్యారు. కొన్ని అవసరాలరీత్యా మనిషి సముద్ర జీవులను వేటాడుతున్నాడు. విశిష్టమైన జాతులను మెడిసిన్ కోసమో, ఇతర అవసరాల కోసమంటూ సేకరిస్తున్నాం. అయితే సేకరించే మనిషే వాటి జాతిని పెంచేందుకు కూడా ఆలోచన చేయాలి. లేకుంటే భవిష్యత్తు తరాలకు ఈ విశిష్టమైన అరుదైన సంపదను ఇవ్వలేని పరిస్థితులు ఏర్పడతాయి. పర్యావరణ వన్య ప్రాణి సంరక్షణతోనే జీవ కోటి మనుగడ సాధ్యమనే విషయాన్ని తెలియజేస్తూ అటవీ >>2

## మూడు రోజులు వర్ష సూచన

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని అమరావతి వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల లోనే అరేబియాలో ఒకటి, బంగాళాఖాతంలో రెండు తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. వీటిప్రభావంతో ఈ నెల 10 తర్వాత కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు. తూర్పుగోదావరి, ఏలూరు, అనంతపురం, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు, నంద్యాల, ఎన్టీఆర్, అనకాపల్లి, కర్నూలు తదితరల జిల్లాల్లో వర్షాలు కురిశాయి. ఇదే సందర్భంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో వేడి వాతావరణం కొనసాగుతోంది.విజయవాడ, విశాఖపట్నం, తుని, కాకినాడ, నరసాపురం, మచిలీపట్నం, నందిగామ, కావలి, నెల్లూరు, కడప, అనంతపురం, తిరుపతి తదితర ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు పెరిగాయని వాతావరణ శాఖ వివరించింది.

## దసరా- దీపావళికి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 7 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ఇప్పటికే వందలాది రైలు సర్వీసులను నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే తాజాగా ప్రయాణికుల డిమాండ్ మేరకు తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం మరికొన్ని పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. **తిరుపతి-శ్రీకాకుళం మధ్య ప్రత్యేక రైళ్లు :**తిరుపతి నుంచి శ్రీకాకుళం వెళ్లే నెంబర్ 07440 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 6 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారం సాయంత్రం 5:10 గంటలకు తిరుపతి న ఉంచి బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 12:15 గంటలకు శ్రీకాకుళం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో శ్రీకాకుళం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్07441 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 07 నుంచి డిసెంబర్ 02 వరకు ప్రతి సోమవారాల్లో మధ్యాహ్నం 03:00గం.ల >>2

## రూ.290 కోట్లతో రహదారి మరమ్మతులు

### తొలిదశలో 1393రోడ్లకు 7071కి.మీ మేర మరమ్మతులు
### వరదలతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186కోట్లు విడుదల
### రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖమంత్రి బిసి జనార్ధన్ రెడ్డి వెల్లడి

**సచివాలయం, అక్టోబరు 7,ప్రభాతవార్త :** రాష్ట్రంలో మెరుగైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్రవ్యాప్తంగా ధ్వంసమైన 7071కిమీ రహదారులకు సంబంధించిన 1393 రోడ్లను గుంతలరహిత రహదారులుగా మార్చేందుకు రూ.290కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని మంత్రి వెల్లడించారు."రాష్ట్ర రహదా రుల నిర్వహణ,పునరావాసం సవాళ్ళు మరియు ఉత్తమ పద్ధతులు" అన్న అంశంపై నేడు ఏపి ఎస్ ఆర్ఎం యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ జరిగింది.రోడ్లు భవనాల శాఖ,ఏపి ఎస్ఆర్ఎం, సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ లు సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించారు.రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే అధ్యక్షతన జరిగిన వర్క్‌షాప్‌లో మంత్రి బిసి జనార్ధన రెడ్డి తన వీడియో సందేశాన్ని అందించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రహదారులను గుంతలు రహిత రోడ్లుగా మార్చేందుకు సరికొత్త టెక్నాలజీతో ముందుకు సాగుతున్నామని,ఈ విషయంలో ప్రభుత్వానికి ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజనీర్లు టెక్నాలజీ పరంగా సం పూర్ణ సహకారం అందించేందుకు ముందుకు రావ డం, ఎంఓయు కుదుర్చుకోవడం శుభపరిణామం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణకు రూ.186కోట్లను రాష్ట్ర విపత్తు నివారణ నిధి నుంచి విడుదల చేయడం జరిగిందని మంత్రి వివరించారు. కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే మాట్లాడుతూ, గడిచిన కొన్నేళ్ళుగా రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్న స్థితి కి చేరాయని,వీటి నిర్వహణ,పునరుద్ధరణ కోసం ప్రభుత్వం అసాం,గుజరాత్ రాష్ట్రాల్లో అధ్యా యనం చేయడం జరిగిందన్నారు.సరికొత్త టెక్నాలజీతో రోడ్లను బాగుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.రానున్న కాలంలో ఏడాదికి 9వేల కి.మీ మేరక బాగుచేయడానికి నిర్ణయం తీసుకున్నామన్నారు. రోడ్ల నిర్వాహణలో ఎదురవుతున్న సవాళ్ళను పరిష్కరించే >>2



సోమవారం న్యూఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో చర్చలు జరుపుతున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

## రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి భారీగా కేంద్ర నిధులు

### రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో చర్చలు జరిపిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు27,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో రైల్వే అభివృద్ధి కేంద్రం రూ.73,43 కోట్లు పెట్టుబడులకు కేంద్రం ముందుకు వచ్చిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తెలిపారు. సోమవారం సాయంత్రం ఢిల్లీలో పర్యాటనలో భాగం >>2

## లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2వేల కోట్లు పంపిణీ

### డ్వాక్రా సంఘాలకు (పిఎంఇజిపి) ఎంఎస్ఎంఇ హోదా: సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా స్వయం శక్తి సంఘాలకు ఆర్థికంగా మరింత పటిష్టవంతమయ్యేందుకు వీలుగా తమ ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.ఆ దిశలోనే డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.అయిదు లక్షల వరకు రూ.5 లక్షల రుణాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఆ దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ), ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పీఎంఈజీపీ) దీనికి అనుసంధానించాలని నిర్ణయించిందని తెలిపారు.డ్వాక్రా సంఘాలు ఎంఎస్ఎంఈ హోదాను కల్పిస్తామన్నారు.డ్వాక్రా సంఘాలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు.గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలను పునరుత్తేజం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని "ఎక్స్" వేదికగా సీఎం చంద్రబాబు తన వ్యక్తిగత పోస్టుల్లో పలు అంశాలు వెల్లడించారు.. పొదుపు సంఘాల్లోని మహిళల జీవనోపాధి కల్పనకు బ్యాంకుల ద్వారా ఇస్తున్న గ్రూప్ రుణాలతోపాటు పెద్ద మొత్తంలో వ్యక్తిగత రుణాలు కూడా అందించి ప్రోత్సహించాలని నిర్ణయించింది. బ్యాంకులతో మాట్లాడి ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు రుణంగా ఇప్పిస్తారు. ఒకే సమయంలో సంఘంలో గరిష్ఠంగా ముగ్గురికి అందించే >>2



సోమవారం ప్రధాని మోదీకి జ్ఞాపికను అందచేస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల తదితరులు

# ఆ 15వేల కోట్ల నిధులివ్వండి

>> సీఎం చంద్రబాబు కోరారు.రాష్ట్ర పునర్నిర్మాణానికి అవసరమైన సహకారం అందించాలని ప్రధానితో భేటీలో చంద్రబాబు కోరారు. విజయవాడలో సహా ఆగస్టు నెలలో సంభవించిన వరదలు ఊహించని విపత్తుగా ప్రధానికి చంద్రబాబు వివరించారు.వరద చేసిన నష్టం నుంచి బయటపడేందుకు సహకరించాలని ప్రధానికి విజ్ఞప్తి చేసారు.కీలకంగా రహదారుల మరమ్మత్తులు నిర్వహణకు అత్యవసర నిధులను ప్రత్యేకంగా ఇవ్వాలని కోరారు.కీలకంగా వంతెనల నిర్మాణం,మరమ్మత్తులకు సహకరించాలని అభ్యర్థించారు.గత ప్రభుత్వం ఒక రకమైన ఉన్మాదంతో రాష్ట్రాన్ని నష్టాల పాలు చేసిందన్నారు.ఆ విధ్వంసంతో రాష్ట్రం పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రధాన మంత్రికి చంద్రబాబు నాయుడు సమగ్ర సమాచార నివేదికను అందించారు.ఇక్కట్లను ఎదుర్కొంటున్న తమ రాష్ట్రానికి కేంద్రమే అండగా ఉండాలన్నారు. అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తి చేయడానికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంతో పాటు,కీలక రహదారుల మరమ్మత్తులు,పట్టణ,గ్రామీణ పేదల ఇళ్ళు, జల్ జీవన్ మిషన్ కింద ఇంటింటికి మంచినీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై విజ్ఞప్తులు చేసారు. రాష్ట్రంలో ఆయా రంగాల పరిస్థితులపై ప్రజలకు శ్వేత పత్రాల ద్వారా వివరిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పోర్టుల నిర్మాణం,విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు,భోగాపురం ఎయిర్‌పోర్టు ఇతరఅంశాలపైన ప్రధానితో చంద్రబాబు చర్చించారు. కేంద్ర సహకారం ఉంటే ఐదు నిర్దిష్ట కాల వ్యవధిలోనే రాష్ట్రానికి తిరిగి అభివృద్ధి పథంలోకి ముందుకు తీసుకుని వెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఒక ఆదర్శమైన, మార్గదర్శకమైన దిశలో అడుగులు వేయాలనుకుంటుందని ఇందుకు అన్ని అంశాల్లోను కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని ఆయన ప్రధాని నరేంద్రమోడీని కోరారు.చంద్రబాబు విజ్ఞప్తులపై ప్రధాని నరేంద్రమోడీ సానుకూలరీతిలో స్పందించారని సమాచారం.కచ్చితంగా ఆంధ్రప్రదేశ్‌కు అండగా ఉంటామని ఆయన చంద్రబాబుతో వ్యాఖ్యానించారంటున్నారు. ఇటీవల వివాదస్పదంగా మారిన తిరుమలతిరుపతి శ్రీవారి లడ్డూ అంశంపైన ఈ సందర్భంలో చంద్రబాబును ప్రధాని మోదీ అంశాలపై ఆరా తీసినట్లు సమాచారం.ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం ఉంది. సాయంత్రం 6:15 కి కేంద్ర రైల్వే, సమాచార ప్రసారాల శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ కానున్నట్టు తెలుస్తోంది. రాత్రికి లేదా రేపు ఉదయం 10:30 కి కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీకానున్నట్లు సమాచారం. రేపు ఉదయం 11:30 కి రవాణా మంత్రి నితిన్ గడ్కరీతో ముఖ్యమంత్రి భేటీ అయ్యే అవకాశం ఉంది. ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పీయూష్ గోయల్, హర్దీప్ సింగ్ పూరితో భేటీ కానున్నట్లు తెలుస్తోంది.

# రూ.290కోట్లతో రహదారి మరమ్మతులు

>> దుకు అవసరమైన టెక్నాలజీ రూపకల్పనలో శాస్త్రీయ పరమైన పరిశోధనకు సహకారం అందిస్తున్న ఎస్ఆర్ఎం వర్సిటీ సివిల్ ఇంజనీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన సిఎస్ఐఆర్ సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ మనోరంజన్ పారిడా రోడ్ల నాణ్యతకు సంబంధించిన పరిశోధనల గురించి వివరించారు.ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా,ఆర్ అండ్ బి శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నయీముల్లా తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో రోడ్ల సమగ్రాభివృద్ధి,నిర్వహణకు అవసరమైన పలు నిర్ణయాలను ఈ వర్క్‌షాప్‌లో తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టేట్ హైవేస్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి,వర్క్‌షాప్ కన్వీనర్ డాక్టర్ ఉమామహేశ్వరరావు,బిల్డర్స్ అసోసియేషన్ ఏపి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు,వి.వెంకటేశ్వరరావు,ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సివిల్ ఇంజనీర్స్ డాక్టర్ రవితేజ,డాక్టర్ ప్రణవ్,డాక్టర్ భరత్,ఆర్ అండ్ బి ఇంజనీర్లు పలువురు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల రక్షణకు ప్రణాళిక

>> శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఎగ్జిబిషన్ ను పవన్ కల్యాణ్ ప్రారంభించి ప్రతి గ్యాలరీని తిలకించారు. వన్య ప్రాణుల సంరక్షణ, వేటాడుతున్న చర్యలపై అధికారులతో చర్చించారు. వన్యప్రాణుల విశేషాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేకంగా ఉన్న సముద్ర తాబేళ్ల బొమ్మలను ఆయన ఫోన్లో ఫోటోలు తీసుకున్నారు. సముద్ర జీవ సాక్ష్యం అనే ప్రత్యేక యాప్‌ను ప్రారంభించారు. అక్టోబర్ 2 నుంచి 8వ తేదీవరకు జరిగిన వన్య ప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో మంగళగిరి ప్రాంతం పరిధిలోని స్కూళ్లలో అనేక పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికైన విద్యార్థులకు పవన్ కల్యాణ్ బహుమతులు అందజేశారు. ఇక పవన్ కల్యాణ్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు కలిసి తమ సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 32 మంది బలిదానాలు, 16 వేల మంది నిర్వాసితుల త్యాగాలు , 24 వేల ఎకరాలు భూ సేకరణతో ఏర్పాటైన పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ అన్నారు. ఈ పరిశ్రమ కోసం అంతమంది చేసిన త్యాగాలను ఎవరూ మరచిపోకూడదు. వారి త్యాగాలతో ఏర్పాడిన పరిశ్రమలను కాపాడుకోవాలనే భావోద్వేగం ప్లాంట్ లో పని చేసే ప్రతి ఒక్కరిలోనూ కార్మిక, ఉద్యోగ సంఘాల నేతల్లో కూడా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ పరిశ్రమలు కాపాడుకునేందుకు కార్మికులు, ఉద్యోగులు, భూ నిర్వాసితులు తెలియజేసిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు సంబంధించిన వివిధ కార్మిక సంఘాలు ఉక్కు పరిరక్షణ సంఘాల ప్రతినిధులు పవన్ కళ్యాణ్ తో సమావేశమయ్యారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రయివేటీకరణకాకుండా కాపాడాలని ఆ ప్రతినిధులు కోరారు. 12500 మంది ఉద్యోగులు 14 వేలమంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారని వారికి కొద్ది నెలలుగా పలు అలవెన్సులు కూడా అందటం లేదని తెలిపారు. విశాఖ ఉక్కును నిలబెట్టుకోనేందుకు కార్మిక ఉద్యోగ సంఘాలు తరపున మీరు చేసే ప్రతిపాదనలు వివరించారు. అదేవిధంగా మనవైపు నుంచి ఉన్న ఇబ్బందులను కూడా మనం తెలుసుకొని సరిదిద్దుకోవాలి అని సూచించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియజేసే విషయాలపై వారితో చర్చించి నివేదికను రూపొందించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ కార్మిక ఉద్యోగసంఘాల నేతలతో మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు అమ్మేద్దామని మీ ముందు ప్రతిపాదించిన మాట నిజమేనా? అని అడిగారు. ఆ ప్రతిపాదన వాస్తవమే అని ఆ నేతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ ఐఎన్‌టియూసి , బి.ఎం.ఎస్, సి.ఐ.టి.యు.సి. ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ టి.ఎన్.టి.యూ.సి., డి.ఎస్.యు., యూ.ఎస్.ఈ, వి.ఎం.ఎస్ యూనియన్ యూత్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు జనసేన పార్టీ పిఏసి సభ్యులు కోన తాతారావు, పార్టీ రాష్ట్రకార్యదర్శి గడసాల అప్పారావు భీమిలి పార్టీ ఇంచార్జ్ పంచకర్ల సందీప్ పాల్గొన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి నివాళి అర్పిస్తున్న మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

# వామపక్ష తీవ్రవాదం కఠినంగా అణచివేత

>> కారుల గౌరవ వేతనానికి సంబంధించి రూ. 25.69 కోట్ల రియంబర్స్‌మెంటు చేయాల్సిఉందిగా కేంద్ర హోం మంత్రిని కోరామని రాష్ట్ర హోంమంత్రి తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద నిర్మూలనకు 800 మంది ప్రత్యేక పోలీసు అధికారులను కేటాయించాల్సిఉందని కోరడం జరిగిందన్నారు. జూన్ 2023లో ఆరోతేర విధుల నిర్వహణ కోసం 5 కంపెనీల సిఆర్‌పిఎఫ్ బలగాలను రాష్ట్ర నుండి బదిలీ చేయడం జరిగిందని, వాటి పునరాగమనంపై చర్చించామని పేర్కొన్నారు. మెబైలు టవర్ ప్రాజెక్ట్ ఫేజ్-2లో భాగంగా కేంద్రం 346 మెబైల్ టవర్లను కేటాయించగా,211 టవర్లకు సంబంధించి పనులు జరుగుతున్నాయని,మిగతా 53కు సంబంధించి పనులు త్వరగా ప్రారంభించాల్సిన అవసరముందని తెలియచేసామన్నారు. రాష్ట్రం లోని వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో 1455.238.మీ రోడ్లు,వంతెనల నిర్మాణ సంబంధిత ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వానికి ఇటీవలే సమర్పించడం జరిగిందని, వీటిపై తదుపరి ఉత్తర్వులను ఆశిస్తున్నట్లు తెలిపారు. కొత్తవలస మండలం,రెల్లి వద్ద గ్రేహౌండ్స్ తర్ఫీదు కేంద్రం ఏర్పాటుకు 526 ఎకరాల భూమిని గుర్తించామని, ప్రాజెక్ట్ క్లియరెన్స్ గూర్చి చర్చించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల అక్రమ రవాణా,దుర్వినియోగం అరికట్టేందుకు యాంటీ-నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తోందని తెలిపారు. సామర్థ్య నిర్మాణం,ఇతర రాష్ట్రాలతో సమన్వయ టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు సంబంధించి సహాయసహకారాలందించాల్సిందిగా కేంద్ర హోంమంత్రిని కోరామన్నారు. ఈ సమావేశ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్‌షాను కలిసి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను వివరించామన్నారు.తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోను తెలుగురాష్ట్రాల నడుమ శాంతి భద్రతల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

# దసరా- దీపావళికి ప్రత్యేక రైళ్లు

>> కు శ్రీకాకుళం నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 08:20 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, చీరాల,తెనాలి, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్లలో నిలుస్తాయి.

**నాందేడ్-బరంపురం మధ్య ప్రత్యేక రైళ్లు :** నాందేడ్ నుంచి బరంపురం వెళ్లే నెంబర్ 07431 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 12 నుంచి నవంబర్ 30 వరకు ప్రతి శనివారాల్లో మధ్యాహ్నం 3:15 గంటలకు నాందేడ్ నుంచి బయల్దేరి ఆదివారం మధ్యాహ్నం 2:45 గంటలకు బరంపురం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బరంపురం నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07432 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13 నుంచి డిసెంబర్ 01 వరకు ప్రతి ఆదివారాల్లో సాయంత్రం 04:45 గంటలకు బరంపురం నుంచి బయల్దేరి, సోమవారం మధ్యాహ్నం 03:45 గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ముద్ఖేడ్, ధర్మబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, మేడ్చల్, సికింద్రాబాద్, ఖాజీపేట్, వరంగల్లు, మహబూబాబాద్, ఖమ్మం, రాయనపాడు, ఏలూరు, తాడేపల్లి గూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపాడ, పలస, సోంపేట, ఇచ్ఛాపురం స్టేషన్లలో నిలుస్తాయి.

# లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2వేల కోట్లు పంపిణి

>> వెసులుబాటు ఉంది. ఇప్పటికే ఏదైనా యూనిట్ (జీవనోపాధి) ఉన్నవారికి, కొత్తగా ఏర్పాటు చేసుకోవాలనే వారికి ఈ రుణాలు అందిస్తారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షన్నర మంది డ్వాక్రా మహిళలకు రూ.2 వేల కోట్ల మేర వ్యక్తిగత రుణాలు అందించాలని సెర్ప్ అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 1.35 లక్షల మందికి రూ.లక్ష మేర, 15 వేల మందికి రూ.5 లక్షల రుణాలను అందించనున్నారు. లబ్ధిదారుల ఆసక్తి, యూనిట్ ఏర్పాటు వ్యయానికి అనుగుణంగా రుణాన్ని భవిష్యత్తులో రూ.10 లక్షలకు కూడా పెంచుతామని పేర్కొంటున్నారు. డ్వాక్రా మహిళలకు మరింత మేలు చేకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర పథకాలైన ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం (పీఎంఎఫ్ఎంఈ),ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన కార్యక్రమాన్ని (పీఎంఈజీపీ) పథకం కింద ఎంపిక చేసిన జీవనోపాధి ఏర్పాటు చేసుకున్నవారికి రుణంలో 35శాతం రాయితీ వర్తిస్తుంది. ఉదాహరణకు రూ.లక్షరుణం తీసుకుంటే రూ.35వేలు రాయితీ కింద మిన హాయిస్తారు. మిగతా మొత్తాన్ని లబ్ధిదారులు నెలవారీ వాయిదాల్లో తిరిగి చెల్లించాలి. 35% రాయితీ వర్తించే..రూ.లక్ష నుంచి రూ.5 లక్షలతో ఏర్పాటు చేసుకోగలిగే యూనిట్లు ఈ పరిధిలోకి వస్తాయి.కారంపొడి, పసుపు మసాలా పొడి ప్యాకింగ్ యూనిట్,తేనె తాయారీ,బేకరీ, స్వీట్ షాప్,ఐస్‌క్రీమ్,ఊరగాయల తయారీ, ప్యాకింగ్ యూనిట్,అప్పడాల తయారీ,వెజిటబుల్ సోలార్ డ్రయ్యర్ ,భోజనం (బఫే) ప్లేట్ల తయారీ,డీజే సౌండ్ సిస్టమ్,డెయిరీ(పాడి పరిశ్రమ),పౌల్ట్రీ(కోళ్ళ ఫారాలు) తదితరాలకు ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకం పరిధిలో సహకారం లభిస్తోంది.ఇవి కాక ఇన్నోవేటివ్ ఉపాధి అంశాలకు బ్యాంకర్లును ఒప్పించి రుణాలను అందిస్తారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 423604
2nd Prize Rs.7000/- 39994
3rd Prize Rs.3500/-
08493 18587 19372 32476 53181
53690 57414 60749 83995 97552
4th Prize Rs.200/-
0141 1031 1153 2092 2727
3821 4419 4870 9373 9573
5th Prize Rs.100/-
0492 1089 1639 3495 5463
6170 6676 6710 6764 7561
6th Prize Rs.50/-
0137 0954 3656 5125 7046 8300
0155 1151 3780 5237 7094 8328
0188 1163 3790 5278 7184 8429
0241 1431 3797 5403 7208 8504
0306 1462 3816 5530 7379 8528
0327 1489 3856 5531 7409 8545
0374 1538 3987 5543 7493 8702
0446 1580 4000 6120 7513 8905
0467 1713 4143 6131 7546 9139
0473 1806 4330 6243 7615 9314
0488 2375 4417 6350 7663 9414
0498 2500 4493 6441 7808 9437
0556 2732 4529 6462 7921 9616
0663 2828 4539 6649 7933 9623
0687 2912 4779 6805 7941 9725
0781 3327 4788 6830 8093
0871 3399 5004 6944 8151

SINGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 149399
2nd Prize Rs.7000/- 25118
3rd Prize Rs.3500/-
02583 23550 41058 48459 49171
68231 77085 85580 96023 97125
4th Prize Rs.200/-
0769 1575 2819 3121 4511
5994 6016 6637 8783 9955
5th Prize Rs.100/-
0082 0112 1120 1917 2136
3616 7828 9402 9508 9641
6th Prize Rs.50/-
0210 2228 3946 5174 7002 8376
0230 2369 3965 5205 7145 8377
0331 2460 3982 5748 7216 8384
0377 2466 4010 5904 7301 8533
0395 2504 4013 6116 7544 8539
0402 2641 4108 6147 7596 8793
0637 2677 4125 6161 7665 9073
0717 2753 4138 6451 7714 9167
1104 2754 4249 6481 7730 9237
1167 2941 4414 6485 7735 9255
1221 3101 4432 6525 7819 9394
1366 3144 4639 6536 7872 9792
1492 3416 4668 6578 7946 9830
1520 3579 4831 6642 7960 9912
1704 3624 4835 6772 8034 9965
1905 3920 5061 6794 8153
2158 3934 5132 6895 8169

KUIL SERIES Dr No:15
1st Prize Rs.100000/- 810597
2nd Prize Rs.7000/- 83670
3rd Prize Rs.3500/-
01444 27296 49749 52953 65535
66171 76908 79380 79401 83387
4th Prize Rs.200/-
0880 1025 1998 2088 2156
4945 5987 7088 8139 9484
5th Prize Rs.100/-
1134 2738 2871 3684 4047
6291 6308 7660 8325 8898
6th Prize Rs.50/-
0043 1883 3563 5428 6782 8918
0534 1954 3694 5473 6801 8979
0570 1991 3727 6029 6815 9036
0613 2145 3761 6073 6875 9181
0787 2161 3792 6100 7078 9256
1026 2266 3828 6103 7109 9297
1218 2364 3920 6105 7127 9417
1221 2516 4001 6108 7500 9458
1237 2537 4020 6225 7684 9472
1251 2695 4036 6232 7923 9477
1349 2780 4206 6241 7959 9509
1413 2816 4300 6253 8336 9677
1416 3092 4532 6319 8462 9758
1423 3191 4562 6378 8513 9771
1436 3229 4866 6584 8786 9842
1533 3504 5019 6595 8807
1543 3540 5312 6603 8844

ROSA SERIES Dr No:15
1st Prize Rs.100000/- 249986
2nd Prize Rs.7000/- 81539
3rd Prize Rs.3500/-
11043 24500 50128 58068 59271
64385 75048 83379 86001 89092
4th Prize Rs.200/-
0315 0461 0481 1013 2655
3195 6045 7533 9644 9782
5th Prize Rs.100/-
0124 0621 1037 1273 1879
4297 6655 7733 8130 8335
6th Prize Rs.50/-
0005 1606 3030 5068 6732 8261
0051 1701 3033 5224 6757 8483
0132 1771 3166 5441 6829 8532
0153 1796 3447 5466 6873 8584
0180 1830 3499 5588 6975 8588
0184 2079 3630 5640 7215 8702
0306 2224 3641 5687 7277 8740
0321 2301 3759 5761 7296 8746
0426 2454 4038 5991 7507 8779
0480 2484 4247 6095 7510 8957
0794 2635 4365 6137 7593 9006
1087 2733 4433 6187 7647 9208
1107 2762 4447 6264 7784 9265
1145 2835 4594 6418 7842 9303
1243 2842 4677 6446 8042 9754
1347 2883 4814 6455 8186
1388 2959 5023 6657 8241

DEAR SERIES Dr No:15
1st Prize Rs.100000/- 756145
2nd Prize Rs.7000/- 42733
3rd Prize Rs.3500/-
12342 39766 43904 50140 58062
58598 62252 75925 83325 92345
4th Prize Rs.200/-
2063 2318 4161 4979 5219
5678 6391 7962 9806 9866
5th Prize Rs.100/-
0096 1289 1484 2100 2264
3172 4800 5922 8073 8742
6th Prize Rs.50/-
0005 1879 3499 5624 7242 8226
0104 1916 3524 5708 7297 8272
0186 1944 3639 5720 7439 8364
0209 1954 3809 5839 7451 8626
0262 1985 3991 6224 7573 8656
0485 2008 4021 6225 7623 9041
0617 2242 4383 6227 7733 9170
0625 2247 4440 6497 7761 9190
0627 2386 4450 6518 7812 9310
0672 2689 4459 6535 7893 9321
0679 2713 4483 6704 7909 9799
0695 2788 4634 6908 8017 9853
0971 2892 4681 7015 8020 9875
1261 3108 4778 7071 8094 9899
1311 3217 4822 7082 8100 9927
1570 3226 5099 7141 8118
1758 3386 5263 7240 8180

THANGAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 148732
2nd Prize Rs.7000/- 54682
3rd Prize Rs.3500/-
31798 39987 63309 65134 73327
84696 84757 90718 96778 97876
4th Prize Rs.200/-
0038 0062 1839 2476 3027
5466 6852 7236 8724 9585
5th Prize Rs.100/-
3209 3456 4600 5560 5975
6253 7292 7299 9700 9978
6th Prize Rs.50/-
0000 2126 3366 4817 6590 8080
0050 2152 3595 5027 6674 8087
0168 2190 3612 5046 6713 8230
0249 2218 3629 5201 6734 8235
0470 2224 3781 5230 6764 8858
0478 2324 3790 5312 6780 8918
0587 2397 3986 5377 6835 8953
0719 2538 4094 5422 7170 9061
0808 2586 4105 5433 7210 9242
0825 2617 4214 5550 7635 9402
0870 2636 4216 5599 7642 9491
0885 2676 4359 5616 7665 9658
0890 2712 4364 5660 7672 9868
1067 2915 4477 5687 7769 9906
1223 3098 4522 6177 7859 9968
1462 3107 4766 6271 7949
1468 3252 4803 6371 8073

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:15
1st Prize Rs.100000/- 391131
2nd Prize Rs.7000/- 78092
3rd Prize Rs.3500/-
02122 04994 05495 17488 53120
59743 66558 71604 74268 79592
4th Prize Rs.200/-
3063 3389 4059 4500 4560
5653 7705 7733 8079 9828
5th Prize Rs.100/-
0890 2480 5008 5037 5370
5918 5983 7551 8052 8985
6th Prize Rs.50/-
0107 1719 3174 5061 7007 8248
0130 1767 3189 5098 7066 8326
0283 1800 3225 5131 7119 8375
0438 1849 3229 5157 7173 8397
0481 1876 3313 5161 7274 8667
0579 1879 3342 5231 7362 8772
0692 1939 3361 5354 7472 8796
0917 2306 3450 5726 7568 8861
0956 2353 3776 6139 7592 8934
1018 2356 3881 6258 7657 9118
1198 2517 3912 6276 7796 9141
1313 2526 3952 6324 7827 9246
1359 2646 4190 6345 7880 9450
1464 2686 4359 6518 7973 9517
1629 2930 4670 6816 8064 9774
1661 2938 4870 6858 8084
1705 3053 4877 6906 8188

NALLANERAM SERIES Dr No:15
1st Prize Rs.100000/- 454859
2nd Prize Rs.7000/- 22221
3rd Prize Rs.3500/-
09397 13236 27696 36829 46753
87366 88163 90934 93428 98611
4th Prize Rs.200/-
1429 2191 2880 3146 4721
5479 6752 7141 8010 8090
5th Prize Rs.100/-
0748 0883 4143 5332 5655
5791 7698 7764 8618 9725
6th Prize Rs.50/-
0074 1289 2931 4472 6379 7728
0091 1296 2932 4504 6423 7885
0230 1547 2953 4596 6615 7958
0323 1693 3033 4747 6804 7959
0326 1868 3129 4825 6821 8195
0388 1992 3164 5109 6837 8230
0389 2031 3210 5281 6911 8422
0400 2203 3286 5301 6922 8561
0508 2504 3300 5563 6953 8590
0560 2520 3443 5774 7047 8919
0623 2537 3532 5910 7204 9045
0736 2539 3539 5962 7303 9312
1131 2679 3769 6041 7320 9589
1159 2691 3917 6107 7390 9591
1189 2849 3992 6153 7656 9794
1254 2852 4127 6190 7658
1260 2921 4295 6260 7697

KUMARAN SERIES Dr No:15
1st Prize Rs.100000/- 778591
2nd Prize Rs.7000/- 01849
3rd Prize Rs.3500/-
14738 18019 19191 29180 43652
56553 60748 63301 93257 97119
4th Prize Rs.200/-
1935 2009 2427 2604 5200
5427 5562 8115 9564 9807
5th Prize Rs.100/-
0795 1909 5003 5367 5905
6522 7650 8790 8886 9443
6th Prize Rs.50/-
0145 2081 3858 5202 6486 8180
0288 2191 3943 5289 6607 8313
0379 2664 4120 5451 6781 8551
0571 2758 4195 5590 7043 8558
0594 2807 4204 5706 7149 8789
0651 2845 4205 5726 7349 8858
0785 2862 4272 5875 7448 8943
0824 3195 4318 6035 7485 9153
1033 3286 4378 6078 7515 9167
1376 3394 4396 6215 7573 9341
1425 3424 4447 6284 7586 9556
1495 3451 4512 6322 7719 9717
1957 3513 4812 6326 7820 9860
1986 3682 4841 6405 7906 9933
2024 3737 4867 6439 7923 9946
2076 3758 4903 6451 8065
2080 3847 5069 6464 8099

VISHNU SERIES Dr No:15
1st Prize Rs.100000/- 637285
2nd Prize Rs.7000/- 12446
3rd Prize Rs.3500/-
03678 09476 21531 46320 50567
61603 75085 75233 85159 96878
4th Prize Rs.200/-
1669 1855 1982 4459 4745
6382 6780 8440 8546 8871
5th Prize Rs.100/-
0298 0320 0393 0696 1233
2369 4448 4551 5793 7705
6th Prize Rs.50/-
0062 0987 2607 4718 6716 7905
0101 1278 2637 4782 7016 7970
0206 1282 2717 4835 7069 8020
0257 1285 2746 4894 7090 8131
0446 1434 2893 5026 7154 8194
0477 1443 2978 5100 7172 8205
0508 1445 2990 5358 7235 8858
0509 1594 2996 5369 7308 9109
0543 1724 3018 5558 7342 9119
0555 1842 3159 5732 7425 9173
0596 1911 3296 5802 7460 9240
0641 2035 3765 5869 7524 9545
0654 2125 4084 6041 7578 9747
0656 2141 4106 6408 7760 9792
0664 2151 4231 6454 7762 9877
0723 2245 4351 6511 7800
0880 2465 4387 6585 7804

SWARNALAXMI SERIES Dr No:15
1st Prize Rs.100000/- 564573
2nd Prize Rs.7000/- 16390
3rd Prize Rs.3500/-
11776 27359 39121 55436 58347
69900 73748 84309 89067 98873
4th Prize Rs.200/-
1620 2372 2504 2516 5407
6825 7455 8443 8558 9472
5th Prize Rs.100/-
0792 1721 1842 4375 5676
7063 7946 9484 9903 9920
6th Prize Rs.50/-
0066 1869 4122 5565 7114 8592
0122 1924 4301 5752 7136 8602
0162 1972 4362 5811 7302 8729
0294 2053 4374 5813 7345 9058
0910 2240 4394 5866 7413 9165
1184 2243 4406 5869 7437 9179
1219 2705 4408 5923 7441 9187
1240 2716 4484 6039 7657 9273
1269 2765 4759 6042 7669 9288
1343 3026 4829 6115 7977 9291
1553 3147 4852 6378 7991 9433
1605 3228 4915 6386 8054 9436
1712 3448 4927 6419 8202 9544
1764 3525 5281 6583 8235 9633
1767 3543 5312 6608 8362 9658
1843 3849 5330 6673 8454
1851 3875 5497 6728 8491

LION SERIES Dr No:15
1st Prize Rs.100000/- 863223
2nd Prize Rs.7000/- 76483
3rd Prize Rs.3500/-
15459 19805 22677 38654 41092
55321 65385 71407 95576 98989
4th Prize Rs.200/-
0040 0923 1130 1261 1606
2453 4291 6010 6051 9688
5th Prize Rs.100/-
0192 0239 1288 2889 4586
5516 6303 7477 7945 8556
6th Prize Rs.50/-
0119 1841 3114 4608 7102 8894
0265 1933 3121 4631 7232 8901
0390 2277 3187 4777 7334 8905
0493 2331 3443 4851 7397 9063
0495 2433 3461 5173 7498 9190
0735 2654 3484 5261 7591 9299
0783 2657 3534 5461 7853 9300
1031 2678 3663 5753 7886 9449
1080 2745 3852 5869 7918 9521
1193 2749 3910 5978 8112 9553
1226 2764 3921 6390 8158 9747
1364 2809 4009 6498 8188 9852
1455 2823 4144 6834 8266 9877
1502 2971 4154 6858 8309 9884
1637 3035 4156 6859 8498 9939
1712 3093 4235 6983 8618
1762 3100 4370 7032 8830

# భారత్ పాత్ర కీలకం

>> ప్రతినిధిబృందానికి నా ఆహ్వానం అని మన బంధం శతాబ్దాల నాటిది అన్నారు. భారత్ మాల్దీవులకు అతి దగ్గరి పొరుగుదేశం అని సన్నిహిత మిత్రదేశం అన్నారు. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులకు కీలకస్థానం ఉందన్నారు. ఈ దేశంకోసం స్పందించే దేశాల్లో భారత్ ఎప్పుడూ ముందుంటుందని మోడీచెప్పారు. ఒక పొరుగుదేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించామని, మన సహకారానికి వ్యూహాత్మక దిశా నిర్దేశంచేసేలా అడుగులువేస్తున్నట్లు తెలిపారు. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువనిస్తామని, ఈక్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించామన్నారు. మీ అవసరాలకు అనుగుణంగా 400 మిలియన్ డాలర్లు, మూడు వేలకోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ ఒప్పందంపై సంతకంచేసామన్నారు. అలాగే ఒక ఎయిర్‌పోర్టు ప్రారంభించామని, 700 పక్కా ఇళ్లయూనిట్లను నిర్మించి ఇచ్చామన్నారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని అన్నారు. అడ్డు, బెంగళూరులో దౌత్యకార్యాలయాల ఏర్పాటుపై ఇద్దరునేతలు స్పందించారు.

# రాష్ట్రంలో రైల్వే అభివృద్ధికి భారీగా కేంద్ర నిధులు

>> చంద్రబాబు ప్రధాని మోడీ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలుసుకున్నారు.ఈ విషయాన్ని ఎక్స్‌లో తన వ్యక్తిగత ఖాతాలో సీఎం చంద్రబాబు వివరించారు.కేంద్ర రైల్వే ప్రాజెక్టులకు పెండింగ్ నిధుల మంజూరుతో పాటు విశాఖ రైల్వే జోన్ పురోగతిపైనా కేంద్రమంత్రి చర్చించినట్లు చంద్రబాబు తెలిపారు.డిసెంబరు నాటికి విశాఖ రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేసే అవకాశం ఉందన్నారు.విశాఖ రైల్వేజోన్ హామీ నేరవేర్చిన రైల్వే మంత్రికి ధన్యవాదాలు చెప్పానని తెలిపారు. ఏపీలోని మౌలిక వసతులు ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడతామని చెప్పారన్నారు.ఏపీలో రైల్వే హౌరా- చెన్నై మధ్య4 లేనింగ్, 73 స్టేషన్ల ఆధునీకరణ జరుగుతుందని వెల్లడించారు,రాష్ట్రంలో మరిన్ని లోకల్ రైళ్ళు ప్రవేశపెట్టవచ్చుని,ఏపీలో లాజిస్టిక్,కమ్యూటర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు.రైల్వేతో భాగస్వామ్యం రాష్ట్ర ప్రభుత్వం ఏదురుచూస్తోంది తెలిపారు. కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహన నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్,టీడీపీ పార్లమెంటరీ లీడరు లావు కృష్ణదేవరాయలు,ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ చంద్రబాబుతో ఉన్నారు.

## ధరల అదుపునకు చర్యలు:వ్యవసాయమంత్రి అచ్చెన్నాయుడు

>> ఈ పరిస్థితిపై నిఘా పెట్టాలన్నారు.దళారుల ఆటకట్టించాలన్నారు. రైతుల నుంచి నేరుగా ఉల్లి, టమోటా సేకరించాలన్నారు.ఇప్పటికి 1.35లక్షల టమోటొలు,21వేల కిలోల ఉల్లిపాయలు సేకరించి రైతు బజార్లుకు విక్రయానికి పంపిస్తామన్నారు.ప్రతి కుటుంబం నిత్యం వినియోగించే టమోటా .ఉల్లి ధరలను వినియోగదారులకు అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు.ఆధార్‌కార్డు ఆధారంగా వీటిని రైతు బజారులో ఏర్పాటుచేసే స్టాల్స్ ఇవ్వాలన్నారు.ఇదే సమయంలో మార్కెట్‌లో టమోటా, ఉల్లిపాయల అక్రమ నిల్వలను గుర్తించాలన్నారు.మార్కెటింగ్ శాఖ అధ్వర్యంలో టమాట, ఉల్లి కొనుగోళ్లు చేసి రైతు బజార్లలో విక్రయించాలని ఆదేశాలు.ధరలు పెరుగుదల నియంత్రించి సాధారణ ధరలకు విక్రయించే విధంగా చర్యలకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేసారు.

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

>> యన్ల స్వీడిష్ క్రోన్‌లు అంటే డాలర్లలో 1.1 మిలియన్ డాలర్లు అందుతాయి. ప్రతిఏటా నోబెల్ నిర్వాహక సంఘం ముందుగా వైద్యశాస్త్రం నోబెల్ బహుమతులనే ప్రకటిస్తుంది. సైన్స్, సాహిత్యం, మానవతాదృక్పథం విభాగాల్లో కూడా వైద్యశాస్త్రం తర్వాతనే నోబెల్ బహుమతులు ఇస్తుంది. మిగిలిన వాటిని కూడా వరుసవెంబడి ఇస్తుంది. సాహిత్యం, శాంతిస్థాపనకు చేసిన కృషి రంగాల్లో 1901 నుంచి కూడా స్వీడిష్ బిజినెస్ మాన్ ఆల్‌ఫ్రెడ్‌నోబెల్ ఈబహుమతులు అందిస్తున్నారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుపొందిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్‌పేరిట ఈ అవార్డులు ఇస్తుంటారు. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మృతిచెందగా 1901నుంచి ఆయన స్థాపించిన ట్రస్టుద్వారా ఈ అవార్డులు ప్రధానంచేస్తున్నారు. శాంతి బహుమతిని మాత్రం ఓస్లోలో ఇస్తుంటారు. రెండు నార్డిక్ దేశాలమధ్య జరిగిన రాజకీయ పునరేకీకరణ సందర్భంగా శాంతి పురస్కారం మాత్రం ఓస్లోలో అందిస్తారు. జన్యునియంత్రణలో కీలకంగా ఉన్న మైక్రో ఆర్ఎన్ఎను గుర్తించడంలో వీరు ఇద్దరు కీలక కృషిచేస్తారు. గత ఏడాది వైద్యశాస్త్రంలో కొందరు ప్రముఖ పరిశోధకులకు ఈ పురస్కారాలు లభించాయి. 1904లో ఇవాన్ పావ్లోవ్ కుక్కలపై చేసిన ప్రయోగాల్లో వచ్చిన ఫలితాలపై విశ్లేషణ జరిపించారు. 1945లో అలెగ్జాండర్ ఫ్లెమింగ్ పెన్సిలిన్ ఇంజక్షన్‌ను కనుగొన్నందుకుగాను నోబెల్ పురస్కారం అందుకున్నారు. సైన్స్, సాహిత్యం, ఆర్థికశాస్త్రాల్లో బహుమతులు ప్రత్యేకంగా డిసెంబరు 10వ తేదీ జరిగే వేడుకలో అందిస్తారు. ఆరోజు నోబెల్ వర్ధంతి కావడంతో అదేరోజు స్టాక్‌హోం సిటీ హాల్‌లో ప్రత్యేక వేడుకగా నిర్వహించి పురస్కారాలను అందిస్తారు. అదేరోజు ఓస్లోలో నోబెల్ శాంతిపురస్కారం అందచేస్తారు. ఇతరత్రా ఈపురస్కారాలు వివిధ విభాగాల్లో మంగళవారం భౌతిక శాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్య విభాగాల్లో విజేతలను ప్రకటిస్తారు. శుక్రవారంరోజు నోబెల్ శాంతిబహుమతి 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 08-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
పంచమి ఉ.11.18,
జ్యేష్ఠ తె.4.07,
వర్జ్యం ఉ.8.24, 10.07,
దు.ఉ.8.30-9.18, 2) రా.10.45-11.33
శుభసమయం : ఉ.7.00-7.40,
సా.6.40-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆప్తులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** భూములు, గృహం కొనుగోలు చేస్తారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మిథునం:** స్థిరమైన ఉద్యోగం లభిస్తుంది. కాంట్రాక్టులు దక్కించు కొంటారు. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**కర్కాటకం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుండును. సోదరులను కలిసి కష్టసుఖాలను పంచు కొంటారు.

**సింహం:** సన్నిహితుల సాయంతో ముందుకు సాగుతారు. ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా సాగుతాయి.

**కన్య :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. పోగొట్టుకున్న వస్తువులు, పత్రాలు లభ్యమవుతాయి.

**తుల :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాలలోని వారికి ప్రోత్సాహకరంగా వుండును.ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**వృశ్చికం:** పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో చురుకుగా పాల్గొంటారు. విందు,వినోదాలు శుభకార్యాలలో చురుకగా పాల్గొంటారు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.స్వల్పధనలాభం.

**మకరం:** పనులలో ఏర్పడిన ఆటంకాలు తొలగుతాయి. దూరప్రాంతాల నుండి ముఖ్య సమాచారం అందుతుంది.

**కుంభం:** చాకచక్యంగా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకొంటారు. ప్రముఖుల నుండి కీలకసమాచారం అందుతుంది.

**మీనం :** సంతానం నూతన విద్యా, ఉద్యోగ అవకాశాలు పొందుతారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

8-10Pg3exHMNWJQE.qxd:8-10Pg3exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1



## వరద బాధితులకు రెడ్‌క్రాస్ సాయం..

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు దిల్లీలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయం ముందుకొచ్చింది. ముంపు బాధిత ప్రాంతాల్లో తీవ్రంగా నష్టపోయిన న్యూ రాజీవ్‌నగర్‌లోని 1100 కుటుంబాలకు సుమారు రూ.కోటి విలువగల వంట సామగ్రి దుప్పట్లను పంపిణీ చేసింది. విజయవాడలోని రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సొసైటీ ఛైర్మన్ డాక్టర్ శ్రీదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ.కె.ఫరిడా చేతుల మీదుగా సామగ్రిని అందజేశారు. వారు మాట్లాడుతూ జెనీవాలోని అంతర్జాతీయ ప్రధాన కేంద్రం పంపిన నిధులతో జాతీయ సంస్థ తమ అభ్యర్థనల మేరకు సామగ్రిన కొనుగోలు చేసి, పంపిందని పేర్కొన్నారు. వరదల సమయంలో వైద్య శిబిరాల నిర్వహణతోపాటు ఆహార, నీటి ప్యాకెట్లు అందజేసినట్లు చెప్పారు. దేశంలోనే తొలిసారిగా విజయవాడ దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో 49 కళాశాలల విద్యార్థులతో క్లైమెట్ యాక్షన్ గ్రూపులు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి రామారావు, బాలాజీ పాల్గొన్నారు.

## స్కందమాతగాజ్ఞానప్రసూనాంబ

### - మహాచండీదేవిగా ముత్యాలమ్మ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న దసరా నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. సోమవారం అమ్మవారికి ప్రత్యేకత కాబట్టి మహిళా భక్తులు శక్తి ఆలయాలకు, కొండకింద వెలసిన ముత్యాలమ్మ ఆలయంలో, ఏడుగంగమ్మలు నిలుచు స్థలంలోనూ శీతలాంబ అలయం, వాసవి కన్యకారపరమేశ్వరి ఆలయాల్లో మహిళా భక్తులు సందడి చోటు చేసుకుంది.సోమవారం ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబదేవి ఆలయం ఎదురుగా ఉన్న బొమ్మల కొలువులో స్కందమాతాదేవి అలంకారం జరపగా, ముత్యాలమ్మకు మహాచండి దేవి ఆలంకారం జరిపారు. మహిళా భక్తులు భవాని మాల ధరించి పూజలకు హాజరయ్యారు. ముత్యాలమ్మగుడివీధిలోని ముత్యాలమ్మ ఆలయం, అలాగే ఏడుగంగమ్మల ఆలయంలో 'స్కందమాత ఆలంకారం'ప్రత్యేక అలంకారాలు జరిపారు.ఇక ఆలయాల్లో నేతి దీపాలతో కళ కళ లాడింది.ఆలయాధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శనం, అలాగే తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి గర్భగుడి ఎదురుగా ఏర్పాటు చేసిన బొమ్మల కొలువులో అమ్మవారి రూపాల అలంకారాలు ఎంతగానోఆకట్టుకుంటున్నాయి. ఆలయం లోనికి భక్తులు ఉదయం నుంచి వస్తుంటారు కాబట్టి మహిళా భక్తులు ప్రధాన ఆలయంలో దర్శనం చేసుకుంటున్నారు. అమ్మవారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకారం ప్రత్యేకంగా కనబడింది. ఇక బొమ్మల కొలువులో వెలసిన అమ్మవారికి స్కందమాతా దేవి అలంకారాన్ని ఆలయ అలంకార గురుకుల్ రాజేష్,సూరిలు కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు తీర్చి దిద్దారు. కాగా ఆలయానికి అనుబంధంగా ఉన్న దుర్గమ్మ కొండపై అమ్మవారికి అన్నపూర్ణాదేవి అలంకారం నిర్వహించారు.కాగా బజారువీధిలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ధనలక్ష్మీ అలంకారం నిర్వహించారు.

**అమ్మవారి ఆలయాల్లో :** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని దక్షిణ కాళి మాత ఆలయానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు. అమ్మవారి విగ్రహం ప్రత్యేక రూపంలో ఉంటుంది. అమ్మవారు వీణావాణిగా దర్శనమిస్తున్నారు. ఇక పట్టణంలోని పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణలతో ఆకట్టుకుంటున్నారు. ఇక్కడ నిర్వాహకులు వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా కొత్తపేటలోని శీతలాంబ అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేకాకర్షణగా ఉంది. ప్రతి రోజూ పట్టణంలోనూ, చుట్టుపక్కల ఉన్న కళాకారులతో సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్కందమాత అలంకారం

## తిరుమల బ్రహ్మోత్సవాలు

## నేటి గరుడసేవకు ఏర్పాట్లు పూర్తి

### -2 లక్షలమంది భక్తులకు గ్యాలరీల్లో సౌకర్యం

### టిటిడి ఇఒ,అదనపు ఇఒ శ్యామలరావు,చౌదరి



**తిరుమల,అక్టోబర్ 7 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలకొండల్లో సప్తగిరుల్లో కొలువైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత కమనీయమైన, ప్రాధాన్యత వున్న గరుడవాహనసేవ మంగళవారం (నేటి)రాత్రి జరగనుంది. సాయంత్రం 6.30గంటలకు ఈ గరుడవాహనసేవ మొదలవుతుంది. గరుడవాహనసేవ విశిష్టతను దృష్టిలోవుంచుకుని 2లక్షల మంది భక్తులు ఆలయమాఢవీధుల్లోని గ్యాలరీల్లో స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లుచేశామని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవాలకు దసరా సెలవులు రావడంతో ఇప్పటికే తిరుమలభక్తజనసంద్రంగా మారిపోయింది. గరుడసేవ ఏర్పాట్లుపై తిరుమలలో మీడియాతో ఇఒ,అదనపు ఇఒలు మాట్లాడారు. నాలుగుమాఢవీధుల్లో అధునాతన మరుగుదొడ్లు అందుబాటులో వున్నాయన్నారు. తిరుమలలో మొత్తం 27ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటుచేశామన్నారు. ఉదయం 11గంటల నుండే భక్తులను గ్యాలరీల్లోకి అనుమతినిస్తారు. నిరంతరాయంగా భక్తులకు సాంబారన్నం, పెరుగన్నం, బిస్మిల్లాబాత్, సాయంత్రం సుండలు, టీ,పాలు, కాఫీ తదితర అన్నప్రసాదాలు,తాగునీరు, మజ్జిగ అందిస్తారు. ప్రతిగ్యాలరీలో శ్రీవారి సేవకులు, పారిశుధ్య సిబ్బంది అన్నప్రసాదం సిబ్బంది వుంటారని, భక్తులకు కావలసిన ఏర్పాట్లు చేసేందుకు ఉద్యోగులు అందుబాటులో వుంచామని తెలిపారు. తిరుమలలో 8వేలవాహనాలు మించితే అలిపిరిలో నిలిపివేసి పార్కింగ్ ప్రదేశాలకు పంపుతామన్నారు. భక్తులకు సంతృప్తికరంగా మూలవర్ల దర్శనం ,గరుడసేవవాహన వీక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు, ప్రణాళికలు సిద్ధం చేసుకుని అంకితభావం సేవలందిస్తారన్నారు.

## తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేద్దామనుకున్నారు : కాదంబరి జత్వాని

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** తప్పుడు కేసు పెట్టి,తనను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేయాలన్న పథకానికి ఉన్నత స్థాయిలోనే కుట్ర జరిగిందని నటి కాదంబరి జత్వాని ఆరోపించారు.ఇందుకు అప్పటి ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన వారి కేంద్ర కార్యాలయంలోనే వ్యూహరచన చేసారన్నారు. నాటి విజయవాడ సీపీ కాంతిరాణా, డీసీపీ విశాల్ గున్నీలను నిఘా విభాగాధిపతి సీతారామాంజనేయులు సీఎంవో కార్యాలయానికి జనవరి 31న పిలిపించారు. వైకాపా నేత కుక్కల విద్యాసాగర్ . పోలీసు ఉన్నతాధికారులతో కుమ్మక్కయ్యారు. అందుకే నాపై ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో తప్పుడు కేసు నమోదుచేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకముందే విమాన టికెట్లు బుక్ చేసుకుని విశాల్ గున్నీ బృందం ముంబయికి వెళ్లింది. అని బాలీవుడ్ నటి కాదంబరి జెత్వానీ న్యాయాధికారి ఎదుట వాంగ్మూలం ఇచ్చారు. ఈ విషయం ఆలస్యంగా బయటకు వచ్చింది. శనివారం విజయవాడలోని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఆమె వాంగ్మూలానికి న్యాయాధికారి నమోదు చేసుకున్నారు. ఆమెతో పాటు సాక్షి అయిన గొరపర్తి శ్రీనివాసరావు వాంగ్మూలాన్ని నమోదుచేశారు. పారిశ్రామికవేత్తపై నేను పెట్టిన అత్యాచారం కేసును వెనక్కి తీసుకోవాలనే ఒత్తిడిలోనే ఇబ్రహీంపట్నం స్టేషన్‌లో కేసు నమోదుచేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయగానే ఆఘమేఘాలపై ముంబయి వచ్చి నాతో పాటు తల్లిదండ్రులనూ అరెస్టుచేయడం కుట్రలో భాగమే. పోలీసు కస్టడీలో నన్ను ఉదయం 8 గంటల నుంచి అర్థరాత్రి 12 వరకు మగ పోలీసు అధికారులే విచారించారు. ఏసీపీ హనుమంతురావు ఇన్‌స్పెక్టర్ కాశీవిశ్వనాథ్ నన్ను విచారించారు. ముంబయి కేసును వెనక్కి తీసుకోవాలని బెదిరించారు .వైకాంగ్రెస్ పా నాయకుడు కుక్కల విద్యాసాగర్ ఫోర్జరీ ఒప్పంద పత్రాన్ని సృష్టించి కట్టుకథ అల్లారు. నన్ను పెళ్లి చేసుకోవాలని విద్యాసాగర్ తెచ్చిన ప్రతిపాదనను 2015లో నే తిరస్కరించా . దీన్ని మనసులో పెట్టుకుని కుట్రకు పాల్పడ్డాడు.

ముంబయిలో నన్ను నా తల్లిదండ్రులను అరెస్టుచేసిన సమయంలో అప్పటి కేసు విచారణ అధికారి సత్యనారాయణ ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్, శ్రీను, ఏడీసీపీ రమణమూర్తి , ఎస్. ఐ షరీఫ్, దుర్గ తదితరులు నా పట్ల దురుసుగాప్రవర్తించారు. నా ఫోన్‌ను జనవరి 1 నుంచే ట్రాకింగ్ పెట్టి నా కదలికలను తెలుసుకున్నారు.నా తాత్కాలిక డ్రైవర్‌ను బంధువుగా చూపించి అతనికి అరెస్టు సమాచారం చేరవేసినట్లు రిమాండ్ రిపోర్టులో చూపించారు. పోలీసులుబోగస్ పత్రం, తప్పుడు సాక్షులను పెట్టి నమోదుచేసిన కేసు వల్ల నా పరువు, ప్రతిష్ఠలకు భంగం కలిగింది అని న్యాయాధికారికి ఇచ్చిన వాంగ్మూలంలో కాదంబరీ జెత్వానీ పేర్కొన్నారు.

## లాటరీలో పాల్గొనేందుకు అధీకృత అనుమతి ఇవ్వొచ్చు:నిషాంత్‌కుమార్



**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియలో పాల్గొనేందుకు ఎవరైనా దరఖాస్తు దారు. అతని తరపున ఇతర వ్యక్తులకు అధీకృత అనుమతి ఇవ్వొచ్చని ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిషాంత్‌కుమార్ తెలిపారు. మద్యం విధానంలో ఒక వ్యక్తి ఒక దుకాణానికి లేదా వేర్వేరు దుకాణాలకు ఎన్ని దరఖాస్తులైనా సమర్పించే అవకాశం కల్పించామన్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల తరపున వారి ప్రతినిధుల్ని లాటరీలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

దీనికోసం స్వీయ ధ్రువీకరణ సంబంధిత గుర్తింపు ఐడీతో నిర్దేశిత నమూనాలో అధికారులకు దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని చెప్పారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## స్వామివారి చెంత సేవకులుగా తన్మయత్వం

### - వాహనసేవలో ఆకట్టుకున్న కళాప్రదర్శనలు




**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో వేంకటేశ్వరునిగా తనను ఏ విధంగా శరణు జొచ్చిన భక్తులను అదేవిధంగా కాపాడుతానని ఇచ్చిన మాటతో దేవుని కొలిచేందుకు ఎక్కడెక్కడి నుండో భక్తులు తరలివస్తుంటారు. తిరుమలలో జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం కల్పవృక్షవాహన సేవలో జార్ఖండ్,కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన కళాబృందాలు ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వికారాబాద్ అశోక్ బృందం కోయనృత్యం,కేరళడ్రమ్స్, జార్ఖండ్‌కు చెందిన కళాకారులు ఛండాలి నృత్యం అద్భుతంగా నిలిచాయి. ఆలయ నాలుగుమాఢవీధుల్లో భక్తితో సేవకులైన జనులు తమకు తోచినరీతిలో ఆడిపాడారు. అప్సరసలే ఆనాడు పాలసముద్రంలో శ్రీమహావిష్ణువును తమ నాట్యభంగిమలతో ప్రసన్నంచేసుకున్నారు. ఈ రీతిలో నేడు భక్తితో కలియుగంలో భక్తులు తమకు తోచిన కళాప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శిస్తున్నారు. స్వామివారి చెంత మేమూ సేవకులమేనంటూ ఆనందపరవశులవుతున్నారు.

## నిబంధనలు పాటించని హోటళ్లు, దుకాణాలు సీజ్

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి ఆదేశాలతో తిరుమలలో భక్తులను ధరల దోపిడీ చేస్తున్న హోటళ్ళు ,దుకాణాలను టిటిడి విజిలెన్స్,రెవెన్యూ విభాగం సీజ్ చేస్తోంది. వరుసగా చేపట్టిన ఈ దాడుల్లో ఇప్పటికే పలు దుకాణాలు శాశ్వతంగా మూసివేయించారు. తాజాగా బ్రహ్మోత్సవాల వేళ భక్తులను అధికధరలకు దోపిడీ చేయడం, శుభ్రత పాటించకపోవడంతో పిఎసి 2 మాధవనిలయం వద్ద అధికధరలకు ఆహారపదార్థాలు విక్రయిస్తున్న టీదుకాణం, రెండుఫ్యాన్సీ షాపులు సీజ్ చేశారు. గోవర్ధన్‌సత్రాల వద్ద టిటిడి నిబంధనలు అతిక్రమించిన అపరిశుభ్రంగా ఉన్న ఐదు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లను సీజ్ చేశారు. పిఎసి 1వద్ద 3 హాకర్‌లైసెన్స్ దుకాణాలను తాత్కాలికంగా మూసివేయించి లైసెన్స్‌పత్రాలు తీసుకున్నారు. ఇంకా పలువురు నిబంధనలు పాటించని వారికి నోటీసులు జారీ చేశారు.

## రాజంపేట ట్రెజరీలో మాయమైన పురాతన నాణేలు స్వాధీనం

### ట్రెజరీ అటెండర్ అరెస్ట్ - డీఎస్పీ ఎన్.సుధాకర్



పోలీసులు స్వాధీనం చేసుకున్న పురాతన నాణెలు

**రాజంపేట అర్బన్, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో తనపై అధికారి ఇబ్బందులు పెడుతుండటంతో సహించలేక ఆయన్ను కూడ ఇబ్బంది పెట్టాలన్న ఉద్దేశంతో చివరకు కటకటాలు పాలైన ఉద్యోగి వదంతం ఇది. జిల్లాలోనే ట్రెజరీలో పురాతన నాణెలు మాయం అయిన కేసులో రాజంపేట ట్రెజరీలో పనిచేస్తున్న అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డిని మీడియా ఎదుట రాజంపేట డీఎస్పీ ఎన్.సుధాకర్, సీఐ ఎల్లంరాజులు హాజరు పరిచారు. విలేకరుల సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ రాజంపేట ఎస్‌టీఓ రమేష్ రెడ్డి విధి నిర్వహణలో భాగంగా అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డిని ఇబ్బంది పెట్టినట్లు నిందితుడు తెలిపారన్నారు. ఈ కక్షతో ఎలాగైన రమేష్‌రెడ్డిని ఇరుకున పెట్టాలన్న ఉద్దేశంతో అటెండర్ గత నెల 13న మధ్యాహ్నం సమయంలో స్ట్రాంగ్ రూం తెరచి ఉండటం చూసి గుట్టుచప్పుడు కాకుండా అందులో ఉన్న పురాతన నాణెలు, బంగారు వస్తువులు కాజేశాడు. వీటిని పుల్లంపేట తహసీల్దార్ స్ట్రాంగ్ రూంలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. అలాగే ఓబులవారి పల్లె పోలీసులు రెండేళ్ల క్రితం 12వేల నగదును స్ట్రాంగ్ రూంలో ఓ కేసుకు సంబంధించి భద్రపరిచారన్నారు. ఈ సొమ్మును కూడ అటెండర్ విష్ణువర్ధన్ రెడ్డి గుట్టుచప్పుడు కాకుండా దొంగలించాడు. అయితే గత నెల 21న ఓబులవారి పల్లె పోలీసులు డిపాజిట్ చేసిన సొమ్మును తిరిగి ఇవ్వాలని ట్రెజరీకి వచ్చారు. దీంతో స్ట్రాంగ్ రూం తెరచి చూడటంతో అటు పురాతన నాణెలు(బంగారు నిధి) లేని విశయాన్ని ఎస్‌టీఓ పసిగట్టారన్నారు. ఈ విశయాన్ని జిల్లా ట్రెజరీ అధికారి మహబూబ్ రాజంపేట అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. డిటీఓ ఫిర్యాదు మేరకు రాజంపేట అర్బన్ సీఐ ఎల్లంరాజు ఇన్వెస్టిగేషన్ చేశారన్నారు.

అటెండర్‌పై అనుమానంతో అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. కడప ఎర్రముక్క పల్లెలోని విష్ణువర్ధన్ రెడ్డి ఇంట్లో చోరీకి పాల్పడిన 20.800గ్రాముల పురాతన నాణెలు, బంగారు వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 12వేల నగదు మాత్రం విష్ణువర్ధన్ రెడ్డి సొంత ఖర్చులకు వాడుకున్నట్లు అంగీకరించాడని పేర్కొన్నారు. ఈ కేసును త్వరగా ఛేదించినందుకు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు దర్యాప్తు అధికారులను అభినందించారని పేర్కొన్నారు. నిందితున్ని కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అద్భుతం

### - మంత్రి సంధ్యారాణి



**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో జరుగుతున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని, భక్తులకు టిటిడి కల్పించిన సదుపాయాలు బావున్నాయని రాష్ట్రమంత్రి సంధ్యారాణి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసు ఆనందంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి ఆమె విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 'కల్పవృక్ష'ం పై కోనేటిరాయుడు

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం ఏడుకొండలపై కన్నులపండువగా జరుగుతున్న శ్రీవేంక టేశ్వరుని వార్షిక బ్రహ్మోత్స వాలలో నాల్గవరోజు సోమవారం ఉదయం వేణుగోపాలస్వామి అలంకారంలో శ్రీమలయప్పస్వామి ఉభయదేవేరులతో కలసి కల్పవృక్షవాహనాన్ని అధిరోహించారు. ఉదయం నిత్యకైంకార్యలు పూర్తిచేసుకున్న తరువాత ఆలయం నుండి మలయప్పస్వామిని వాహనమండపం వద్దకు వేంచేపుచేశారు. ఇక్కడ వేదమంత్రోచ్ఛరణల నడుమ స్వామివారిని కల్పవృక్షవాహనంపై అధిరోహింపజేశారు. కర్పూరహారతులిచ్చి ఉదయం 8గంటలకు వాహనం ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి వాహనముందు భక్తులు గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో తన్మయత్వం పొందారు. క్షీరసాగరమధనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి.

ఈ చెట్టునీడన చేరినవారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది.ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
నిట్ నం.42/DB/EE/R&B/SKL/2024-25 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేదీ: 03.10.2024
శ్రీకాకుళం డివిజన్ కార్యాలయం పరిధిలో గల శ్రీకాకుళం, ఆముదాలవలస మరియు హిరమండలం ఉప కార్యాలయము పరిధిలో కారు సరఫరా చేయుటకు సుమారు రూ.5.95 లక్షల విలువ గల పనికి అర్హత గల సివిల్ కాంట్రాక్టర్స్ నుండి టెండర్లు tender.apeprocurement.gov.in ద్వారా కోరడమైనది. ఫోన్ నెం.9440818048.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయము, శ్రీకాకుళం.
DIPR.No. 14219/CL/Advt/1/1/2022-23 తేదీ: 07.10.2024

## బెంగళూరుకు లడ్డూలు నిలుపుదల

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో బ్రహ్మోత్సవాలు జురుగుతుండటంతో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. ఈ కారణంగా బెంగుళూరులోని తిమ్మప్ప ఆలయానికి లడ్డూలను టిటిడి తాత్కాలికంగా సరఫరా నిలిపివేసింది. కొండపై నుండి లడ్డూలు సరఫరా చేసే వాహనాల రాకపోకల్లో తేడాతో ఈనెల 12వ తేదీ వరకు బెంగుళూరుకు లడ్డూలు నిలుపుదలచేశారు.



# GOVERNMENT OF INDIA : MINISTRY OF DEFENCE EX-SERVICEMEN CONTRIBUTORY HEALTH SCHEME, STATION HQ (ECHS CELL), SECUNDERABAD

Ph.: 07382361574 | E-mail : echsstnhqsecbad@gmail.com.

## EMPLOYMENT NOTICE

1. ECHS CELL, Headquarters Telangana and Andhra Sub Area invites applications to engage Medical, Para-Medical & Non-Medical Staff on contractual basis for a period of 12 Months for ESMs and Widows of Service Personnel and 11 Months for Civilian candidates at given locations of ECHS Polyclinics in Telangana & Andhra Pradesh.

| Appointment | Minimum Qualification | Salary (Rs) | Vac | Location of Vacancies |
|---|---|---|---|---|
| OIC Polyclinic | Graduate (Retired Defence Officers Drawing Pension from CDA) | 75,000/- | 06 | Karimnagar, Kurnool, Mahabubnagar, Secunderabad - I, Secunderabad - II, Vijayawada |
| Medical Specialist | MD/MS in General Medicine | 1,00,000/ | 03 | Golconda & Secunderabad-I (02) |
| Medical Officer | MBBS | 75,000/- | 24 | Anantapur, Eluru, Giddalur (03), Golconda (02), Guntur (02), Kadapa, Khammam, Karimnagar, Kurnool, Mahabubnagar, Nellore, Secunderabad - I (07) & Vijayawada (02) |
| Gynaecologist | MD/MS in General Medicine | 1,00,000/- | 01 | Secunderabad-I |
| Dental Officer | BDS | 75,000/- | 08 | Anantapur, Eluru, Golconda, Kurnool, Mahabubnagar, Secunderabad - II (02) & Vijayawada |
| Dental Hygienist | Diploma in Dental Hyg/Class-I DH/DORA Course (Armed Forces) | 28,100/- | 03 | Anantapur, Mahabubnagar & Secunderabad - II |
| Pharmacist | B Pharmacy OR 10+2 with Science and Diploma in Pharmacy | 28,100/- | 12 | Anantapur, Chittoor, Golconda, Guntur, Kadapa, Khammam, Mahabubnagar, Nellore, Secunderabad - I (02), Secunderabad - II & Vijayawada |
| Lab Technician | B Sc (Medical Lab Tech (MLT) OR 10+2 with Science and Diploma in Medical Lab Tech (DMLT) | 28,100/- | 07 | Anantapur, Golconda, Guntur, Karimnagar, Mahabubnagar Secunderabad-I, Secunderabad-II |
| Lab Assistant | DMLT/Class-I Lab Tech Course (Armed Forces). | 28,100/- | 01 | Golconda |
| Nursing Assistant | BSc Nursing, GNM/ Diploma/Class-I Nursing Assistant Course Cert from (Armed Forces) | 28,100/- | 03 | Kadapa, Kurnool & Mahabubnagar, |
| Physiotherapist | Diploma/Class-I Physiotherapist Course (Armed Forces) | 28,100/- | 03 | Chittoor, Giddalur & Golconda |
| IT Network Technician | Diploma/Certificate/Equivalent in IT Networking, Computer Application | 28,100/- | 01 | Secunderabad - I |
| Female Attendant | Literate | 16,800/- | 02 | Khammam & Vijayawada |
| Chowkidar | 8th Class or GD Trade for Armed Forces personnel | 16,800/- | 06 | Anantapur, Eluru, Guntur, Khammam, Mahabubnagar & Nellore |
| Driver | 8th Class/Class-I MT Driver (Armed Forces) | 19,700/- | 05 | Eluru, Giddalur, Guntur, Khammam & Nellore |
| Safaiwala | Literate | 16,800/- | 09 | Anantapur, Eluru, Golconda, Kadapa, Khammam, Karimnagar, Mahabubnagar, Secunderabad - I & Secunderabad - II |
| Clerk | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 16,800/- | 05 | Golconda, Karimnagar, Kurnool, Secunderabad-I & Secunderabad-II |
| DEO | Graduate/Class-I Clerical Trade (Armed Force) | 16,800/- | 02 | Golconda & Vijayawada |
| Poen | 8th Class or GD Trade (Armed Forces) | 16,800/- | 01 | Secunderabad - I |

**Please Read All Instructions Carefully - (2) For Terms & Conditions, Application Form & Remuneration.** For qualifications, work experience and age limits, kindly see **website www.echs.gov.in**.Application Form can be downloaded from the website under **EMPLOYMENT OPPORTUNITIES.** For additional details, contact on Tele No 07382361574 & email ID: echsstnhqsecbad@gmail.com during working hours. Preference will be given to the Ex-Servicemen. **(3) Last Date of Receipt of Application as per Format Given at our Website.** Application as per format alongwith self attested photocopies of testimonials for educational qualification (with Mark Sheets), work experience, Registration Certificates, Discharge book & PPO) will be submitted to Officer-in-Charge, Station HQ ECHS Cell, HQ TASA, Near Rastrapati Nilayam, Secunderabad 500010, Telangana by **20 Oct 2024 (1800hours).** Any application received after **20 Oct 2024** will not be accepted. **Online applications will not be accepted. (4) Interview Date, Timing & Venue.** Date & Time of interview will be intimated to all Accepted applicant through email. **(5)** Candidates meeting the Qualitative Requirements will only be called for interview. Candidates must bring all the original educational certificates, along with work experience, and discharge book, PPO, Service Records and two PP size colour photographs at the time of interview. No TA/DA is admissible.

**NOTE : CANDIDATES NOT SUBMITTING COMPLETE / INCORRECT DOCUMENT WILL NOT BE CALLED FOR INTERVIEW.**


## సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేస్తేనే భవిష్యత్తు




**విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త** సెయిల్ లో కలిపితేనే స్టీల్‌ప్లాంట్ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం ఉంటుందని ఇప్పటికే కేంద్రఉక్కుశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని అని సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ సాగి విశ్వనాథ్ రాజు అన్నారు. సోమవారం బిజెపి కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖస్టీల్ ప్లాంట్ సమస్యపై ఎంపీలు ఎమ్మెల్యేలు తో నారా లోకేష్ సమీక్ష నిర్వహించారని సెయిల్ సభ్యునిగా తనను ఆహ్వానించారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అంతా కలిసి సెయిల్ లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనమే అని తీర్మానించారన్నరు. సెయిల్ లో స్టీల్ ప్లాంట్ కలిపితే ఉక్కు టన్నుకు 10వేలు తగ్గుతుందని. ఏడాదికి ఒక బొడ్డు విషయంలో 1200 కోట్లు అదనంగా చెల్లిస్తున్నారని. ఏపీ నుంచి ప్రజా ప్రతినిధులు అంతా కలిసి స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సమితి ఉద్యమానికి అభినందనలు తెలిపారని చెప్పారు. ఎక్కడ ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఉద్యమాన్ని చేస్తున్నారని సెయిలలో ఉన్న పాలసి స్వల్ప మార్పు చెయ్యాలని మంగళవారం ఢిల్లీలో స్టీల్ ప్లాంట్ మీద కీలక సమావేశం నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఆ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నాదని. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నారా లోకేష్ కూటమి ఎంపీలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ తీసేసి అక్కడ రాజధాని భవనాలు నిర్మాణం చేయాలని ఆలోచించిందని. స్వయంగా అప్పటి స్టీల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఈ విషయం వెల్లడించారని చెప్పారు. ఒక్కసారి సెయిల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ విలీనం చేస్తే అన్ని సమస్యలకు పరిష్కారం అవుతాయి ఆయన అభిప్రాయపడ్డారు.

### శ్రీవారి దర్శనంచేసుకున్న ఎమ్మెల్సీ దువ్వాడ - మాధురితో రావడంపై విమర్శలు

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ సోమవారం ఉదయం తిరుమలకు మాధురితో కలసి వచ్చారు. ఆయన ఆమెతో కలసి రావడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. కుటుంబసభ్యులుండగా ఏడుకొండలవాని దర్శనానికి ఎంఎల్‌సి తన ప్రోటోకాల్‌లో ఆమెను తోడుగా తీసుకురావడం విమర్శలు వ్యక్తమయ్యాయి. సోమవారం ఉదయం ఆయన విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు.

వార్త

ఏదైతే శారీరకంగా గానీ, మానసికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ నిన్ను బలహీనుణ్ణి చేస్తుందో, దానిని వెంటనే విషంలాగా పరిత్యజించు.

-స్వామి వివేకానంద

# యుద్ధాలతో మరింత ఆర్థిక సంక్షోభం

**ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చే పాశ్చాత్య దేశాలు, హమాస్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో మరిన్ని విభేదాలు తలెత్తుతున్నాయి. ఇరాన్ వంటి దేశాలు హమాస్‌కు ఆర్థికంగా, రాజకీయంగా మద్దతు ఇస్తున్నాయి. ఇది సమీప ప్రాంతాల్లో మరింత అస్థిరతకు దారితీస్తోంది. ఈ యుద్ధాల ప్రభావం భారతదేశంపై కూడా తీవ్రంగా పడింది. ఉక్రెయిన్ నుండి గోధుమలు, నూనె విత్తనాలు వంటి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి చేయడం కష్టంగా మారింది. దీనివల్ల భారతదేశంలో ఆహార ధరలు పెరగడం మొదలైంది. రష్యా నుండి ఇంధన ఉత్పత్తులు దిగుమతి చేయడం కూడా కష్టంగా మారడంతో ఇంధన ధరలు కూడా పెరిగాయి. మొత్తానికి ఈ రెండు యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలను మారుస్తూ, ఆర్థిక అసమతౌల్యం తీసుకొచ్చాయి.**



డాక్టర్ చిట్యాల రవీందర్

రష్యా- ఉక్రెయిన్, ఇజ్రాయిల్- హమాస్ యుద్ధాలు ఒక ప్రపంచవ్యాప్త సంక్షోభానికి దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు కేవలం ఆయా దేశాలకే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలపై ప్రభావం చూపిస్తున్నాయి. వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు, ప్రజా జీవన విధానాలు ఇలా అన్ని విభాగాల మీద యుద్ధాల ప్రభావం తీవ్రంగా కనపడుతోంది. ఈ రెండు ప్రధాన యుద్ధాల కారణంగా జరుగుతున్న పరిణామాలు, ఆర్థిక అస్తవ్యస్తానికి కారణం అవుతున్నాయి. రష్యా,ఉక్రెయిన్ మధ్య జరిగిన ఘర్షణలకు ఒక చారిత్రక నేపథ్యం ఉంది. 2022లో మొదలైన ఈ యుద్ధం నిజానికి సోవియట్ యూనియన్ కాలం నాటి భౌగోళిక, రాజకీయ విభేదాలకు పునాదిగా ఉంది. రష్యా, ఉక్రెయిన్‌పై చేసిన దాడి వారి పొరుగువారి గుండెల్లో భయాన్ని నింపింది. ఆ ప్రాంతంలో దౌత్య సంబంధాలు సంక్లిష్టమైన పరిస్థితులకు దారితీశాయి. ఉక్రెయిన్ ఎల్లకాలం ఒక సమాధాన పూర్వక పరిష్కారం కోరుకుంటూ వచ్చినప్పటికీ, పరిస్థితులు మరింత దిగజారాయి. ముఖ్యంగా నాటో, పాశ్చాత్య దేశాల మద్దతుతో ఉక్రెయిన్ తాము స్వతంత్రతను కాపాడుకోవాలని నిర్ణయించుకుంది. ఈయుద్ధం ఫలితంగా ఉక్రెయిన్ మౌలిక సదుపాయాల ధ్వంసం ఒక విపత్కర దశలోకి చేరుకుంది. విద్యుత్‌గిడ్లు, నీటిపారుదల వ్యవస్థలు, రవాణా మార్గాలు, అనేక ముఖ్యమైన సౌకర్యాలు నాశనం అయ్యాయి. ఈ విధ్వంసం అనేక శతాబ్దాల సాధనను, ప్రగతిని తుడిచిపెట్టేసినట్టుగా చెప్పవచ్చు. రష్యా, ఉక్రెయిన్ రెండు దేశాలూ ప్రపంచ ఆర్థికవ్యవస్థలో ముఖ్యమైనవి. ఉక్రెయిన్, గోధుమల, సన్‌ఫ్లవర్ ఆయిల్, ఇతర కీలక వ్యవసాయ ఉత్పత్తుల ప్రపంచ దిగుమతి, ఎగుమతుల్లో ప్రధాన పాత్ర వహిస్తోంది. అలాగే రష్యా గ్యాస్, పెట్రోల్, ఇతర ఖనిజ సంపదల రవాణాకు ప్రధాన కేంద్రంగా ఉంది. ఈ యుద్ధం ఆ ప్రభావాన్ని అసమానమైన స్థాయికి తీసుకెళ్లింది. రష్యా మీద విధించిన ఆర్థిక ఆంక్షల కారణంగా ఆయా ఉత్పత్తుల సరఫరా గణనీయంగా తగ్గిపోయింది. గోధుమల ఎగుమతి తగ్గడంతో ప్రపంచవ్యాప్తంగా ఆహార సమస్యలు తీవ్రంగా ఏర్పడ్డాయి. ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్యదేశాల్లో గోధుమల ధరలు పెరగడం వల్ల ఆహారసంక్షోభం తలెత్తింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి పాశ్చాత్య దేశాలు రష్యా పైన ఎన్నో ఆంక్షలు విధించాయి. ఈ ఆంక్షలు రష్యా ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీశాయి. రష్యా మీద దాదాపుగా అన్ని ప్రధాన ఆర్థిక వనరులకూ పాశ్చాత్య దేశాలు ఆంక్షలు



విధించాయి. ఉక్రెయిన్‌కి సాయంగా ఆయుధాలు, రక్షణ సంబంధ ఉత్పత్తులు అందించడంతో యుద్ధం మరింత ఉద్రిక్తతకు దారితీసింది. పాశ్చాత్యదేశాల సహాయం ఉక్రెయిన్‌కి ప్రాణదాయకంగా నిలిచినప్పటికీ రష్యాపైన దీని ప్రభావం మరింత భీకరంగా మారింది. ఈ ఆంక్షల కారణంగా రష్యా ఉత్పత్తి విధానాలు స్తంభించిపోయాయి. విదేశీ వాణిజ్యాలూ తగ్గిపోయాయి. ఫలితంగా స్థానిక మార్కెట్లలో ధరలు పెరిగాయి. విదేశీ పెట్టుబడులు రష్యాలో తగ్గడంతో ఆ దేశానికి ఉన్న నాణ్యతను తగ్గించాయి. అంతర్జాతీయ సంస్థలు రష్యా నుండి ఉపసంహరించుకోవడం కూడా,రష్యా ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలను తెచ్చింది. ఇజ్రాయిల్, హమాస్ మధ్య కొనసాగుతున్న యుద్ధం పరిస్థితి కూడా చాలాక్లిష్టంగా మారింది. హమాస్ రాకెట్ల దాడులు, ఇజ్రాయిల్ సైనిక చర్యలు గాజా ప్రజలపై తీవ్ర ప్రతికూలతను చూపించాయి. ఇజ్రాయిల్‌కు ఉన్న ఆధునిక ఆయుధాలు, రక్షణ వ్యవస్థలు ఈ విభేదాన్ని మరింత ఉద్రిక్తతకు గురిచేశాయి. ఇజ్రాయిల్ తన ప్రజలను రక్షించుకోవడానికి ప్రయత్నిస్తుండగా, హమాస్ వారి దాడులను కొనసాగిస్తూ, ఆ దేశపు భద్రత వ్యవస్థను పాడు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ యుద్ధం అక్కడి మౌలిక సదుపాయాల ధ్వంసానికి దారి తీసింది. విద్యుత్,నీటి వనరులు, ఆస్పత్రులు వంటి ముఖ్యమైన సౌకర్యాలు యుద్ధం వల్ల దెబ్బతిన్నాయి. గాజాలో వేలాది ప్రజలు తమ జీవితాలను కోల్పోతుండగా, ఇజ్రాయిల్ సైనికులపై కూడా ప్రభావం పడింది. ఈయుద్ధం ఫలితంగా ఆర్థిక సంబంధాలు కుదేలయ్యాయి. ఇజ్రాయిల్‌లో సాంకేతిక రంగంలో ఉన్న కంపెనీలు కూడా యుద్ధ పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ పెట్టుబడులు కోల్పోతున్నాయి. ఈ యుద్ధాలు కేవలం ఆదాయ దేశాలకే కాదు, సమీప ప్రాంతాలకు కూడా తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా యూరప్ దేశాల్లో ఇంధన కొరత ఏర్పడింది. యూరోపియన్ యూనియన్ ప్రధానంగా రష్యా నుండి గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధన ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటూ ఉంది. ఈయుద్ధం తర్వాత, వారు ఇతర దేశాల నుండి ఇంధనాన్ని కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇజ్రాయిల్, హమాస్ యుద్ధం కూడా ఈ మధ్యప్రాచ్య ప్రాంతంలో దౌత్య సంబంధాలను పూర్తిగా మార్చేసింది. ఇరాన్, సిరియా, ఇతర అరబ్ దేశాలు కూడా ఈయుద్ధం పట్ల తమ ప్రతిస్పందనను వ్యక్తపరుస్తున్నాయి. ఇజ్రాయిల్‌కు మద్దతు ఇచ్చే పాశ్చాత్య దేశాలు, హమాస్‌ను వ్యతిరేకిస్తున్నాయి. ఫలితంగా ఆ ప్రాంతంలో మరిన్ని విభేదాలు తలెత్తుతున్నాయి. ఇరాన్ వంటి దేశాలు హమాస్‌కు ఆర్థికంగా, రాజకీయంగా మద్దతు ఇస్తున్నాయి. ఇది సమీప ప్రాంతాల్లో మరింత అస్థిరతకు దారితీస్తోంది. ఈ యుద్ధాల ప్రభావం భారతదేశంపై కూడా తీవ్రంగా పడింది. ఉక్రెయిన్ నుండి గోధుమలు, నూనె విత్తనాలు వంటి వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి చేయడం కష్టంగా మారింది. దీనివల్ల భారతదేశంలో ఆహార ధరలు పెరగడం మొదలైంది. రష్యా నుండి ఇంధన ఉత్పత్తులు దిగుమతి చేయడం కూడా కష్టంగా మారడంతో ఇంధన ధరలు కూడా పెరిగాయి. మొత్తానికి ఈ రెండు యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య సంబంధాలను మారుస్తూ, ఆర్థిక అసమతౌల్యం తీసుకొచ్చాయి. ●


# పొంచి ఉన్న పాల సంక్షోభం!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నం ఏమాత్రంఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పౌష్టికాహారంగా, వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ ప్రమాదకరంగా మారుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాలల్లో కల్తీ ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులాఅంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారుకరవైపోతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపుస్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలుచేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చిస్తున్నారు. అయినా ఫలితం లేకుండాపోతున్నది. ఇదేదో మూడో కంటికి తెలియకుండా జరగడం లేదు. ప్రధానంగా పెరుగుతున్న అవసరానికి అనుగుణంగా పాల ఉత్పత్తులు పెంచడంలో విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. కొరతను తీర్చేందుకు కల్తీకి పాల్పడుతున్నారు. భారతదేశంలోనేకాదు, ప్రపంచవ్యాప్తంగా కల్తీపాలు మానవ జీవనానికి సవాలుగా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నట్టు సంకేతాలు వెలువడుతున్నాయి. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాల కల్తీ ప్రజారోగ్యానికి సవాలుగా పరిణమిస్తున్నది. ఎన్నో సందర్భాల్లో న్యాయస్థానాలు కూడా కల్పించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవైశాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు ఆహార భద్రత ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధిక శాతం శాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సంఘటనలు బయటపడినప్పుడు దేశ అత్యున్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని చెప్పమంటూ నిగ్గతీసి అడిగింది. ఈ దురాగాతాలను నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. భారత్‌లో యేడాదియేడాదికి పాల వినియోగం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో పెరగడం లేదు. దేశవ్యాప్తంగా ముప్పైశాతం పైగా లోటు కన్పిస్తున్నట్టు అనధికార అంచనాలు. రాబోయే వేసవిలో పరిస్థితి మరింత పెరగవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. వాస్తవంగా పాల కొరత సమస్య ఈనాటిది కాదు. 1970కి పూర్వమే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం భారీగా ఉండడంతో దాన్ని అధిగమించేందుకు దేశంలో శ్వేతవిప్లవానికి నాందిపలికారు. అనేక పథకాలు ప్రవేశపెట్టారు. రైతులను ప్రోత్సహించారు. మొత్తానికి అటు ప్రభుత్వం, ఇటు రైతులు చేసిన కృషి ఫలితంగా 1998 నాటికి అతిపెద్ద పాల ఉత్పత్తిదారుగా భారత్ అవతరించింది. 2022-23 దేశీయంగా రోజువారీ తలసరి పాల లభ్యత నాలుగువందల యాభై తొమ్మిది గ్రాములు. ప్రపంచ సగటు కన్నా అధికస్థానంలో నిలబడింది. అటు రైతులకు కూడా ఎంతో చేయూతగా మారింది. దాదాపు ఎనిమిది కోట్ల మందికిపైగా రైతులకు అంతోఇంతో ఉపాధి కల్పిస్తుంది. గత దశాబ్దకాలంలో పాల ఉత్పత్తి ఆరుశాతం వృద్ధి చెందింది. కానీ ఉత్పత్తితోపాటు సమస్యలు కూడా పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా దాణా ధరలు అందుకోలేనంతగా పెరగడంతో పోషకాలతో కూడిన మేత కరవు ఏర్పడింది. ప్రభుత్వం కల్పిస్తున్న పశువైద్యం కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. ఇటీవల కాలంలో కార్మికుల కొరతతోపాటు సమస్యలు కూడా పెరగడంతో చాలా డెయిరీలు మూతపడ్డాయి. మరికొన్ని అదేదారిలో ఉన్నాయి. కేవలం పాడినే నమ్ముకున్న రైతులు నష్టాలఊబిలో కూరుకుపోతున్నారు. మరొకపక్క డెయిరీ ఉత్పత్తులైన పెరుగు, ఐస్‌క్రీమ్, నెయ్యి, వెన్న, పన్నీరు తదితరాలకు గిరాకీ విపరీతంగా పెరిగింది. ఆ స్థాయిలో పాల ఉత్పత్తులు పెరగడం లేదు. వ్యత్యాసాన్ని భర్తీ చేసేందుకు విపరీతంగా కల్తీకి పాల్పడుతున్నారు. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాలా వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో భారీఎత్తున కల్తీ తనిఖీల్లో వెలుగుచూసింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా కల్తీచేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఇప్పుడు తాజాగా సాక్ష్యాత్తు తిరుపతి వెంకన్న ప్రసాదం లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై దేశ అత్యున్నత న్యాయస్థానం కమిటీని కూడా వేసింది. డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసిన కల్తీ పాలు ఎన్నోసార్లు పట్టుబడ్డాయి. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లు అంటే ఆ నీళ్లను కలుపుతున్నారు. ఫ్లోరైడ్ రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంత ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. ఉత్పత్తులను పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. ముఖ్యంగా దాణా నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో గిట్టుబాటుకాక రైతులు పాడిపరిశ్రమకు మంగళం పాడుతున్నారు. ఈపరిస్థితులను అధిగమించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో, పథకాలతో ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అత్యాధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చి పాల పదార్థాలను ఉత్పత్తి చేస్తూ విదేశాలకు ఎగుమతులు చేయాలి. పశువైద్య సేవలను మరింతగా విస్తరించే ఏర్పాటు చేయాలి. అప్పుడే పాల కొరత సమస్యను అధిగమించి కల్తీ ముప్పు తప్పుతుంది.

> మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.
>
> సెయింట్ థెరిస్సా



> మనకు గల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.
>
> జేన్ పోర్టర్



# అంతరిక్షం అంతుచిక్కని ఓ మహాద్భుతం

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో శాస్త్ర సాంకేతిక డిజిటల్ యుగపు నవ విప్లవ ఫలాలు సగటు మానవుని జీవితంలో ఊహించలేనంతగా మార్పును తెచ్చాయి. విశ్వమానవాళి సంక్షేమానికి, సులభతర జీవన విధానానికి శాస్త్ర పరిశోధనలు ఊతం ఇస్తూనే ఉన్నాయి. అరచేతిలో స్మార్ట్‌ఫోన్ వైకుంఠం వెలసి, విశ్వాన్ని కుగ్రామం చేసింది. ప్రయోగశాల నుండి ఖగోళం దాకా, వంటింటి నుంచి నక్షత్ర గ్రహాలదాకా మానవుడు సృజించని తావులేదు. అర్థం చేసుకోని అంశం లేదు. భూగ్రహాన్ని అర్థం చేసుకోవడానికి అంతరిక్ష పరిశోధనలు కావాలి. అనంత అంతరిక్షంలో లెక్కకు మించిన నక్షత్రాలు, గ్రహాలు, ఉపగ్రహాలు గ్రహశకలాలు లాంటి అతి భారీ ఆకారాలు ఉన్నాయి. అంతరిక్షంలోని పాలపుంతలోని సూర్యమండలంలో భానుడు కేంద్రంగా ధరణితో కూడిన నవగ్రహాలు, చందమామ లాంటి సహజ ఉపగ్రహాలున్నాయి. అనేక గ్రహాల్లో భూగ్రహం మాత్రమే జీవ మనుగడకు అనుకూలంగా ఉందని మన నమ్మకం. అంతరిక్షంలో విహరించి గ్రహాలను, ఉపగ్రహాలను శోధించేందుకు గ్రహ ఉపగ్రహాలలో దాగిన మూలకాలు, పదార్థాల విశ్లేషణ, అంతరిక్ష గ్రహ రహస్యాల గుట్టు విప్పేందుకు ఆధునిక అంతరిక్ష ప్రయోగాలు ముమ్మరంగా జరుగుతూనే ఉన్నాయి. భారత ప్రతిష్టాత్మక ఇస్రో సంస్థ ప్రయోగించిన 'చంద్రయాన్-3' విక్రమ్ లాండర్ విజయవంతంగా చందమామ ఉపరితలంపై వాలడం, ప్రజ్ఞారోవర్లు ఉపరితలం మీద పరిశోధిస్తూ కదలడం లాంటి అసాధారణ ఫలితాలు దేశ ప్రజలను విస్మయపరిచింది. అదే విధంగా ఇస్రో ప్రయోగించిన 'ఆదిత్య ఎల్1 విజయవంతంగా దూసుకుపోతూ 9.2 లక్షల కి.మీ దాటి గురుత్వాకర్షణ పరిధి వదిలి భానుడి గుట్టు విప్పేందుకు ముందుకు సాగుతోంది. అంతరిక్ష అంతుచూడడం, మానవాళి జీవనశైలిలో సకారాత్మక మార్పులు తేవడానికి ప్రపంచ దేశాలు అంతరిక్ష ప్రయోగాలకు అతి ప్రాధాన్యతలను ఇస్తున్నాయి. ఈక్రమంలోనే ప్రతియేటా అక్టోబరు నాలుగునుండి




పది వరకు విశ్వవ్యాప్తంగా 'ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల'ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. 06.12.1999న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను సభ్య దేశాలు నిర్వహిస్తున్నాయి. 2016లో నాసా ప్రయోగించిన 'ఓసిరస్-రెక్స్' స్పేస్‌క్రాఫ్ట్ బెన్నెటా అనే భారీ గ్రహశకలం చేరి, యేడేళ్లుగా తర్వాత అక్కడ లభించిన గుళకరాళ్లు, ధూళి కణాల సాంపుల్స్ తీసుకొని వచ్చి ఇటీవలే ఎంపిక భూఉపరితల ప్రాంతానికి చేరడం ఓ అద్భుత ప్రయోగంగా నిలుస్తున్నది. అదేకాకుండా గతంలో భూగ్రహాన్ని ఢీకొట్టే అవకాశం ఉన్న గ్రహశకలాలను ధ్వంసం లేదా దారి మళ్లించడానికి కూడా అమెరికన్ నాసా సంస్థ చేసిన డార్ట్ ప్రయోగాలు సఫలం కావడం ప్రపంచ మానవాళికి శుభవార్తగా వ్యాపించింది. 24 నవంబర్ 2021న ప్రయోగించిన డార్ట్ స్పేస్‌క్రాఫ్ట్ 11 మిలియన్ కిమీ దూరంలో 526 అడుగుల వ్యాస పరిమాణం ఉన్న డైమార్ఫోస్' గ్రహశకలాన్ని 26 సెప్టెంబరు 2022న ఢీ కొట్టడంతో గ్రహశకలం ముక్కలు కావడం,దారి మళ్లడం జరిగింది. ఇలాంటి అద్భుత అంతరిక్ష ప్రయోగాలతో విశ్వమానవాళి మనుగడ సుగమం అవుతున్నది. డార్ట్ ప్రయోగం విజయవంతం కావడంతో భవిష్యత్తులో భూమిని ఢీకొట్టే అవకాశం కలిగిన గ్రహశకలాల దారిని మళ్లించడానికి మార్గం సుగమం అయింది. ఈ యేడాది ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు 2024 థీమ్‌గా అంతరిక్షం, వాతావరణ మార్పులు అనబడే అంశాన్ని తీసుకున్నారు. విశ్వఅంతరిక్ష పరిశ్రమలో దాదాపు 22శాతానికిపైగా మహిళా శక్తి వినియోగించబడుతున్నది. అంతరిక్షంలో మహిళలు దూసుకుపోవడానికి ఐరాస 'స్పేస్ 4 వుమెన్' అనేనినాదంతో అంతరిక్ష వైజ్ఞానిక శాస్త్రం, టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఎక్స్‌ప్లోరేషన్ రంగాల్లో పలు ప్రణాళికలు వేస్తున్నారు.ఇండియా అంతరిక్ష చరిత్రలో 1969లో తొలి అడుగుగా స్వయం ప్రతిపత్తిగల 'భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ' ఇస్రోను నెలకొల్పడం జరిగింది. ప్రతిష్టాత్మక ఇస్రో నేతృత్వంలో ఉపగ్రహాల రూపకల్పన, అభివృద్ధి, అసెంబ్లింగ్ ప్రయోగించడం జరుగుతోంది. ●

# ప్రజావాక్కు



## కేంద్ర నేర దర్యాప్తు సంస్థలు నిర్లిప్తత వీడాలి!

**రాష్ట్రంలో** గత అయిదు సంవత్సరాల వైకాపా పాలనలో అనేక విధానపరమైన నిర్ణయాల్లో వేల కోట్ల రూపాయలు అక్రమంగా పాలకుల జేబులోకి వెళ్లినట్లు పత్రికల్లో పూర్తి ఆధారాలతో కథనాలు వస్తున్నాయి. ఇసుక, మద్యం వ్యాపారాల్లో జరిగిన అక్రమాలపై రాష్ట్ర బిజెపి నేతలు కేంద్ర మంత్రులకు రాతపూర్వక ఫిర్యాదులు ఇచ్చారు. అవకతవకల్లో కీలకంగా వ్యవహరించిన అధికారులు పాలకుల ఆదేశాలను ధిక్కరించే పరిస్థితి లేదని ఇప్పుడు నీళ్ల నములుతున్నారు. అంటే అక్రమాలు జరిగినట్లు అంగీకరించినట్టే కదా? తాజాగా తిరుమల తిరుపతిదేవస్థానం వారు కొనుగోలు చేసిన నెయ్యిపైనా తీవ్ర ఆరోపణలు వచ్చాయి. చివరకు సుప్రీంకోర్టు దర్యాప్తునకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పర్యావరణ హాని ఇంతా అంతా కాదు. అయినా ఏ ఒక్క అంశంలోనూ కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేసింది లేదు. సిబిఐ విచారణకు చేపట్టిన అనేక కేసులు యేళ్ల తరబడి అంగుళం ముందుకుపోవడం లేదు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అనుమతులను వ్యతిరేకించాలి

**భారతదేశం** స్వాతంత్ర్యం పొందడానికి కాంగ్రెస్ పార్టీ అవలంబించిన కలుపుకుపోయే విధానం, ఐక్యత రాగం, నిర్మాణాత్మక విధానాలు, హిందూముస్లిం సమైక్యంగా ఉండాలని కోరుకుంది. ఫలితంగా మహాత్మాగాంధీని కోల్పోయింది. స్వతంత్ర భారత తొలిప్రధాని పండిట్‌జవహర్‌లాల్ నెహ్రూ సామ్యవాదం తీసుకు వచ్చారు. ఫలితంగా ఉన్నత వర్గానికి చెందిన సనాతన వాదుల ఓట్ బ్యాంకు కోల్పోయింది. నేటి కాంగ్రెస్ తెలంగాణ విడదీసింది. కన్‌స్ట్రక్షన్ కంటే డిస్ట్రక్షన్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినది. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుమతులు ఇచ్చేది ప్రభుత్వాలే.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## పెన్షన్లు వెంటనే ఇవ్వాలి

**రాష్ట్ర ప్రభుత్వం** గత ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ల కంటే కొంత పెంచి ఇస్తున్న సామాజికపెన్షన్లను అయితే ఒకటో తారీఖు లేదా రెండో తారీఖుకల్లా పెన్షన్లు తీసుకోవాలి. లేదంటే తరువాత ఇవ్వరు. అనేనిబంధనతో ఇబ్బందులు కలుగుతున్నాయి. రెండో తారీఖుకల్లా పెన్షన్ తీసుకోలేకపోతే పెన్షన్లు నిలిపివేస్తారనే ప్రచారం భయ పెడుతోంది.

-బి.నరసింహారావు, నల్గొండ

## పండుగ పేరుతో అదనపు దందా

**యేటా** దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండగ రోజుల్లో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ప్రయాణికుల నుంచి ఇష్టానుసారం సొమ్ము వసూలుచేస్తున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. సాధారణ రోజుల్లో వీటికి పెద్దగా డిమాండ్ ఉండకపోవడంతో ప్రయాణికుల నుంచినిర్ణీత మొత్తంలో సొమ్మును వసూలు చేస్తుంటారు. పండగ రోజుల్లో మాత్రం వీరిని నియంత్రించలేకపోతున్నారు. ఏరోజుల్లోనైనా సరే ప్రయాణించే దూరాన్ని బట్టి నిర్ణయించిన టికెట్‌ల ధరల ప్రకారమే ప్రయాణికుల నుంచి సొమ్మును వసూలు చేయాల నేదినిబంధన. దీన్నిఅతిక్రమించే వారిపై రవాణా చట్ట ప్రకారం చర్యలు తీసుకొనే అధికారం రవాణా శాఖ అధికారులకు ఉంటుంది. కానీఆశాఖ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

## స్టేషన్‌లలో రైళ్లను నిలపాలి

**కేంద్ర రైల్వేశాఖ** పలు స్టేషన్‌ల ప్రాముఖ్యతను గుర్తించి ఆ స్టేషన్‌లలో రైళ్లను నిలపాలి. ప్రస్తుతం కొన్ని స్టేషన్‌లలో పలు రైళ్లు నిలపడం లేదు. ఈ కారణంగా ముందు స్టేషన్‌లలో దిగి చాలా వ్యయప్రయాసలతో తమ గమ్యస్థానాలకు చేరుకోవలసి వస్తుంది. ప్రతి సామాన్యుడు రైలు ప్రయాణం కోరుకుంటాడు. కానీ ఇలా కొన్ని స్టేషన్‌లలో నిలపకపోవడం వల్ల చాలా మంది సామాన్య ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యమైన స్టేషన్‌లలో రైళ్లు నిలపకపోవడం వల్ల చాలా మంది సామాన్య ప్రయాణికులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ముఖ్యమైన స్టేషన్‌లలో రైళ్లు నిలుపుటకు రైల్వే శాఖ వారు చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## నీటిపారుదల వ్యవస్థను మెరుగుపరచాలి


నిజానికి తెలంగాణ ఆర్థిక సంస్కరణలు మూలంగా చాలా వరకు నష్టపోయింది వ్యవసాయ రంగం తీరుతెన్నులు చూస్తే నిజాం కాలం నాటికే తెలంగాణలో 65వేల చెరువుల ద్వారా 250 నుండి 300 టిఎంసిల నీరు లభిస్తున్నాయి. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఎంతటి ప్రాముఖ్యతను కలిగి ఉందో అర్థం అవుతుంది. ఒక్క కరీంనగర్, ఖమ్మం, వరంగల్ బెల్ట్‌లోనే 65 శాతం చెరువులు ఉన్నాయి. దానికి వైవిధ్యంగా కాలువల ద్వారా కావొచ్చు, చెరువుల ద్వారా నీటిపారుదల కలిగిన భూమి ఒక శాతం మాత్రమే.

-బి. అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం అసాధ్యం!



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

నిజంగానే నిషేధిత మావోయిస్టు పార్టీకి మరోసారి కోలుకోలేని గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఏకంగా ఒకేసారి 36 మందికిపైగా గెరిల్లాలు ఇటీవల అక్టోబరు నాలుగున అబూజ్‌మాడ్‌లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మరణించారు. మరి కొందరు తీవ్రంగా గాయపడి ఉంటారని భావిస్తున్నారు. వీరికి చెందిన ఆధునిక ఎకె.47తో సహా పలు ఎస్ఎల్ఆర్ ఇతర ఆయుధాలను, మందు గుండు సామాగ్రిని భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అలాగే వారికి సంబంధించిన డాక్యుమెంట్లు విప్లవ సాహిత్యం కూడా లభ్యమైంది. ఈ సంవత్సరం ఆరంభం నుంచి మావోలకు ఇలాంటి ఎన్నో గట్టి ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. ఆయుధాలను కోల్పోతూనే ఉన్నారు. కేంద్ర కమిటీ, ఆయా రాష్ట్రాల కమిటీ సభ్యులు సైతం ఎన్‌కౌంటర్లలో కన్నుమూసిన విషయం విదితమే. తమకు పెట్టని కోటగా భావించే దండకారణ్యంలోని అబూజ్‌మాడ్ ఇకఎంతమాత్రం రక్షణ కవచం కాదని తేలిపోయింది. అయినా దింపుడు కళ్లం ఆశతో తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధిస్తామని మావోలు నినదించడం విడ్డూరం. ప్రజాస్వామ్యవ్యవస్థలో అలాంటి యత్నాలకు, నినాదాలకు మాన్యత లేదని, ఫలవంతం కావని దశాబ్దాల క్రితమే రుజువైనా మొండిగా, మూర్ఖంగా అదే నినాదంతో ముందుకెళుతూ అమూల్యమైన పేదల ప్రాణాలను బలిఇస్తున్నారు. ఇదెంతవరకు ఆమోదయోగ్యమవుతుంది? అమరుల వారోత్సవాలు, వార్షికోత్సవాల పేరిట పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఏ)ను కదంతొక్కించాలని ఆశపడటం అత్యాశగానే పరిణమిస్తోంది. దాదాపు వంద సంవత్సరాలక్రితం చైనాలో అక్కడి కమ్యూనిస్టుపార్టీ నాయకుడు మావో ఇలా కొండ, గుహల్లో, అరణ్యాలలో తలదాచుకుంటూ 'లాంగ్‌మార్చ్' చేసి 1949 లో విజయం సాధించాడు. కాబట్టి ఆ నమూనాలో ఆ మార్గంలో గెరిల్లా సైన్యాన్ని నడిపి విజయం సాధిస్తామని భారత మావోయిస్టులు చాలాకాలంగా కలగంటున్నారు. కాని వందేళ్ల క్రితపు సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు నేడు ఉన్నాయా? అంతర్జాతీయ సమీకరణలు నిశ్చలంగా అలాగే కొనసాగుతున్నాయా? అన్న ప్రశ్నలను మాత్రం వారు వేసుకోకుండానే మార్క్స్, లెనిన్ మావో ఆలోచనా మార్గంలో ముందుకు సాగుతామని దశాబ్దాల పాటు అడవులను ఎరుపెక్కించడంలో అర్థమేముంటుంది? ఇది నిరర్థకమని అతిసాధారణ పౌరుడికి సైతం తెలుస్తోంది. అయినా మావోలు కాలం చెల్లిన ఆ మార్గంలోనే పయనిస్తున్నారు. హేమాహేమీలైనా తమ 'థింక్‌ట్యాంక్' ఈ మాత్రం అవగాహన ఆలోచనలు లేకుండా, కుతర్కాలతో, మొండి, మూర్ఖపు వాదనలతో ఉసిగొల్పడం మహావిషాదం. చైనాలో పోరాటాన్ని ప్రారంభించిన పాతికేళ్లలోనే మావోనాయకత్వంలో ఆనాడు అధికారం చేపట్టారు. ఆ ఉచ్ఛదశలో అంటే 1940 దశకంలో భారత్‌లోనూ ఆ రకమైన పోరాటాలు, ఉద్యమాలు కొన్ని జరిగాయి. ఉదాహరణకు తెలంగాణ రైతాంగ పోరాటాన్ని పేర్కొనవచ్చు. ఇక్కడ ఆ పోరాటాన్ని విరమించుకుని, 1952లో తొలి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసి అధికారాన్ని హస్తగతం చేసుకుంటామని అప్పటి సిపిఐ బీరాలు పలికింది. వారి అంచనాలు ఎంత పేలవమైనవో దీన్నిబట్టి ఊహించుకోవచ్చు.



అలా భారతదేశంలో మార్క్సిస్టు, మావోయిస్టు భావజాలానికి ఆదిలోనే హంసపాదు పడింది. భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా ప్రజలే కేంద్రంగా వారి అభివృద్ధి, దేశాభివృద్ధిగా భావిస్తూ ప్రపంచంలో సగర్వంగా తలెత్తుకుని ముందుకు సాగుతున్న 'దృశ్యం' అందరికి తెలిసిందే. వామపక్ష తీవ్ర వాద భావజాలంగల వారు ప్రజల ముఖ్యంగా పేద కార్మిక, కర్షకుల పేర వారి నెపంతో 'రాజ్యాధికారం' సాధించాలని, అదీ తుపాకిగొట్టం ద్వారా మాత్రమే సాధిస్తామని స్వాతంత్ర్యం వచ్చిన రెండు దశాబ్దాల నుంచి కలలుకంటూ ప్రయత్నాలు ఆరంభించారు. ఆ తానులోని ముక్కలే నేటి మావోయిస్టులు. దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అని వందేళ్లకు పూర్వమే మహాకవి గురజాడ అన్నప్పటికీ మావోయిస్టులకు 'దేశమంటే రాజ్యాధికారమే' అనిపించడం, కనిపించడం ఎంత విచిత్రం? కోట్లాదిమంది శ్రామిక జనం పేదల బతుకులు బాగుపడాలంటే రాజ్యాధికారం అవసరమని, తుపాకి గొట్టం ద్వారా సాధిస్తామనడం ఎంతటి అజ్ఞానం? ప్రజల పేదరికం, అమాయకత్వం, అజ్ఞానం, వెరసి బలహీనతను ఆసరా చేసుకుని మావోలు ఇలా కాలం చెల్లిన ప్రణాళికలతో పోరుబాట పట్టి వందల వేల మంది ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసేలా చేయడం, వారి సంపదతో కొనుగోలు చేసిన మారణాయుధాలు, మందుగుండు విధ్వంసానికి, వినాశనానికి ఉపయోగించడం విజ్ఞత ఎలాఅనిపించుకుంటుంది. చైనాలో మావో మరణానంతరం ఆయన సహచరుడు డెంగ్ జియావోపింగ్ అధికారం చేపట్టాక మార్క్సిజాన్ని మావోయిజాన్ని పూర్తిగా పక్కనపెట్టి కోట్లాదిమంది చైనా పేద ప్రజలబతుకు మార్చాలంటే కమ్యూనిజం కాదు, మార్కెట్ ఎకానమి ముఖ్యమని తలచి భారీవిదేశీ పెట్టుబడులకు తలుపులు తెరిచాడు. ఆ తరువాతనే అక్కడ పేదరికం, అజ్ఞానం క్రమంగా కరిగిపోసాగింది. ఇది కళ్లముందు కనిపిస్తున్న సత్యం. విచిత్రమేమిటంటే డెంగ్ జియాంగ్‌పింగ్ మార్కెట్ ఎకానమిని ఆహ్వానించిన సమయంలో అంటే 1980ప్రాంతంలో భారతదేశంలో వామపక్ష తీవ్రవాదులైన నక్సల్, మావోయిస్టులు మాత్రం మావో ఆలోచనల ద్వారానే శ్రామికజనం విముక్తి సాధిస్తారని, సోషలిజం ఫలాలు ఆస్వాదిస్తారని ప్రజల్ని మభ్యపుచ్చుతూ ఆయుధాలతో దండకారణ్యంలోకి ప్రవేశించారు. ఇదెంతపరస్పర విరుద్ధాంశం? మావో అనుచరుడిగా సహచరుడిగా దశాబ్దాలపాటు కొనసాగిన డెంగ్ ముందుచూపునకు, భారత నక్సల్స్, మావోలకు ఎంత వ్యత్యాసమో ఎవరికి వారే అంచనా వేసుకోవచ్చు. డెంగ్ విజనిస్టు తిరోగమనవాది అని ఓ ట్యాగ్ తగిలించి నిందా పూర్వక వ్యాసాలు, రచనలు చేస్తూ తమ దూకుడును ప్రదర్శించసాగారు. ఆ దూకుడు, దుందుడుకు వ్యవహారం గతఐదున్నర దశాబ్దాలుగాభారత్‌లో కొనసాగుతూనే ఉంది. దాని ఫలితాలు దేశం చవిచూస్తూనే ఉంది. అవేవీ సకారాత్మకమైనవి కావు. పూర్తిగా నకారాత్మకమైన చైనాలో తిరస్కరణకు గురైన సిద్ధాంతాలను భారత్‌లో అమలు చేసేందుకు దశాబ్దాలుగా వేలాదిమంది ప్రజల ప్రాణాలు మావోలు బలిగొనడం, జరిగిన కొద్దిపాటి అభివృద్ధిని ధ్వంసం చేయడం ఎలా అద్భుత, వీరోచితమైన చర్య అనిపించుకుంటుందో వారికే తెలియాలి. ఆత్మ విమర్శకు, ఆత్మ పరిశీలనకు తావుఇవ్వకుండా ఇలా ప్రపంచమంతటా తిరస్కరణకు గురైన ముఖ్యంగా పొరుగు దేశమైన చైనాలోనే చెల్లుబాటుగాని సిద్ధాంతాన్ని మావోలు భారత్‌లో ఇంత విధ్వంసాలతో, బలిదానాలతో, తరాలకు తరాలను పణంగాపెట్టి నిష్ప్రయోజనకరంగా కాలం సాగదీస్తే ఎవరికి ప్రయోజనం కలుగుతోంది? ఏ వర్గానికి మేలు చేకూరుతుంది? ప్రజలు సృష్టించిన సంపద ఆధారంగానే పాలన సాగుతుంది తప్ప మరో విధంగాకాదు. ఇప్పుడు జరుగుతోంది అదేకదా? మరెందుకు అసహనం? ఎందుకంత అధికార దాహం? తుపాకిగొట్టం ద్వారానే రాజ్యాధికారమంటూ ఎందుకింత తహతహ? అందరూ నిశితంగా ఆలోచించాల్సిన అంశమే కదా? ●

8-10Pg5.qxd:8-10Pg5.qxd 1/1/02 6:11 AM Page 1





# యేడాదిలో ఇజ్రాయెల్‌పైకి 26వేల రాకెట్ దాడులు

## కీలక డేటా వెల్లడించిన ఐడిఎఫ్

**టెల్‌అవీవ్, అక్టోబరు 7:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిచేసి యేడాది పూర్తయిన సందర్భంగా ఐడిఎఫ్ కీలక డేటాను వెల్లడించింది. గాజా పట్టీలో 17,000 మంది హమాస్ ఆపరేటివ్‌లను, ఇజ్రాయెల్‌లో 1,000 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టినట్లు ప్రకటించింది. ఆ గ్రూప్‌ను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపింది. వీరిలో 30 మంది హమాస్ బెటాలియన్, 165 మంది కంపెనీ కమాండర్లను మట్టుబెట్టినట్లు తెలిపింది. గాజాపట్టీలో 40,300 లక్ష్యాలపై దాడులు చేశామని.. మొత్తం 4,700 సొరంగ ప్రవేశ మార్గాలను ధ్వంస చేసినట్లు పేర్కొంది. అక్టోబరు 8 నుంచి లెబనాన్‌లోని హెజ్‌బొల్లా కూడా తమపై దాడులు మొదలుపెట్టిందని ఇజ్రాయెల్ సైన్యం చెప్పింది. దీంతో తాము ఎదురుదాడుల్లో సంస్థకు చెందిన మొత్తం 800 మందిని మట్టుబెట్టగా వీరిలో 90 మంది టాప్ కమాండర్లు ఉన్నట్లు పేర్కొంది. అదే సమయంలో 11,000 హెజ్‌బొల్లా స్థావరాలను పేల్చేమని పేర్కొంది. యేడాది వ్యవధిలో 26,000 రాకెట్లతో దాడులు జరిగాయని.. వీటిల్లో గాజా నుంచి 13,200, లెబనాన్ నుంచి 12,400 దూసుకురాగా.. మిగిలినవి యెమన్, సిరియా, ఇరాన్‌ల నుంచి ప్రయోగించారని తెలిపింది. వీటిల్లో వందల సంఖ్యలో రాకెట్లు ఆయా ప్రాంతాల్లోనే కూలిపోయినట్లు చెప్పింది. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పైకి హమాస్ బలగాలు విరుచుకుపడ్డాయి. నాటి దాడుల్లో మొత్తం 1,200 మంది ఇజ్రాయెలీలు ప్రాణాలు కోల్పోయారు. అదే సమయంలో 251 మంది కిడ్నాప్‌నకు గురయ్యారు. వీరిలో కొందరిని విడిపించగా, మరికొందరు ప్రాణాలు కోల్పోయారు. హమాస్ వద్ద ఇప్పటికే దాదాపు 100 మంది వరకు బందీలుగానే ఉన్నారు.

# వైద్యురాలి కేసులో సంజయ్‌రాయ్ ప్రధాన నిందితుడు



## కోర్టుకు సిబిఐ ఛార్జిషీట్

**కోల్‌కత్తా, అక్టోబరు 7:** కోల్‌కత్తా వైద్యురాలిని ప్రధాన నిందితుడు సంజయ్‌రాయ్ అత్యాచారం చేసి హత్యచేసాడని సిబిఐ తన ఛార్జిషీటులో వెల్లడించింది. పోలీస్‌శాఖలోని సివిక్ వలంటీర్‌గా పనిచేస్తున్న సంజయ్‌రాయ్ ఈ నేరాన్ని ఆతడే చేసాడని వైద్యురాలు ఆసుపత్రిలోని సెమినార్ రూమ్‌లో విశ్రాంతికోసం వెళ్లిందని బ్రేక్ సమయంలో ఆమె విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనే ఈ ఘాతుకానికి పాల్పడినట్లు సిబిఐ వివరించింది. ఈ కేసుకు సంబంధించి సుమారు 200 మంది వాంగ్మూలాలను రికార్డుచేసామని, సంజయ్‌రాయ్‌ప్రధాన నిందితుడని తేలిందని వివరించింది. అయినా కూడా కేసు ఇప్పటికీ దర్యాప్తు చేస్తున్నట్లు సిబిఐ తన ఛార్జిషీటులో వివరించింది. ఈకేసులో ఇప్పటికీ వైద్యురాలిపై సామూహిక అత్యాచారం జరిగిందన్న ఆరోపణలున్నాయని అందుకే తాము దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 9వ తేదీ వైద్యురాలు ఆసుపత్రిలోనే చనిపోయి పడి ఉందని తదుపరి తర్వాత నిర్వహించిన దర్యాప్తులో ఆమె నరకం చవిచూసిందని పరిస్థితులు చెపుతున్నాయన్నారు. కోర్టు ఆదేశాలమేరకు సిబిఐ దర్యాప్తుచేపట్టిందని ఛార్జిషీటులో వివరించారు. రాష్ట్రపోలీసులుఅ రెస్టుచేసిన సంజయ్‌రాయ్‌ను తాము అదుపులోకి తీసుకుని విచారణచేసినట్లు తెలిపారు. పోలీసులు అప్పటివరకూ సేకరించిన వివరాలను కూడా తీసుకున్నట్లు సిబిఐ ఛార్జిషీటులో వివరించింది. కళాశాలప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను కూడా అరెస్టు చేసామని అలాగే ఈడీ కూడా ఆయన విధినిర్వహణలోని అవకతవకలను దర్యాప్తుచేస్తోందని సిబిఐ కూడా ఆర్థిక అవకతవకలపై ఆధారాలను భగ్నంచేసిన నేరం కింద కూడా దర్యాప్తుచేస్తున్నట్లు వివరించారు. బాధితురాలి సహజరులు రెండునెలలుగా ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికీ వారు నిరవధిక సమ్మెలోనే కొనసాగుతూ ఆర్‌జికర్ కేసులో న్యాయంజరగాలని కోరుతున్నారని సిబిఐ తన నివేదికలో కోర్టుకు వివరించింది.



# చెన్నై ఎయిర్‌షో మరణాలకు తొక్కిసలాట కారణం కాదు: డిఎంకె

**చెన్నై, అక్టోబరు 7:** తమిళనాడులోని మెరీనా బీచ్ రోడ్డులో ఆదివారం నిర్వహించిన వైమానిక దళ ఎయిర్‌షోలో చోటుచేసుకున్న విషాదంలో అయిదుగురు మృతి చెందారు. దాంతో డిఎంకె ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తొక్కిసలాట, నిర్వహణలోపం వల్ల ఈ పరిస్థితి తలెత్తలేదని రాష్ట్ర ప్రభుత్వం అ విమర్శలకు బదులిచ్చింది. అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన చాలా మంది డిశ్చార్జి అయ్యారని, రాజీవ్‌గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి పరిస్థితి నిలకడగా ఉందని డిఎంకె నేత శరవణన్ అన్నాదురై వెల్లడించారు. భారీగా వైమానిక విన్యాసాలు నిర్వహిస్తున్నట్లు విస్తృతంగా ప్రచారం జరిగింది. ఆదివారం సుమారు 15 లక్షల మంది వచ్చినట్లు రక్షణదళాలు ప్రకటించాయి. తీరం వెంబడి 14,15 కి.మీ. మేర జనాలు గుమిగూడారు. ప్రారంభ సమయానికే చాలా దారులు మూసుకుపోయాయి. కార్యక్రమం పూర్తవగానే ఎవరూ ఎటూ వెళ్లలేని పరిస్థితి. బీచ్ రోడ్డులో నీటివసతి లేకపోవడం, ఎండ తీవ్రత పెరగడంతో బాధితుల సంఖ్య పెరిగింది. ట్రాఫిక్ ఇబ్బందులను తప్పించుకునేందుకు పలువురు సబర్బన్, మెట్రో రైళ్లను ఆశ్రయించగా ఆ స్టేషన్లలోనూ భారీగా తోపులాటలు చోటుచేసుకున్నాయి. దీనిపై అన్నాడిఎంకె, బిజెపి తీవ్ర విమర్శలు గుప్పించాయి. సమన్వయలోపం, తగిన ఏర్పాట్లు లేకపోవడంవల్లే ఈ దుర్ఘటన జరిగిందని అన్నాడిఎంకె చీఫ్ పళనిస్వామి దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ సహా కీలకనేతలు రాజీనామా చేయాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. ఈ ఈవెంట్‌ను తగినరీతిలో నిర్వహించాం. అయిదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడానికి గల కారణాలను విచారిస్తున్నాం. షో సమయంలో అధిక ఉష్ణోగ్రతలు ఉన్నాయి. ప్రజలు ఎక్కువదూరం నడవాల్సి వచ్చింది. ఈ ఘటనను రాజకీయం చేసేందుకే డిఎంకె ప్రభుత్వాన్ని నిందిస్తుంది అని శరవణన్ స్పందించారు. ఈ విషయమై డిఎంకె ఎంపి కనిమొళి ఎక్స్ వేదికగా స్పందించారు. ఎయిర్ షో చూసేందుకు వచ్చి రద్దీ, అధిక ఉష్ణోగ్రతల కారణంగా అయిదుగురు మృతి చెందారనే వార్తలు ఎంతగానో కలచివేశాయి. నిర్వహణ సాధ్యం కాని సమూహాలను నివారించాలి అని ఆమె వ్యాఖ్యానించారు.

## 'భూమిస్తే ఉద్యోగం' కేసులో

# లాలూప్రసాద్, ఇద్దరు కుమారులకు బెయిల్


**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** కేంద్రరైల్వేమంత్రిగా పనిచేసిన కాలంలో భూమిస్తే రైల్వేలో ఉద్యోగం పేరిట నడిచిన కుంభకోణంలో ఆర్జేడీ అదినేత లాలూప్రసాద్ యాదవ్ ఆయన కుమారులు తేజస్వియాదవ్, తేజ్‌ప్రతాప్ యాదవ్‌లకు స్థానిక కోర్టు బెయిల్ మంజూరుచేసింది. ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి విశాల్ గోగ్నే నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ లక్ష రూపాయలు చొప్పున ఒక్కొక్కరు ధరావత్తు చెల్లించాలని విచారణ జరుగుతున్నంతసేపు వారిని అరెస్టుచేయరని న్యాయమూర్తి వివరించారు. ఢిల్లీకోర్టు అంతకు ముందు సమన్లు జారీచేయడంతో వీరంతా కోర్టుకు హాజరయ్యారు. ఈకేసులో సప్లిమెంటరీ చార్జిషీటు దాఖలుచేసిన తర్వాత నిందితులకు సమన్లు జారీ చేసారు. ఇదే కేసులో ఈడీ అధికారు లు కూడా గత ఆగస్టు ఆరో తేదీన తుది నివేదిక ఇచ్చారు. సిబిఐ దాఖలుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ అధికారులు కూడా కేసులు నమోదు చేసారు. రైల్వేశాఖలో గ్రూప్‌డి నియామకాలకు సంబంధించి పశ్చిమ సెంట్రల్ జోన్ రైల్వేల్లో ఈ కుంభకోణం జరిగిందని, మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో రైల్వేమంత్రిగా లాలూ యాదవ్ ఉన్నకాలంలోనే జరిగిందని చెపుతున్నారు. 2004నుంచి 2009వరకూ ఆయన మంత్రిగా ఉన్న కాలంలో ఉద్యోగం ఇస్తే తమకు భూములు బహుమతిగా ఇవ్వాలన్న విధానంలో భారీఎత్తున అవినీతి జరిగిందని సిబిఐ దర్యాప్తులో తేల్చింది. ఆర్జేడి సుప్రీంకుటుం బసభ్యులు, ఈడీఅధికారులు కేసులు నమోదు చేసారు.



# మాల్దీవుల్లో పర్యటించండి: మహమ్మద్ ముయిజ్జు

## భారత పర్యాటకులకు ప్రత్యేక వినతి

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు నాలుగు రోజుల పర్యటనకు భారత్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ.. భారత టూరిస్టులు తమ దేశంలో పర్యటించాలని ఆహ్వానించారు. వారు తమ ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతున్నారని వ్యాఖ్యానించారు. ముయిజ్జు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన తీసుకున్న నిర్ణయాలు, ఆ ప్రభుత్వ మంత్రులు చేసిన వ్యాఖ్యలతో భారత్-మాల్దీవుల సంబం ధాలు ఒడుదొడుకులకు లోనయ్యాయి. ఈ తరుణంలోనే ఆయన నుంచి ఈ స్పందన వచ్చింది. 'భారత భద్రతను బలహీనపరిచేలా మాల్దీవులు ప్రభుత్వం వ్యవహరించదు. న్యూఢిల్లీ మాకు విలువైన భాగస్వామి. రక్షణ సహా ఇతర రంగాల్లో ప్రాధాన్యం ఉంటుంది. మేం వివిధ రంగాల్లో ఇతర దేశాలతో సహకారాన్ని పెంపొందించుకుంటున్నప్పుడు మా చర్యలు మా ప్రాంత భద్రత, స్థిరత్వంపై రాజీ లేకుండా ఉండేలా చూసుకుంటాం. మా పొరుగువారు, స్నేహితులపై గౌరవంతో వ్యవహరించడం మా డిఎన్ఎలో ఉంది' అని వెల్లడించారు. అలాగే మాల్దీవ్స్ ఫస్ట్ విధానం గురించి ప్రస్తావిస్తూ.. 'అంతర్జాతీయ సంబంధాల్లో వైవిధ్యతను చూపడం మాల్దీవులకు చాలా అవసరం. అలాగే ఏ ఒక్క దేశంపైనా అతిగా ఆధారపడటం తగ్గించుకోవాల్సి ఉంది' అని అన్నారు. అయితే దాని వల్ల భారత ప్రయోజనాలు దెబ్బతినవని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగానే భారత పర్యాటకులకు ఆహ్వానం పలికారు. ఈ యేడాది జనవరిలో మోడీ లక్షద్వీప్‌లో పర్యటించారు. కొంతసేపు సముద్రం ఒడ్డున సేదతీరారు. అనంతరం సముద్రంలో స్నార్కెలింగ్ చేశారు. సాహసాలు చేయాలనుకునేవారు.. తమ జాబితాలో లక్షద్వీప్‌ను కూడా చేర్చుకోవాలని కోరుతూ.. అక్కడి ఫొటోలను షేర్ చేశారు. ఈ పర్యటనతో స్థానిక పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పలువురు నెటిజన్లు అభిప్రాయపడ్డారు. దీనిపై అప్పటి మాల్దీవుల మంత్రులు అక్కసు వెళ్లగక్కారు. పర్యాటక రంగంలో మాల్దీవులతో పోలిస్తే.. లక్షద్వీప్ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటోందని పోస్టు పెట్టారు. దాంతో సోషల్ మీడియాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. బాయ్‌కాట్ మాల్దీవ్స్ పేరిట హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అయింది. అలాగే భారత్ బలగాలు మాల్దీవులను విడిచివెళ్లిపోవాలని షరతు విధించడంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఈ వివాదాలు మాల్దీవుల పర్యాటక రంగంపై పెనుప్రభావం చూపాయి. ఇదిలా ఉంటే ఈ నెల 10 వరకు భారత్‌లో ముయిజ్జు పర్యటన కొనసాగనున్నది. ఇటీవల ఇరుదేశాల మధ్య తలెత్తిన దౌత్య విభేదాల తర్వాత ముయిజ్జు భారత్‌కు రావడం ఇది రెండోసారి.



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు



## బీహార్ ఎన్నికల్లో

# జెడియుకు 20 స్థానాలు సైతం గగనమే

## జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్

**పాట్నా, అక్టోబరు 7:** బిహార్‌లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 220 సీట్లు గెలుస్తామని ఆ రాష్ట్ర సిఎం నితీశ్‌కుమార్ చేసిన ప్రకటనకు జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు, నేత ప్రశాంత్ కిషోర్ కౌంటర్ ఇచ్చారు. నితీశ్‌కుమార్ పార్టీకి 20 సీట్లు కూడా రావని అన్నారు. బిజెపి, నితీశ్‌కుమార్‌లు ఎన్నికల్లో ఓటమిని చవిచూడాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ గత కొంతకాలంగా నితీశ్‌కుమార్‌పై విమర్శలు గుపించారు. నితీశ్‌కుమార్ రాజకీయంగా భారంగా మారారని, ఆయనతో ఏ పార్టీ పొత్తు పెట్టుకోదని, ఒకవేళ పెట్టుకున్నా ఆ పార్టీ మునగడం ఖాయమని ప్రశాంత్ కిశోర్ చెప్పారు. నితీశ్‌కుమార్‌పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. ఆయన ఎన్‌డిఎ కూటమితో వెళ్లినా, మహాకూటమితో వెళ్లినా ప్రజలు ఓడించడం ఖాయమని చెప్పారు. బిజెపికి కూడా అదే పరిస్థితి ఉంటుందని, బీహార్ సర్కారులో భాగస్వామిగా ఉన్న బిజెపి ఇక్కడి ప్రజల సంక్షేమం కంటే ఢిల్లీలో పార్టీ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నదని ఆరోపించారు.

# ఆప్‌ఎంపి సంజీవ్ ఆరోరా ఇంట్లో ఇడి సోదాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఆమ్ ఆద్మీపార్టీకి చెందిన మరో పార్లమెంటుసభ్యుని ఇంటిపై ఈడీ అధికారులు దాడులునిర్వహించారు. పంజాబ్ లోని లూథియానాకు చెందిన సంజీవ్ అరోరా ఇల్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించినట్లు చెపుతున్నారు. మనీలాండరింగ్ అభియోగాలపై ఎంపి అరోరాపై ఈడీ అధికారులు నజర్ పెట్టారు. రాజ్యసభ ఎంపిగా సంజీవ్ అరోరా కొనసాగుతున్నారు. కోట్లాదిరూపాయల భూమిని అక్రమంగా ఆయన పేరిట ఆయన కంపెనీ పేరిట కొనుగోలుచేసినట్లు ఆరోపణలున్నాయి. ఈడీ కార్యాచరణపై అరోరా మాట్లాడుతూ తనపై దాడులు, సోదాలకు గల పూర్తికారణాలు తెలియడం లేదన్నారు. చట్టాలను గౌరవించే బాధ్యతాయుత



పౌరుడిననని తనిఖీలు ఎందుకు చేస్తున్నారో తనకు తెలియడంలేదని, దర్యాప్తు ఏజెన్సీలకు పూర్తి సహకారం అందిస్తా మని అన్నారు. వారు అడిన ప్రశ్నలన్నింటికీ జవాబి చ్చానని, వారు కోరిన పత్రాలు మొత్తం సమా చారం అందచేస్తామని ఆయన చెప్పారు. సోమవారం ఉదయం నుంచి కూడా ఈడీ అధికారులు ఆమ్ ఆద్మీపార్టీ రాజ్యసభ ఎంపి సంజీవ్ అరోరా ఇంట్లో సోదాలుచేస్తున్నారు. గడచిన రెండేళ్లుగా ఆప్ నేతలపైనే ఈడీ నజర్‌పెట్టింది. ఢిల్లీ మజాజీ సీఎం అరవింద్ కేజ్రీ వాల్, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఇల్లు, మంత్రి సత్యేంద్రజైన్ ఇంట్లోను సోదాలు చేసారని, కానీ వారికి ఏమీ లభించలేదని మాజీ డిప్యూటి సిఎం మనీశ్‌సిసోడియా తెలిపారు. సిసోడియాను సిబిఐ 2023 ఫిబ్రవరి 26వ తేదీ అరెస్టు చేసింది. మనీలాండరింగ్‌కేసుకు సంబంధించి ఈడీ ఆయన్ను అరెస్టుచేసింది. సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఆయనపై కేసు నమోదుచేసింది. ఇపు అరోరాతోపాటు అరవిం ద్‌కేజ్రీవాల్, సంజయ్‌సింగ్; సత్యేంద్రజైన్‌లు కూడా ఈడీ కేసులను ఎదుర్కొంటున్నారు. వీరిలో కేజ్రీవాల్, సంజయ్‌సింగ్‌లకు బెయిల్ లభించింది. సత్యేంద్రజైన్‌ను 2022 మేనెలలోనే అరెస్టుచేసారు. ఇప్పటికీ ఆయనకు బెయిల్ రాలేదు.

# రాజ్యాంగపదవుల్లో 23యేళ్లు కొనసాగిన మోడీ

## కేంద్ర మంత్రుల అభినందనలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** రాజ్యాంగబద్ధమైన పదవుల్లో 23 ఏళ్లపాటు నిరాఘాటంగా కొనసాగిన ప్రధాని మోడీకి కేంద్ర హోంమంత్రి అమిత్‌షా శుభాకాంక్షలు తెలిపారు. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి దేశ ప్రధాని వరకూ నరేంద్ర మోడీ వివిధ పదవుల్లో నిరాఘాటంగా కొనసాగారని ప్రజాజీవితంలో సుదీర్ఘకాలం కొనసాగిన నేతగా ప్రధాని మోడీ రికార్డుల కెక్కారని అన్నారు. తన యావత్‌జీవితాన్ని జాతి శ్రేయస్సుకోసం, ప్రజాసేవల కోసం ధారపోసారని అన్నారు. ఆయన అంకితభావానికి నిదర్శనం 23ఏళ్లపాటు కొనసాగడమని అన్నారు. నరేంద్రమోడీజీతోపాటు ఆయన వెన్నంటి నడిచే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు అమిత్‌షా తెలిపారు. నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి ఎలా ఉండాలో ప్రధానిమోడీచేసి చూపించారన్నారు. దేశభద్రత, ప్రపంచస్థాయిలో భారత్‌గుర్తింపును మరింత పటిష్టం చేయడం ఏకకాలంలో వీటిని సాధించిన ఘనత ప్రధాని మోడీదేనని అన్నారు. సమస్యలను గుర్తించడమే కాకుండా వాటికి సహేతుకమైన పరిష్కారం కూడా మోడీజీ చూపించారని అన్నారు. జాతినిర్మాణం, రూపశిల్పిగా ప్రధాని మోడీ అభినందనీయులని అన్నారు. ఎలాంటి విసుగు విరామం లేకుండా సుదీర్ఘకాలం ప్రజాసేవలో 23 ఏళ్లుపూర్తిచేయడం అత్యంత అరుదైన సందర్భం అని అమిత్‌సా వివరించారు. 2001అక్టోబరు ఏడో తేదీన ప్రధానిమోడీ గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించేంతవరకూ ముఖ్యమంత్రిగానే కొన సాగారు. ఇక అప్పటినుంచి వరుసగా ఎన్నికల్లో గెలుస్తూవస్తున్నారు. 2014నుంచి దేశప్రధానిగా కొనసాగిన మోడీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా గెలిచిమూడోసారి ప్రధానిపదవిని చేపట్టిన సంగతి తెలిసిందే. బిజెపి కార్యకర్తలనుంచి సీనియర్ నాయకులు,విభిన్నరంగాలకు చెందిన ప్రముఖులు ప్రధానికి శుభాకాంక్షలు తెలిపారు.



# 'గర్బా'పై పాట రాసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దసరా పర్వదినాల సందర్భంగా గర్బానృత్యంపై ప్రధాని మోడీ ప్రత్యేకమైన పాటను రాశారు. ఈ పాటను గాయని పూర్వా మంత్రి ఆలపించారు. నేడు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో ఆ పాట వీడియోను షేర్ చేశారు. ఈ పవిత్ర నవరాత్రుల్లో దుర్గాదేవిని ప్రజలు ఐక్యంగా వివిధ రకాలుగా ఆరాధిస్తారు. ఈ ప్రత్యేక సమయంలో అమ్మవారి శక్తి, దయను కీర్తిస్తూ అవటికలయ అనే గర్బా పాటను నేను రచించాను. మనందరిపైనా ఆమె కృప ఉండాలని కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్ధమాన గాయని పూర్వా మంత్రి తన అద్భుతమైన స్వరంతో దీనిని ఆలపించారని ప్రధాని మరో పోస్టులో ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. గతేడాది కూడా ప్రధాని శరన్నవరాత్రుల వేళ గర్బాపై ప్రత్యేకమైన కవితను రాశాను. అది మ్యూజిక్ వీడియో రూపంలో నాడు విడుదలైంది. చాలాఏళ్లక్రితం దీన్ని రాశానని ఇప్పుడు ఈ గీతాన్ని వింటుంటే పాత స్మృతులు గుర్తుకు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అంతేకాదు గర్బాపై మరో పాటను కూడా తాను రాశానని తెలిపారు. చాలా ఏళ్ల నుంచి రాయలేదు. కానీ గత కొన్ని రోజుల్లో గర్బాపై కొత్త పాటను రాయగలిగాను. నవరాత్రి సందర్భంగా అందరితో ఆ పాటను పంచుకుంటాను అని నాడు ఆయన పోస్టు చేశారు.

ఆ పాటను గాయని ధ్వని భానుశాలి గాత్రాన్ని ఇవ్వగా, స్వరాలను బాలీవుడ్ సంగీత దర్శకుడు తనిష్క్ బాగ్చి సమకూర్చారు. జెజస్ట్ మ్యూజిక్ సంస్థ ఆ పాటను చిత్రీకరించింది.

## 12 గంటల సెర్చ్ ఆపరేషన్..

# అదృశ్యమైన వ్యాపారి మృతదేహం గుర్తింపు

**బెంగళూరు, అక్టోబరు 7:** కర్ణాటకలో అదృశ్యమైన ప్రముఖ వ్యాపారవేత్త బిఎం ముంతాజ్ అలీ (52) శవమై తేలారు. నిన్నటి నుంచి దాదాపు 12 గంటలపాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన పోలీసులు సోమవారం అతడి మృతదేహాన్ని గుర్తించారు. మృతుడు మంగళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్ బవ సోదరుడు కావడం గమనార్హం. బిఎం ముంతాజ్ అలీ ఆదివారం ఉదయం అదృశ్యమైన ఘటన కర్ణాటకలో తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ధ్వంసమైన అతడి కారును కుల్లూరు వంతెన సమీపంలో వదిలివెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఈ అంశంపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే అతడి ఆచూకీ కోసం 12 గంటలుగా శ్రమించి చివరకు ఫాల్గుణి నది ముఖద్వారం వద్ద అతడి మృతదేహాన్ని గుర్తించారు. ప్రముఖ వ్యాపారిగానే కాకుండా అతడు మిస్బా గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఛైర్మన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆదివారం తెల్లవారుఝామున 3 గంటల సమయంలో అలీ తన ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఉదయం 5 గంటల సమయంలో కుల్లూరు వంతెన సమీపంలో తన



వాహనాన్ని పార్కింగ్ చేసేముందు నగరమంతా చక్కర్లు కొట్టినట్లు పేర్కొన్నారు. అలీ చివరి మాటలతో అప్రమత్తమైన అతడి కుమార్తె పోలీసులను సంప్రదిం చడంతో పెద్ద ఎత్తున అతడి ఆచూకీ కోసం గాలించారు. అలీ అదృశ్యమైన వ్యవహారంపై కావూరు పోలీస్‌స్టేషన్‌లో ఇప్పటికే ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అతడిని డబ్బుల కోసం బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేసిన ఆరోపణలపై ఓ మహిళతో పాటు ఆరుగురిని నిందితులుగా పేర్కొన్నారు. సోమవారం అలీ మృతదేహాన్ని వెలికితీసినట్లు మంగుళూరు పోలీస్ కమిషనర్ అనుపమ్ అగర్వాల్ వెల్లడించారు. మరణానికి గల కారణాలను గుర్తించే దిశగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం నగరంలోని ఎజె ఆసుపత్రికి తరలిం చామన్నారు.

# భారత్ సరిహద్దుల్లో చైనా డ్రోన్లు

## కేంద్రానికి నివేదిక ఇచ్చిన హిమాచల్‌మంత్రి

**సిమ్లా, అక్టోబరు 7:** హిమాచల్‌ప్రదేశ్‌లోని భారత్ చైనా సరిహద్దుల్లోడ్రోన్లు కలకలం రేపాయి. రాష్ట్రంలోని కిన్నూర్ జిల్లాలో ఇటీవల కనిపించిన డ్రోన్లు చైనావేనని ప్రభుత్వం అంచనా వేస్తోంది. నిఘా గూఢచర్యం కోసమే చైనా వీటిని ఉపయోగిస్తున్నదని రాష్ట్రమంత్రి జగత్‌సింగ్ నేగీ అనుమానం వ్యక్తంచేసారు. సరిహద్దు వెంబడి ఉన్న షిప్కీలా, రిషిడోగ్రీ గ్రామాల్లోడ్రోన్ల కదలికలు ఇటీవల పెరిగాయనిజగత్‌సింగ్ పేర్కొన్నారు. గత వారం రోజులుగా ఇటువంటి డ్రోన్లు గుర్తించామని స్థానికులు తమకు చెప్పా రన్నారు. వాస్తవాధీన రేఖ వెంట రోడ్డునిరానమణపనులు సాగుతున్నాయని, ఈక్రమంలో నిఘా గూఢచర్యాన్ని తోసిపుచ్చలేమన్నారు. వీటి కదలికలను పోలీసులతోపాటు సైన్యం కూడా గుర్తించిందని మంత్రి చెప్పారు. కిన్నూర్ జిల్లాలోని రెండుగ్రామాలు కలిసి చైనాతో సుమారు 240 కిలోమీటర్ల సరిహద్దును కలిగి ఉన్నాయి. ఈ ప్రాంతంలోనే తొమ్మిది అత్యంత ఎత్తయిన పర్వతాలున్నాయి. భారత గగన తలంలో చైనాడ్రోన్లు ఉల్లంఘనకు పాల్పడు తున్నాయని దీనిపై కేంద్రం చర్యలు తీసుకోవాలని రాష్ట్రమంత్రి వెల్లడించారు. ఇదిలా ఉంటే ఇదే జిల్లాలో ఉన్న 55 సరిహద్దుగ్రామాలను వైబ్రంట్ విలేజ్ ప్రోగ్రామ్‌లో చేర్చిన కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతులతో సహా అన్ని విధాలా అభివృద్ధిచేసేందుకు ప్రయత్నిస్తోంది. మరోవైపు పొరుగుదేశాలపై నిఘా వేయమడానికి చైనా ప్రత్యేక బెలూన్లను వినియోగిస్తుందన్న వాదన ఉంది. ఇటువంటి బెలూన్లను కూల్చివేసే అంశంపై భారత వాయుసేన ఇటీవల తీవ్ర సాధన చేసింది. సుమారు 15 కిలోమీటర్ల ఎత్తులోప్రయాణిస్తున్న వస్తువును కూల్చడంపై కొన్ని నెలలక్రితం తూర్పు ఎయిర్‌కమాండ్‌లో శిక్షణ జరిగినట్లు కథనాలు వస్తున్నాయి.

# అంతరిక్షం నుంచే సునీత ఓటు

**న్యూయార్క్, అక్టోబరు 7:** నాసా వ్యోమగామి సునీత విలియమ్స్ చరిత్ర సృష్టించేందుకు సిద్ధం అయింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఆమె తన ఓటును అంతర్జాతీయ అంతరిక్షకేంద్రంనుంచే వినియోగించుకుంటున్నారు. బోయింగ్ సంస్థ ఈ ఏడాది జూన్‌లో చేపట్టిన స్టార్‌లైనర్ స్పేస్‌మిషన ద్వారా వ్యోమగాములు సునీత విలియమ్స్ బుచ్‌విల్‌మోర్‌లు ఐఎస్ఎస్‌కు చేరుకున్నారు. తిరుగుప్రయాణంలో బోయింగ్ స్టార్‌లైనర్‌లో సాంకేతికలోపం తలెత్తడంతో వ్యోమగాములు అంతరిక్షంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకూ వారిద్దరూ అంతరిక్షంలోనే ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈక్రమంలో ఈఏడాది నవంబరులోజరిగే అధ్యక్ష ఎన్నికల్లో ఇద్దరూ అంతరిక్షంనుంచే తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం ఐఎస్ఎస్‌లో కమాండర్‌గా విధులునిర్వర్తిస్తున్న ఆమె భూమి ఉపరితలానికి సుమారు 400 కిలోమీటర్లపైనుంచి తన ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోనున్నారు. అంతరిక్షంలో ఉన్న వ్యోమగాములు కూడా ఓటుహక్కు వినియోగించుకునే వెసులుబాటు 1997లో అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం ద్వారా ఇప్పటికే పలువురు ఐఎస్ఎస నుంచి ఓటుహక్కు వినియోగించుకున్నారు. అంతరిక్షంనుంచి ఓటుహక్కు వినియోగించుకున్న తొలి అమెరికన్‌గా డేవిడ్ వూల్ఫ్ రికార్డు సాధించారు. మీర్‌స్పేస్ స్టేషన్ నుంచి ఆయన ఓటుహక్కు వినియోగించుకున్నారు. 2020 ఎన్నికల్లో కేట్‌రూబిన్స్ కూడా ఇలాగే ఓ టువేస్తే ఇపుడు సునీత కూడా అంతరిక్షంనుంచే ఓటు వేస్తున్నారు. విదేశాల్లోని అమెరికన్లు ఎలా ఓటు హక్కు వినియోగించుకుంటారో అలాగే సునీత కూడా ఓటువేస్తారు. ఇందు కోసం ఆమె తొలుత ఫెడరల్‌పోస్టుకార్డు అప్లికేసన్ కోసం దరఖాస్తు చేసుకోవాలి. అది వచ్చాక ఐఎస్ఎస్ కంప్యూటర్ సిస్టంనుంచి ఎలక్ట్రానిక్ బ్యాలెట్ పద్ధతిలో తన ఓటువేస్తారు. నవంబరు ఐదో తేదీ అమెరికా



అధ్యక్షపదవికి ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. రిపబ్లి కన్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షు రాలు కమలా హారిస్ బరిలోకి దిగారు. ఇద్దరి మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. ఈనేప థ్యంలో ఈ ఎన్నికల్లో గెలుపెవరిదన్న దానిపై ఉత్కంఠనెలకొంది.

8-10Pg6exHMNWJQE.qxd:8-10Pg6exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1



# శివయ్య అభిషేకాలకు పోటెత్తిన భక్తులు



**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు తగ్గేదేలే అంటున్నారు. ఓ వైపు సామాన్య భక్తులు,మరో వైపు విఐపిలతో ఆలయం కిట కిట లాడుతుంది.సోమవారం కాబట్టి ఉదయం నుంచి స్వామి అమ్మవార్ల అభిషేకాలు గణనీయంగా జరిగాయి. ఆలయాధికారులు అందించిన మేరకు స్వామి అమ్మవార్ల అభిషేకాలు 169 జరిగాయి,సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 41 జరిగినట్లు అధికారికంగా ప్రకటించారు. ఉదయం నుంచి ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమౌతుంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు భద్రత కల్పించటంలో దేవస్థానం సిబ్బంది, ఎస్‌పిఎఫ్ సిబ్బంది ఎంతో జవాబుదారి తనంతో వ్యవహరిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో హరహరమహాదేవా శంభోశంకరా అంటూ స్మరించుకుంటూ కనబడ్డారు.ఆదివారం రాత్రి నుంచి వర్షం కురుస్తున్నా భక్తులు ఖాతరు చేయలేదు. సోమవారం సాయంత్రం అధికారికంగా అందించిన సమాచారం మేరకు సుమారు 27వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. దీంతో ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో మార్మోగింది.ఉదయం నుంచి సన్నిధివీధిలోని మూడువ,నాల్గవ గేట్ వద్ద తీవ్ర రద్దీ ఏర్పడింది. మరో వైపు ఆలయంలో అంతరాలయ దర్శనాలను అనుమతించవద్దని స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశించారు. దాంతో అడ్డదారి దర్శనాలకు బ్రేక్ పడింది. తగ్గని జనం రూ.200దర్శన టిక్కెట్లు 2303 రూ.50ల టిక్కెట్లు 1287 విక్రయించినట్లు సమాచారం గతంలో ఈ ఆదాయం కూడా దళారుల జేబుల్లో పోయేది. శాసనసభ్యుడు వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో గతంలోదళారుల జేబుల్లో వెళ్లె ఆదాయాలు శివయ్య ఆదాయంలో పడుతున్నాయి. 4వ గేటు నుంచి వచ్చే భక్తులు టిక్కెట్లు కొనుగోలు చేసి వెళ్ళటం వల్ల ఆలయ ఆదాయం పెరుగుతుంది. గణనీయంగా రాహుకేతుదోష నివారణ పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు గణనీయంగా ఉంది.శనివారం మధ్యాహ్నం వరకు అందిన సమాచారం మేరకు రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న వారి సంఖ్య 2308 మంది.

రూ 750ల టిక్కెట్లు కొనుగోలు చేసి పూజలు జరిపించుకున్న భక్తులు 1005, రూ.1500ల టిక్కెట్లుతో 287 మంది., రూ.2500ల టిక్కెట్లు 199, రూ.5వేల టిక్కెట్లు కొనుగోలు చేసి వారు 52 మంది పూజలుజరిపించుకున్నట్లు ఆలయాధికారులు జారి చేసిన సమాచారం మేరకు తెలిసింది.

# మోడీ, చంద్రబాబు, పవన్ నేతృత్వంలో దివ్యాంగుల సంక్షేమానికి కృషి

## - 356 మంది లబ్ధిదారులకు 550 ఉపకరణాలు పంపిణీ: ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేటగ్రండేపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో దివ్యాంగుల సామాజిక, సాంస్కృతిక, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో అలిమ్కో సంస్థ సహకారంతో నియోజకవర్గంలోని దివ్యాంగుల ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు లక్ష్మణరావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో నెల రోజుల వ్యవధిలోనే ఆగష్టు 3వ తేదీన దివ్యాంగుల ఉపకరణాల గుర్తింపు శిబిరం నిర్వహించి అక్టోబర్ 7వ తేదీన పంపిణీ చేయడం అంటే సామాన్యమైన విషయం కాదని దీనికి సహకరించిన అలిమ్కో సంస్థకు కృతజ్ఞతలు తెలియజేసు ్తన్నామని అన్నారు. చంద్రబాబు నాయుడు దివ్యాంగులను విభిన్న ప్రతిభావంతులుగా గుర్తించి దానికి ఒక కమిటీ వేసి ఆ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా మండపాక అప్పన్న దొరను నియమించారని అన్నారు. దివ్యాంగులను ఆర్థికంగా ఆదుకోవడానికి వికలాంగుల సహాయ సంచాలకులు ఆర్థిక రుణాలు ఇప్పించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని ఉమా మనో వికాస కేంద్రం పెద్దిరెడ్డి దివ్యాంగులకు జగ్గంపేటలో వృత్తి విద్య శిక్షణ నైపుణ్యం కేంద్రం ఏర్పాటు చేయాలని దానికి కావాల్సిన అన్ని వసతులు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని జగ్గ ్ంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాల్లోని దివ్యాంగుల లబ్ధిదారులందరికీ ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా బ్యాటరీ ట్రైసైకిల్స్, వీల్ చైర్లు, వినకిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు, సంక కర్రలు వంటి



ఉపకరణాలు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, తోట రవి, మండపాక అప్పన్న దొర, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, అత్తులూరి నాగబాబు, ఒమ్మి బిందు మాధవి, అడబాల వెంకటేశ్వరరావు, నాలుగు మండలాల సర్పంచులు, ఎంపిడీఓలు, ఎమ్మార్వోలు, పంచాయతీ సెక్రటరీలు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు సిఆర్‌ఓ శ్రీరామ్, యు రాజు, అలిమ్కో, ఉమా మనో వికాస్ కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పెండింగ్ బకాయిలు చెల్లించాలి: ప్రభుత్వ ఉద్యోగులు

**విజయవాడ, అక్టోబర్ 7, ప్రభాత'వార్త' :** దసరా సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు వేయికళ్ళతో కూటమి ప్రభుత్వం తమకు మేలు చేస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని, డిఏ, ఐఆర్, పిఆర్‌సి కమీషన్ నియామకం, ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లిస్తారని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అద్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పల నాయుడులు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వస్తే తమకు మేలు జరుగుతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగే క్యాబినెట్ సమావేశంలో తమకు న్యాయం చేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిపిఒగా జి.ఆర్ఎస్‌రావు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 7 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపాల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా జి.ఆర్.ఎస్.రావును నియమిస్తూ రైల్వే బోర్డు ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ పని చేస్తున్న కిశోర్‌బాబు సెప్టెంబర్‌లో పదవి విరమణ చేయడంతో ఆయన స్థానంలో తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ప్రస్తుతం సిపిఓ అడ్మిన్‌గా పని చేస్తున్న శ్రీనివాసరావును పిసిపిఓగా అదనపు విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. దీంతో ఆయన ఈనెల 1 నుంచి పిసిపిఓగా అదనపు బాధ్యతలు చేపట్టారు. తాజాగా జిఆర్ఎస్ రావును దక్షిణ మ ధ్య రైల్వే జోన్ పిసిపిఓగా పూర్తిస్థాయిలో నియమించారు. ఆయనతోపాటు తూర్పు తీర రైల్వే జోన్‌లో పని చేస్తున్న సిద్దార్థ్ కట్టి నుంచి పిసిపిఓగా పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించాలని ఆదేశజంచారు. రైల్వేలో డిసెంబర్‌లో జరుగనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల 3-2024 రిటర్నింగ్ అధికారిగా విధులు నిర్వహించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. జిఆర్ఎస్.రావు తెలుగు



తెలుగు రాష్ట్రాల పూర్తిస్థాయి రైల్వే పిసిపిఓగా నియమితులైన జిఆర్ఎస్ రావు

రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ పిసిఓగా సోమవారం పూర్తిస్థాయి ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ జిఆర్ఎస్. రావును పారిశ్రామిక సంబంధాల విభాగం డిప్యూటీ సిఇఓ యం.బాలమురళీధర్, హెచ్ఆర్ విభాగం అధికారులు జయశంకర్ చౌహాన్, ప్రకాష్‌కుమార్, సయ్యద్ నూరుల్ హక్‌తో పాటు పలువురు సంబంధిత ఉన్నతాధి కారులు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

# సర్వభూపాలుడిగా దేవదేవుడు

**తిరుమల,అక్టోబర్ 7 ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో నాల్గవరోజు సోమవారం రాత్రి ఉభయ దేవేరులతో కలసి సర్వభూపాలవాహనంపై మలయప్పస్వామి భక్తులనుకటాక్షించాడు. ఏడుకొండలపై జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు సాక్షాత్తు సపరివారదేవతలు బ్రహ్మీ ముహూర్తంలో వచ్చి కొండపై ఉండి ఉత్స వాలను పర్యవేక్షిస్తారని ప్రతీతి. అంతటి ప్రాధాన్యత ఉన్న దేవదేవుడు సర్వభూపాలుని వాహనంగా చేసుకుని ఊరేగడం భక్తులను ఆనందపరవశుల్ని చేసింది. మీఢవీధుల్లో మలయప్పస్వామి భక్తుల కర్పూర హారతు లందుకుని కలియుగంలో నన్ను శరణుజొచ్చిన వారిని కాపాడుతానంటూ ఆశీర్వ ంచారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, అర్చకులు పాల్గొన్నారు.

# పంచాయితీల విధులలో కమీషన్లు డిమాండ్ చేస్తున్న ఎమ్మెల్యేలు

## - వైఎస్సార్సీ పంచాయితీ రాజ్ విభాగం అధ్యక్షుడునరవీంద్రారెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలోని పంచాయితీలకు కేంద్రం నుంచి విడుదలైన 15వ కమిషన్ నిధులలో రాష్ట్రంలోకూటమి ఎమ్మెల్యేలు సర్పంచుల నుంచి కమీషన్లు డిమాండ్ చేయడం అప్రజాస్వామ్యమని వైఎస్ఆర్‌సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్రం ను ంచి వచ్చిన నిధులను గ్రామాల అభివృద్ధి కోసం పంచాయితీలు ఖర్చు చేస్తాయన్నారు. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు, పంచాయితీ కార్యదర్శిలను అడ్డుపెట్టుకుని సర్పంచులు తమను కలవాలని నిధుల వ్యయంలో కమీషన్లు చెల్లిస్తేనే బిల్లులు చెల్లించాలని ఆదేశాలు ఇస్తుండటం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో అత్యధిక పంచాయితీలలో రాష్ట్రప్రజలు వైసీపీకే పట్టం కట్టారన్నారు. పంచాయితీ సర్పంచులు గ్రామాల్లో పారిశుద్ధ ్య నిర్వహణ,



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

తాగునీటి సౌకర్యాలకల్పన, వీధి లైట్లు ఏర్పాటుతోపాటు మౌలిక వసతుల కల్పనకు ఇప్పటికే సొంత నిధులను ఖర్చు చేశారన్నారు. రాష్ట్రం నుంచి నిధులు ఇవ్వకపోగా కేంద్రం నుంచి విడుదైలన నిధులలో కూడా ఎమ్మెల్యేలు కమీషన్లు ఆశిస్తుండటం సిగ్గు చేటు అన్నారు. ప్రజల నుంచి ఎన్నిక కాబడిన స్థానిక సంస్థళ ప్రజా ప్రతినధులకు రాజ్యాంగ బద్దంగా ఇవ్వాల్సిన ప్రోటోకాల్ హక్కులకు కూడా ఇటీవల కాలంలో విఘాతం కల్పిస్తుండటంతో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్దం అన్నారు. పంచాయితీ కార్యదర్శిలు కూడా ఎమ్మెల్యేల మెప్పుకోసం స్థానిక సంస్థల ప్రజా ప్రతనిధులను గౌరవించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు పంచాయితీ నిధులలో అజమాయిషీని వీడనాడి సర ్ంచుల నిధులు స్వేచ్ఛగా ఖర్చు పెట్టుకునే దిశగా చూడాలని ఆయన సూచించారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల ప్రోటోకాల్‌తోపాటు వారి అధికారంలోకి కూటమి నేతలు చొరబడితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఫోక్సో చట్టం కింద నియామకమైన స్పెషల్ పిపిల తొలగింపు హోం శాఖ కార్యదర్శి ఉత్తర్వులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 7,ప్రభాతవార్త** రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఫోక్సో చట్టం క్రింద నమోదైన కేసుల విచారణకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియామకమై భాధ్యతలు నిర్వర్తిస్తున్న 13 మంది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను తొలగించమని డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సదరు 13 మంది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను తొలగిస్తూ రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి విశ్వజిత్ ఆదేశాలు జారీ చేశారు. లోలుగు వెంకట రమణ మూర్తి(శ్రీకాకుళం),మావూరి శంకర రావు(విజయ నగరం), పితాని శ్రీనివాసరావు(కాకినాడ), కె.కృష్ణ(విశాఖ)ఎం. వెంకటేశ్వ ర్లు(భీమవరం), ముంజులూరు వెంకట మహేష్ కుమార్(మచిలీ పట్నం), చినుకా సురేష్ చంద్ర యాదవ్(తెనాలి) యనమల వెంకటే శ్వర్లు(ఒంగోలు), డి.శైలజారెడ్డి(నెల్లూరు), వి.వెంకటేశ్వరరెడ్డి(కర్నూల్) ,ఎస్.రామసుబ్బారెడ్డి(కడప), వి.శైలజ(చిత్తూరు)లన ు తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# మద్యం టెండర్లలో టిడిపి ఎమ్మెల్యేల చేతివాటం

## - జేబులు నింపుకునేందుకు కొందరు అధికారపార్టీ నేతల యత్నాలు

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో**ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలువురు టిడిపి నేతలు మద్యం టెండర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు బలంగా ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని నియోకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేలే మద్యం షాపుల్లో యజమానులను మీరు ఎవరు టెండర్లు వేయవద్దని ఫోన్ ద్వారా హుకుంజారీ చేసినట్లు తెలియవచ్చింది. మా వాళ్లే టెండర్లు వేసుకుంటారు మీరు వేయవద్దని, మా మాట క ాదని వేస్తే షాపులు దక్కించుకున్న తర్వాత ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ నెల తొమ్మిది తేది మద్యం షాపుల కోసం టెండర్లు వేసుకునేందుకు ఆఖరు తేది. ఈ నేపథ్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో మద్యం షాపుల నిర్వహణకు సంబంధించి టెండర్లు వేసే విషయంలో ఎక్కడ చూసినా సందడి నెలకొంది. కొన్ని చోట్ల అధికార పార్టీలో ఎమ్మెల్యేను కాదని టెండర్లు వేసుకునేందుకు ప్రయత్నం చే స్తున్నారు. అనంతపురం జిల్లాలో ఒక ఎమ్మెల్యే మాత్రం నియోజకవర్గ మొత్తం యజమానులు నెలకు 15 లోల కప్పం కట్టాలని, ఈ ఒప్పందానికి ఒకే అయితే టెండర్లు ఎవరైనా వేసుకోవచ్చని మద్యం షాపుల యాజమానులకు కొందరికి జారీ చేసినట్లు తెలిసింది. మరో నియోజకవర్గ ఎమ్మెల్యే మాత్రం టెండర్లు ఎవరైనా వేసుకోవచ్చు ఎలాంటి అభ్యంతరం లేదు నాకు మాత్రం షాపుకు ఇంత మొత్తం యజమానులు కమిషన్ కింద ఇవ్వాల్సిందేనని చెబుతున్నట్లు తెలియవచ్చింది. జిల్లాలో రెండు మూడు నియోజకవర్గాల మాత్రం టెండర్లు ఎవరు వేయరాదని చెబుతూ సొంతంగా ఆయా ఎమ్మెల్యేలే టెండర్లు వేయించుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ఒక నియోజకవర్గంలో లిక్కర్ డాన్‌గా గుర్తింపు నాయకుడు రంగ ప్రవేశం చేసి మద్యం షాపుల యజమానులతో సిండికేట్ చేసేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ విషయంలో ఒక మాజీ ఎమ్మెల్యే వర్గీయులు అడ్డు తగులుతున్నట్లు తెలియవచ్చింది. ఈ పరిస్థితుల్లో టెండర్ల నామినేషన్ తగ్గిపోయి ప్రభుత్వ ఆదాయానికి గండిపడే అవకాశం కనిపిస్తోంది. అనంతపురం జిల్లాలో నూట అరవై మూడు మద్యం షాపులకుగాను దాదాపు 300 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయిజిల్లాలో 21 మద్యం షాపులకు గాను దాదాపు 200 దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. శ్రీ సత్యసాయిజిల్లాలో ఇప్పటి వరకు 60 షాపులకు సింగిల్ దరఖాస్తు కూడా పడలేదని తెలివి వచ్చింది. దీన్ని బట్టి ఆయా నియోజకవర్గాల్లో అధికార పార్టీ ఎమ్మెల్యేల ఒత్తిడి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఎక్సైజ్ స్టేషన్ వద్ద తమ అనుచరులను నిఘా వేసి ఎవరు వేయకుండా ఆయన బయాన పద్దతుల అవలంభిస్తున్నట్లు తెలియవచ్చింది. లాటరీ పద్దతిలో కూడా తమకు అనుకూలంగా షాపులు దక్కేలా నేతలు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు.

# ఆర్టీసీని లాభాల బాటలో పయనించేలా కృషి చేస్తా :వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం



ఆర్టీసీ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న పీఎస్ మునిరత్నం

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్ గా పి.ఎస్. మునిరత్నం ఆర్టీసీ హౌస్‌లో అధికారుల సమక్షంలో సోమవరాం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాలకు సైతం ఆర్టీసీ బస్సులను నడుపుతున్న ఘనత ఆర్టీసీ సంస్థకే దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఎక్కువగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన ఉచతి బస్సు పథకాన్ని ముఖ్యమంత్రి ఆదేశాలతో అమలు చేయడం జరుగు తుందన్నారు. రాష్ట్రానికి ఒక విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నాకు అతి ముఖ్యమైన ఆర్టీసీ వైఎస్ చైర్మన్ పదవి అప్పగించారన్నారు. పదవికి వన్నె తెచ్చేలా ఆర్టీసి సంస్థను అభివృద్ధి బాటలో పయనించేలా చైర్మన్ కొనకళ్ల నారాయణరావు యువ నాయకులు మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబే పాయుడు కుప్పం నియోజకవర్గానికి 8 సార్లు శాసనసభ్యులుగా గెలిచిన చరిత్ర ఉందన్నారు. నాకు పదవి దక్కడం కుప్పం నియోజకవర్గానికే తలమానికం అన్నారు. ప్రతి క్రైసిస్ ని ఒక అవకాశంగా మలచుకుని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారన్నారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని ముందుకి తీసుకెళ్లగల సమర్థత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఉందని, ఇలాంటి ముఖ్యమంత్రి సేవలు రాష్ట్రానికి ఎంతో అవసరం అన్నారు. 2047 కు భారతదేశాన్ని ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశంగా ఉండేలా చేయడంతోపాటు ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచేలా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు.

# సంప్రదాయాల పరిరక్షణకు వైదిక కమిటీ:మాన్యువల్ రశీదులకు చెల్లుచీటి, అర్ధరాత్రి మారువేషంలో ఇఒ పరిశీలనలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో పురాతన కాలం నాటి సంప్రదాయాలను పరిరక్షించుటకు,సంస్కృతిని భావి తరాలకు అందించుటకు ఎలాంటి సంప్రదాయ విఘాతాలకు అవకాశం ఇవ్వకుండా పూజలు, సేవలు నిర్వహించే విషయంలో చర్చించి చర్యలు తీసుకొనుటకు శ్రీకాళహస్తీశ్వరాలయ కార్యనిర్వహణాధికారి తిరుపతి ఆర్‌జెసి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ చర్యలు తీసుకుంటున్నారు.గత 15 రోజులుగా ఆలయంలో సిబ్బంది విధి నిర్వహణ అంటే వణుకుతున్నారు. దేవాదాయశాఖలో మంచి అనుభవం సంప్రదాయాల మీద అవగాహన ఉన్న చంద్రశేఖర్ ఆజాద్ గాడి తప్పిన, దారి తప్పిన సంప్రదాయాలు,పరిపాలనను గాడిలో పెట్టెందుకు నిబంధనల కొరడా ఝుళిపిస్తున్నారు. సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత వేకువ జాము 2గంటలకు ఓ సామాన్యభక్తుని వలే ఆకస్మిక తనిఖీలు గోపురాల వద్ద తనిఖీలు జరిపారు.ఓ సెక్యూరిటి ఉద్యోగిని తాము బయట నుంచి వచ్చామని 'డబ్బులిస్తాను మా వాళ్లు పది మంది ఉన్నారు. సుదర్శనం ' చేయించమంటూ కోరగా ఆ ఉద్యోగి తిరస్కరించినట్లు సమాచారం.

వైదిక కమిటి ఏర్పాటు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో పూజలు,సేవలతోపాటు పలు అంశాలను సంప్రదాయాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు ఆలయ ఉద్యోగుల ఇష్టారాజ్యంగా మారింది.కానీ అలా కాకుండా సంప్రదాయాలు, ఆలయంలో ఆచారాల అమలు,ఉత్సవాల నిర్వహణ దిట్టానికి సంబంధించిన అంశాలపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకొనుటకు అధికార నంది, కంచుగడపకు సంబంధించిన పలు అంశాలపై చర్చించుటకు ఈ వైదిక కమిటి నిర్ణయాలు తీసుకుంటుంది.కంచుగడప వద్ద ఉన్న ఓ అధికార నంది విగ్రహం వాలింది.దీనిని తొల గించి పున: ప్రతిష్ట చేయాల్సి ఉంది. ఇలాంటి అంశాలకు సంబంధించి చర్చించుటకు ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేసారు.ఈ కమిటికి వైదిక కమిటి అని పేరు పెట్టారు.ఈ కమిటిలో ఆలయ ప్రధానార్చకులు-2 సంబందం గురుకుల్,కరుణాకర్ గురుకుల్ వేదపండితులు దర్భా బాలసుబ్రమణ్యం, మరో వేదపండితులు హెచ్‌వి.శివప్రసాద్‌శర్మ, పౌరోహితులు ఎవివిఎస్‌డివి ప్రసాద్, అర్చకులు పి.నరసింహామూర్తి,పరిచారకులు వి. వెంకటేశ్వర శర్మలను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఆలయంలో సంప్రదాయ నిర్ణయాలకు సంబంధించి ఆగమశాస్త్రం మేరకు నిర్ణయాలు తీసుకునేందుకు వీలుగా కొత్తగా నియమించారు.

మ్యానువల్ రశీదులకు చెల్లుచీటి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన సేవలు,టిక్కెట్లు,అతిథి గృహాలకు సంబంధించిన అంశాలకు సంబంధించిన రాబడులపై ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసారు. గతంలో పలు చోట్ల మ్యానువల్ రశీదులతో పరిపాలన సాగుతుండేది. కానీ ఈ విధానంలో అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటాయని భావించిన ఇఒ వెంటనే ప్రతి కౌంటర్‌లో కంప్యూటీకరణ చేసారు. వసూళ్లను ముఖ్యంగా సేవా/పూజా/ దర్శనం టిక్కెట్లు,డొనేషన్లు పార్కింగ్ ఫీజులు,లాకర్స్, లైసెన్స్ రెన్యూవల్, బాడుగలు,లాకర్ రెంట్స్,కౌలుకు సంబంధించి వసూళ్ళను ఇక మీదట మ్యానువల్ రశీదుల ద్వారా కాకుండా కేవలం కంప్యూటర్స్, బయో మెట్రిక్ ద్వారా నిర్వహించాలని ఆదేశించారు.

# సిఐడి మాజీ డిజి, ఐపిఎస్ అధికారి పి వి సునీల్ కుమార్‌పై అభియోగాలు నమోదు

**విజయవాడ అక్టోబరు 7 ప్రభాతవార్త ప్రతినిధి:** సీఐడీ మాజీ డీజీ, ఐపీఎస్ అధికారి పి వి సునీల్ కుమార్‌పై అభియోగాలు నమోదు. సోషల్ మీడియాలో సునీల్ చేసిన వ్యాఖ్యలపై ప్రవర్తన నియమావళికి భిన్నంగా ఉన్నట్టు అభియోగ పత్రంలో పేర్కొన్న ప్రభుత్వం. రఘురామరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు. ప్రభుత్వం పై ఎస్ ఏడాది జులై 12 న సోషల్ మీడియాద్వారా సునీల్ తనపై అభ్యంతకరం వ్యాఖ్యలు చేసినట్లు ఆర్ఆర్ఆర్ ఫిర్యాదు. సునీల్‌పై క్రమశిక్షణ చర్యలకు ప్రభుత్వం నిర్ణయం. ఇప్పటికే బదిలీ చేసి వెయిటింగ్‌లో ఉంచిన ప్రభుత్వం. 15 రోజుల్లోపు అభియోగాలపై సమాధానం ఇవ్వాలని ఆదేశాలు.

# పరిశ్రమల దిశగా అనంతపురం పార్లమెంట్‌సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ



మంత్రి టిజి భరత్‌తో బేటి అయిన అనంతపురం ఎంపి లక్ష్మీనారాయణ

**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంపార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జిల్లా పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని భారీ పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్‌ని వారి స్వగృహంలో కలిసి అనంతపురం పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దాలని ఈ సందర్భంగా వినతిపత్రాన్ని అందజేశారు. భారీ పారిశ్రామిక శాఖ మంత్రి టిజి భరత్ మాట్లాడుతూ.. త్వరలో అనంతపురం జిల్లాలో ఆజాద్ బస్సులు తయారు చేసే పరిశ్రమ రాబోతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే మాజీ మంత్రి టిజి.వెంకటేష్‌ని కలసి పలు సమస్యలపై చర్చించారు.

# దుర్గమ్మకు శ్రీకాళహస్తి నుండి పట్టువస్త్రాల సమర్పణ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 7, ప్రభాత'వార్త' :** వేడుకగా జరుగుతున్న దసరా ఉత్సవాల్లో దుర్గమ్మవారికి సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవాలయం నుండి పట్టువస్త్రాలు, సారె ను అందించారు. శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవాలయం ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ బృందం పట్టువస్త్రాలను తీసుకురాగా వారికి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు, వేదపండితులు మంగళకర స్వాగతం పలికి శ్రీ అమ్మవారి సన్నిథికి మేళ తాళాలు, మంత్రపఠనాలతో తోడ్కొని వెళ్ళారు. అక్కడ దుర్గమ్మవారికి పట్టువస్త్రాలను వుంచి పూజించిన అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం ఇఓ బృందంకు దుర్గమ్మవారి ప్రసాదం, మెమొంటో, శేషవస్త్రాలను దుర్గమ్మ ఆలయాధికారులు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు అతి పవిత్రంగా స్వీకరించే లడ్డూ ప్రసాదం అత్యంత నాణ్యతతో తయారుచేస్తున్నట్లు ఎన్‌టిఆర్‌జిల్లా కలెక్టర్ జి సృజన వెల్లడించారు. సోమవారం కలెక్టర్ శ్రీ అమ్మవారి లడ్డూ,

అన్నప్రసాదాలు తయారుచేస్తున్న పోటును ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ పాటిస్తున్న ప్రమాణాల వివరాలు తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర ్భంగా కలెక్టర్ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఆదేశించారు. పలు సూచనలు కూడా చేశారు. లడ్డూ ప్రసాదం తయారీకి విజయ నెయ్యిని వాడుతున్నామన్నారు. ఎప్పటికప్పుడు శాంపిల్స్ తీసి ల్యాబ్‌కు పంపుతున్నామని, ఫలితాలు నమోదుకు చర్యలు తీసుకున్నామన్నారు.



ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం





### ఉగ్రవాదంపై తిరుగుబాటు సమీక్షకు
# హాజరైన హోం మంత్రి అనిత
### కేంద్రహోం మంత్రి అమిత్‌షా, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిలతో చర్చ

నక్కపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఢీల్లీ కేంద్రంగా ఉగ్రవాదంపై తిరుగుబాటు అనే సమీక్ష కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్రం నుంచి రాష్ట్ర హోంమం త్రి వంగల పూడి అనితమ్మ హాజరయ్యారు. రాష్ట్రానికి సంబందించిన పలు వివరాలను వెల్లడి చేశారు. ముందుగా కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సమీక్షకు హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఆంధ్రరాష్ట్రం సంబందించిన పలు విషయాలను చర్చించారు. హోమ్ శాఖ సంబందించి ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో అమరవుతున్న పటిష్టమైన నిర్ణయాలు ముందస్తు చర్యలపై కేంద్రహోమం మంత్రి అమిత్‌షాకు అనితమ్మను ఎప్పటికప్పుడు అభినందించారు.

## మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం మరింత చొరవ



విశాఖపట్నం అక్టోబర్ 7, ప్రభాతవార్త

వంద రోజుల ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాలోనూ షెడ్యూల్డ్ కులాల నివాస ప్రాంతాలులో మౌలిక వసతుల కల్పన లో గల కారణాలు వెనుకబాటు ఈ నెల 15లోగ క్షేత్రస్థాయి లో సర్వే చేయంచి గుర్తించి ప్రభుత్వానికి తెలియజేయమని ఆదేశించిన మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జివిఎంసీ కమిషనర్ **మిగతా 11లో**

### సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేస్తేనే
# భవిష్యత్

**సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ సాగి విశ్వనాధ్‌రాజు**



విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార

సెయిల్‌లో కలిపితేనే స్టీల్‌ప్లాంట్ సమస్యకు ఒక శాశ్వత పరిష్కారం ఉంటుందని ఇప్పటికే కేంద్రఉక్కుశాఖా మంత్రి దృష్టికి తీసుకెళ్ళామని అని సెయిల్ ఇండిపెండెంట్ డైరెక్టర్ సాగి విశ్వనాధ్ రాజు అన్నారు. సోమవారం బిజెపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖస్టీల్ ప్లాంట్ సమస్యపై ఎంపీలు ఎమ్మెల్యేలతో నారా లోకేష్ సమీక్ష నిర్వహించారని సెయిల్ సభ్యునిగా తనును ఆహ్వానిచారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు అంతా కలిసి సెయిల్‌లో విశాఖ స్టీల్‌ప్లాంట్ విలీనమే అని **మిగతా 11లో**

# ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే

**రోల్ మోడల్‌గా భీమిలి -తరలివచ్చిన ఫిర్యాదిదారులు : ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



ఆనందపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

గ్రీవెన్స్ పరిష్కారంలో భీమిలి నియోజకవర్గాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలబెడుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదులను వినతి పత్రాలను స్వీకరించారు ప్రతి వారం నియోజకవర్గంలో భీమిలి రూరల్ ఆనందపురం పద్మనాభం, మండలాలు భీమిలి, మధురవాడ, జీవీఎంసీ జోనల్ కార్యాలయాల్లో ముందుగా చెప్పకుండా ఎక్కడో ఒకచోట గ్రీవెన్స కు హాజరవుతానని తెలిపారు. నెల రోజుల తర్వాత ఆనందపురం గ్రీవెన్స్‌లో పాల్గొంటానని ప్రజలిచ్చిన వినతులపై తీసుకున్న చర య్యల గురించి అధికారులే తీసుకున్న చర్యల గురించి అధికారులే సభా ముఖంగా సమాధానం చెబుతారన్నారు. అన్ని ఫిర్యాదులు మండల స్థాయిలోనే పరిష్కారం కావని, ఎమ్మెల్యే కలెక్టర్ స్దాయిలో జరగాల్సిన వాటికి తాము బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. అధికారులు న్యాయం వైపు నిలబడి సమస్యను పరిష్కరిం చాలని రాజకీయాలను ఎన్నికలకే పరిమితం చేయాలన్నారు. ఎన్నికల్లో కూటమికి చరిత్ర ఎరుగని విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చేలా ముందుకు వెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడి తంతుగా నిర్వహిస్తే ఎప్పటికీ లక్ష్యాన్ని చేరుకోలేమని చెప్పారు. ఇక్కడకు వస్తే సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చేలా **మిగతా 11లో**

### రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ
# చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ
### అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్



అనకాపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

సోమవారం ఢీల్లీలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ రైల్వే శాఖ పార్లీమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ముందుగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాని మర్యాద పూర్వకంగా కలిసి వారిని దుశ్శలువతో సత్కరించారు. కీలకమైన **మిగతా 11లో**

### అందరూ కలిసికట్టుగా ఉంటే
# అభివృద్ధికి తోడ్పడుతుంది..
### ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్





ఎలమంచిలి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమిలోని నాయకులందరూ కలిసికట్టుగా ఉండాలని రానున్నరోజుల్లో యల మంచిలి మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి చేయాలని ఈ అభివృద్ధి చేయాలంటే అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. యలమంచిలి పట్టణంలో ప్రధానంగా యానాద్రి కాలువ ఎన్నో సంవత్స రాలుగా ఎవరూ పట్టించుకోలేదని ఇప్పుడు యానాద్రి కాలువ అభివృద్ధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని **మిగతా 11లో**

### వయో శ్రీయోజన లబ్ధిదారులకు
# ఉపకరణాల పంపిణీ





**వయోవృద్ధుల సంక్షేమమే ప్రధాని మోడీ లక్ష్యం : మాజీ రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు**

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

వయో శ్రీయోజన లబ్దిదారులకు ఉపకరణములు పంపిణీ చేశారు. 60సం.లు పైబడిన వయోవృద్ధులకు వయో శ్రీ యోజన పథకంలో భాగంగా సిరిపురంలోని విఎంఆర్ డిప బాలల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జివిఎల్ నరసింహారావు పాల్గొన్నారు. ఆయన ముందుగా **మిగతా 11లో**

### వైజాగ్ ఫిల్మ్ సొసైటీకి
# నూతన కార్యవర్గం





విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

వైజాగ్ ఫిల్మ్ సొసైటీ నూతన కార్యవర్గం అదివారం ఎంపిక చేసార. రెండేళ్ల కాల పరిమితికి సంబధించిసభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులుగా కాశీవిశ్వే శ్వరరావు, నరవప్రకాశరావు ఎంపికయ్యారు. అధేవిధం గా సంఘం ఉపాధ్యక్షులుగా ఎ.ఉషారాణి, డాక్టర్ డి.గాయత్రి, డిఎస్‌వర్మ జె.రాముప్రభు వ్యవహ రించనున్నారు. అంతేకాకుండా సంఘం ఎగ్జిక్యూటివ్ కార్యదర్శిగా బి.చిన్నారావు, కోశాధికారిగా మహమ్ద్ ఎంపి హుస్సేన్, జాయింట్ సెక్రటరీలుగా కెబి రమణారావు, కెఎ.అనూరాధ, చాట్ల బాబురావురెడ్డి, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్‌జి బాబ్జిఆర్.శివకుమార్, సూర్యకుమారి, వై.సత్యవతి, ఆచార్య సుధాకర్; బి.రజనీకాంత్, హేమ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సలహాదారు లుగా ఆచార్య బాబీవర్ధన్, ఎంబి రఘు, ఎల్.సత్యానంద్, ఎస్‌బి రామారావు వ్యవహరించను న్నట్టు ఎన్నికల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

# అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ చేసిన గంటా



భీమిలి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

భీమిలి అన్నా క్యాంటీన్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు. భోజనం నాణ్యత ఎలా ఉంది ఏమైనా లోపాలున్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అందరితోపాటు కలిసి భోజనం చేశారు. భోజనం రుచి ఉందని, పరిసరాల పరిశుభ్రత కూడా **మిగతా 11లో**

**వైద్యుల నిర్లక్ష్యం.. తల్లిదండ్రుల పాలిట శాపం**
సకాలంలో వైద్యం అందక చిన్నారి మృతి

11లో

**కార్పొరేటర్ పీవీ సురేష్‌పై రౌడీషీట్**



# ఫులాంగ్‌లో సిఎంఆర్ జ్యూయలరీ ఎక్స్‌క్లూజివ్ షోరూం ప్రారంభం



11లో





# పండక్కి జీతాలు ఇచ్చి ఆదుకోండి..

## కాంట్రాక్టు కార్మికుల వినతి



ఎలమంచిలి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

జిల్లాలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్, కార్మికులకు బకాయి పడ్డ జీతాలు దసరా పండగ లోగా ఇవ్వండి మహాప్రభో అని కార్మికులు వేడుకున్నారు. సోమవారం నాటికి ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి చేస్తున్న నిరసన 47వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులకు బకాయి పడ్డ జీతాలు చెల్లించాలని కాంట్రాక్టర్లను అడిగితే ప్రభుత్వం బిల్లులు ఇవ్వలేదు అని మేము జీతాలు చెల్లించ లేము అని కుంటి సాకులు చెప్తున్నారని వాపోయారు. ఒక్కనెల ఇంటి అద్దె, కిరణా, అప్పులకు వడ్డీలు, పిల్లలు స్కూల్ ఫీజులు కట్టకపోతే సంబంధించిన యాజమాన్యాలు మాపై ఒత్తిడి చేస్తున్నారని, అలాంటిది మూడు నెలలు జీతాలు బకాయిలుంటే ఏం తిని బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కనీస వేతనం అమలు చేయాలని, పీఎఫ్ ఇఎస్ఐ సక్రమంగా చెల్లించి ప్లేసిప్‌లు ఇవ్వాలని, ఆసుపత్రులలో పడకలకు తగ్గ సిబ్బందిని నియమించాలని కార్మిక శాఖ, అధికారులకు జిల్లా కలెక్టర్‌కి మొర పెట్టుకుంటే సంబంధిత అధికారులు కాంట్రాక్టర్చర్లకు పిలిస్తే టైం ఇవ్వండి కార్మికులు కు జీతాలు రేపు పెంచుతాం, మాపు పెంచుతాం అంటూ వాయిదా పద్ధతులలో తప్పించుకు తిరుగుతున్నారని. ప్రభుత్వం తక్షణమే కాంటాక్ట్ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యలు ఈ నెల 16వ తేదీ లోపల పరిష్కారం కాకుంటే సమ్మె తప్పదని దీనికి అధికారులు బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాటిపాక చిన్న అప్పారావు, మదక శ్రీనివాస్, అనిల్ శ్రీనివాస్, సంతోషి ,రత్నం, రమణమ్మ,పాల్గొన్నారు ..

# మనోహర్‌పై పోలీసు కేసు నమోదు

## కాకరి మోక్షితన బాలల సదనంలో చేర్పించిన పిఓ

పాడేరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త



హుకుంపేట మండలం దొంతురాయి గ్రామానికి చెందిన కాకరి ప్రమీల కుమార్తె మైనర్ బాలిక మోక్షిత దేవి (9) ని రాజమండ్రి తరలించి ఇంటిలో పనులు చేయిస్తున్న శెట్టి మనోహర్ పైచట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పేర్కొన్నారు. గిరిజన బాలికలను అక్రమంగా తరలించి పనులు చేయిస్తున్న వారిపై చర్య తీసుకోవాలని పోలీస్ అధికారులను పీఓ సోమవారం ఆదేశించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి అందించిన వివరాల మేరకు మోక్షిత దేవి దొంతురాయి గ్రామం ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతోందని రెండు నెలల క్రితం మనోహర్ బాలికలను వెంట తీసుకుని వెళ్లి రాజమండ్రిలోని తన ఇంట్లో చాకిరీ చేయించడంతో బాలిక తప్పించుకుని గోదావరి వంతెనపై నడిచి వెళ్లడం గమనించిన ఒక వ్యక్తి తీసుకుని వెళ్లి రాజమండ్రిలో పోలీసులకు అప్పగించారని అన్నారు. రాజమండ్రి పోలీసులు అందించిన సమాచారం మేరకు రంపచోడవరం సిడిపి ఓ సంధ్యారాణి, అడ్డతీగల సిడిపిఓ సుధ రాజమండ్రి పంపించామని అన్నారు. సిడిపి ఓలు బాలికలను తీసుకుని వచ్చి పాడేరు ఐసిడి ఎస్ పి.డి. సూర్యలక్ష్మికి శనివారం అప్పగించారు. సోమవారం బాలికలను ఐసిడి ఎస్ అధికారులను ఐటిడిఏకు పిలిపించి ప్రాజెక్టు అధికారి బాలికతో మాట్లాడి రాజమండ్రి ఎందుకు వెళ్లావు, ఎలా వెళ్లావు, ఎలా తప్పించుకుని బయట పడ్డావని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంటికి వెళతావాని బాలికను ప్రశ్నించారు. ఇంటికి వెళ్లడానికి నిరాకరించడంతో బాలల సదనంలో చేర్పించాలని ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. వెంటనే బాలికకు కొత్తబట్టలు కొనిచ్చి ఐసిడిఎస్ అధికారుల బాలల సదనంలో చేర్పించి విద్యను అందించాలని ఆదేశించారు. స్థానిక సిఐతో ఫోన్లో మాట్లాడి బాల కార్మిక చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విశాఖ పట్నం వైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులతో మాట్లాడి బాలికను బాలల సదనంలో చేర్పించడానికి అనుమతులు జారీ చేయాలని కోరారు. రెండు నెలలుగా బాలిక పాఠశాలకు గైర్హాజరైనా పట్టించుకోని దొంతురాయి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుకి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని డి.ఇ.ఓ బ్రహ్మాజీని ఆదేశించారు. రెండు రోజులు విద్యార్థులు పాఠశాలలకు రాకపోతే వెంటనే సమాచారం తెలుకుని ఉన్నాతాధికారులకు తెలియజేయాలని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు సర్క్యులర్ జారీ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు ఎల్.రజనీ,డీ ఈ ఓ బ్రహ్మాజీరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో లక్ష్య సాధన

## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త

: జిల్లాలోని గిరిజన విద్యార్థులు శక్తివంతులు, చురుకైన వారని, వారికి క్రీడా సంబంధిత అంశాలలో ఆశక్తి ఎక్కువగా ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గిరిజన సంక్షేమ శాఖ, యోగా మాస్టర్ ట్రైనీలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, యోగా సాధనతో విద్యార్థులు వారి లక్ష్యాలను సాధించే విధంగా తీర్చి దిద్దాలని సూచించారు. విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న శక్తిని బయటకి తీయాలని, వారిలో ఆశక్తిని గుర్తించి అందుకు అనుగుణంగా వారికి తర్ఫీదు ఇవ్వడం ద్వారా వారిని క్రమశిక్షణ గల మంచి పౌరులుగా తీర్చవచ్చని అభిప్రాయపడ్డ కలెక్టర్ యోగా సాధనను పైలట్ ప్రాజెక్ట్‌గా పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలాలలో గల అన్ని పాటశాలలలో అమలు చేయాలని సూచించారు. యోగా సాధనకు ఎటువంటి పరికరాలూ, భారీ స్థలం, అవసరం లేదని, ఖర్చు కూడా కానేరాదని, ఒక దుప్పటి లాంటి వస్త్రం సరిపోతుందని తెలిపారు. యోగా సాధనతో పాటు సూర్య నమస్కారాలు నేర్పించాలని, తద్వారా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా బలోపేతం కావడమే కాకుండా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకుంటారని కలెక్టర్ వివరించారు. యోగాలో భాగంగా వారికి స్ఫూర్తిదాయక కథనాలు అందించాలన్నారు. యోగా సాధనతో 40 రోజులల్లోనే విద్యార్థులలో మార్పులు చూడగలమని చెప్పారు. 40 రోజుల తరువాత సర్వే నిర్వహించి దాని ప్రయోజనాలను గుర్తించి మిగిలిన అన్ని మండలాలలో ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేసారు. మాస్టర్ ట్రైనీలు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సొంత కార్యక్రమంలా భావించి యోగా సాధన, సూర్య నమస్కారాలు నేర్పించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు ఎల్. రజని, పలువురు పిఇటి లు,

# పాపికొండల అభయారణ్యంలో సినీతారల సందడి

## దారపల్లిలో చలనచిత్రం సన్నివేశాల చిత్రీకరణ



వి.ఆర్.పురం, అక్టోబర్, 07, ప్రభాతవార్త



మండలంలోని పాపికొండల అభయారణ్యంలో సినీతారల సందడి నెలకొంది. దారపల్లి గ్రామం వద్ద నది అనే తెలుగు చలనచిత్రం సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. సీనియర్ నటుడు నాజర్, ముంబై నటి నందితా దాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న, చిత్రం సన్నివేషాలను సుమారు 15 రోజులపాటు పాపికొండల అభయారణ్యంలోనే చిత్రీకరించినట్లు తెలిసింది. సన్నివేశాల చిత్రీకరణలో భాగంగా, సోమవారం దారపల్లి గ్రామ సమీపంలోని కొండలపై చిత్రీకరణను ప్రారంభించారు. దారపల్లి పరిసరాలలో చలనచిత్రం సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారని తెలుసుకొని, పరిసర గ్రామాల నుండి ప్రజలు తండోప తండాలుగా తరలివచ్చి, చిత్రం సన్నివేశాలను తిలకిస్తున్నారు. నటులతో కలిసి అభిమానులు ఫోటోలు దిగుతున్నారు.

# రాష్ట్రస్థాయి బంగారు పథకం సాధించిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



పాడేరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త

డిస్కస్‌త్రోలో బంగారు పథకం సాధించిన ఇంటర్మీడియట్ విదార్ధి వంతల సింహాచలంను జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ అభినందించారు. ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో డిస్కస్‌త్రో విభాగంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విదార్ధి మొదటి స్థానం, షార్ట్ ఫుట్‌లో మూడవ స్థానం సాధించి బంగారు, రజత పథకాలను పొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరావు, కోచ్ జి.మన్మథరావుతో కలసి జిల్లా కలెక్టర్‌ను కలసిన విద్యార్థిని రెండు అథ్లెటిక్ పోటీలలో విజేతలకు కలెక్టర్ అభినందిస్తూ, జాతీయస్థాయిలో మంచి నైపుణ్యం ప్రదర్శించి మొదటిస్థానం సాధించాలని దీవించారు. ఈనెల17 నుండి 19 వరకు గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న సౌత్‌జోన్ నేషనల్ మీట్‌లో సింహాచలం పాల్గొననున్నారు. స్థానిక పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న సింహాచలం స్వగ్రామం ముంచింగిపుట్టు మండలం వలజంగి.

# తెలుగుదేశం ఒక పార్టీ కాదు కుటుంబం

అనకాపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త



తెలుగుదేశం అంటే పార్టీ కాదని కుటుంబం అని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ధ నాగ జగదీశ్ అన్నారు. పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ జన్మదిన వేడుకలు కోట్నివీధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు, 84 వ డివిజన్ ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు, పట్టణశాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు, పట్టణ బాలకృష్ణ ఎన్టీఆర్ ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు పొలిమేర నాయుడు, టౌన్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కాయల ప్రసన్నలక్ష్మి పాల్గొని ముందుగా రామకృష్ణకు శాలువాతో సత్కరించి కేక్ కటింగ్ చేసారు. అనంతరం శ్రీవెంకటేశ్వరస్వామి ఫోటోను నాగ జగదీష్, డాక్టర్ నారాయణరావు, నీలబాబు బహూకరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు బొడ్డేడ మురళి, మల్ల గణేష్, బుద్ధ భువనేశ్వరరావు, విల్లూరి రమణబాబు, బుద్ధ లక్ష్మీ అప్పారావు, విల్లూరి సత్తిబాబు, సూరిశెట్టి బల్లమ్మ, కాండ్రేగుల ముకుంద, గొంప మహేష్, పిళ్ళా తారకేష్, గుర్రాల వాసు, కోట్ని రాంబాబు రామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు



అనకాపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

నిదానదొడ్డిలో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు శ్రీఅన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారి భక్తులకు దర్శనమిచ్చారు, మండపంలో కుంకుమ పూజలు నిర్వహించారు. స్వర్ణ హస్త కంకణ సన్మాన గ్రహీత ఎస్.భారతి భాగవతారిణిచే శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి జీవిత చరిత్ర హరికథ భక్తులు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీచైర్మన్ కోటిపల్లి శ్రీను, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు శౌంఠ్యాణ సతీష్, కోశాధికారి ధవళేశ్వరం లక్ష్మణరావు, పట్టణ విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు కోటిపల్లి జెజి బాబు, ప్రధాన కార్యదర్శి కొమ్మోజు గోవిందరాజు, కోశాధికారి పొన్నాడ నరసింహాచారి, కన్వీనర్ పండూరు సత్యనారాయణ, ఉత్సవ కమిటీ కన్వీనర్లు, ఉత్సవ కమిటీ సభ్యులు రీస్ అప్పలాచారి, పెదపాటి శ్రీను, శౌంఠ్యాణ మల్లిబాబు, పొన్నాడ లక్ష్మణ్, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలపై సత్వరమే చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త



ప్రజలు అందజేసే అర్జీలపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై అర్జీలు అందజేశారు. ఈ రోజు 232 ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పి.డి. హౌసింగు శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదవసాత్తు వృద్ధుడు మృతి



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 07, ప్రభాతవార్త

మండలంలోని గసభ పంచాయితీ జంగిడి వలస గ్రామానికి చెందిన వంతల మొసియా (63) ప్రమాదవసత్తు మృతి చెందినట్లు ఎస్ఐ పాపి నాయుడు తెలిపారు. సోమవారం ఎస్ ఐ పాపి నాయుడు అందించిన వివరాల ప్రకారం జంగిడివలస గ్రామానికి చెందిన వంతల మొసియా ఆదివారం ఉదయం పశువుల మేతకు పశు వులను తీసుకుని వెళ్లి ప్రమాద వసత్తు కాలు జారి పడిపోయి ఆ వ్యక్తి దవడ భాగంలో రక్త గాయాలై మరణించి ఉంటారని మ ృతుని యొక్క కుటుంబకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ తెలిపారు.

# జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 ఫిర్యాదులు

అనకాపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త



ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయాలంటూ జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 33 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రతీ సోమవారమూ నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీలు నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావు లు పాల్గొన్నారు.



# ఎంపీడీవోగా ప్రేమ్ సాగర్

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 07, ప్రభాతవార్త

మండల పరిషత్తు అభివ ృద్ధి అధికారిగా ఎం.ప్రేమ్ సాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన ఉషారాణి వేరే జిల్లాకు బదిలీ అయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చిన ఆయన మాట్లాడారు. మండల అభివృద్ధికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారుల భాగస్వామంతో ముందుకెళ్లి కృషి చేస్తానన్నారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు మార్యాదపూర్వకంగా పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందించారు.

# ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో మంజూరైన గృహాలపై తనిఖీలు

రాజవొమ్మంగి అక్టోబర్, 07, ప్రభాతవార్త



2016 నుండి 2020 సం. వరకూ ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో భాగంగా రాజవొమ్మంగి మండలంలో 655 ప్రభుత్వ గృహాలు మంజూరు అయ్యాయని, అగృహాలు పరిస్థితిపై తనిఖీలు చేస్తున్నామని ఇన్‌ఛార్జి ఏ.ఇ.వెంకటరాజు అన్నారు. ఈ గృహ నిర్మాణాలలో 200 గృహాలు పూర్తై, మిగతాగృహాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. పి.ఎం.ఏ.వై. గ్రామీణ పథకం 2021 - 2022 సంవత్సరంలో భాగంగా 272 గృహాలకు 56 పూర్తయ్యాయని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు నిర్మాణ ప్రోత్సాహాన్ని ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తోందని అన్నారు. 2023 -24 సంవత్సరం 2024 -25 సంవత్సరాల్లో పి.ఎం.జన్ మన్ పథకంలో 749 గృహాలు మంజూరు కాగా, 170 గృహాలు పూర్తయ్యాయన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలు గృహనిర్మాణ ప్రోత్సాహంగా ప్రభుత్వం ఇస్తున్నట్లు వెంకటరాజు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఏ.ఇ వెంకటరాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పంచాయతీ వార్డు మెంబర్లకు శిక్షణ



రాజవొమ్మంగి అక్టోబర్, 07, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం 19 పంచాయితీల ఉపసర్పంచులు, వార్డుమెంబర్లకు శిక్షణా కార్యక్రమం ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ట్రైనర్ ఆఫ్ ట్రెనీస్ కోటేశ్వరరావు, రాంబాబు, ఏ.ఓ దైవకృపా రత్నరాజులు సంయుక్తంగా వార్డు మెంబర్లకు గ్రామ పంచాయితీ విధులు, బాధ్యతలతో పాటు అన్ని అంశాలనూ వివరించారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, వీధిదీపాలు ఏర్పాటు, నిర్వహణ, గ్రామ పంచాయతీ తీర్మానంలో ఏ అంశాలు ఉండాలో, ఎన్ని రోజులకు సమావేశాలను నిర్వహించు కోవాలనే వాటిని విశదీకరించారు. వివాదాలకు పరిష్కరించడానికి సంభందించిన నిర్ణయాలు, రాజీలకు సంభందించిన అంశాలు, చేయాల్సిన ఖర్చుకు సంభందించిన నిర్ణయాలు, బడ్జెట్ తయారీ, పంచాయితీ పరిధిలో ప్రజలకు ఇవ్వాల్సిన అనుమతులుతో పంచాయితీ రాజ్ అధికారాలను టి.ఓ.టి లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి , ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు, ఏ. పి.ఓ సురేష్ కుమార్, టి.ఓ.టి లు, పంచాయితీ కార్యదర్సులు కోటేశ్వరరావు, రాంబాబు, ఏ. ఓ. దైవకృపారత్నరాజు పంచాయితీలకు చెందిన వార్డు మెంబర్లు పాల్గొన్నారు. మంగళవారం రెండో రోజు శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని ఉంటుందని ఎంపీడీఓ అన్నారు.

# దేవాలయాల్లో చోరీల నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్ఐ ఎల్.నరసింహమూర్తి

రాజవొమ్మంగి అక్టోబర్, 07, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల కేంద్రంలో గల ఆలయాల్లో చోరీలు నివారణకు సీసీ కెమెరాలను సంబంధిత ఆలయ కమిటివారు ఏర్పాటు చేసుకోవాలని రాజవొమ్మంగి ఎస్.ఐ ఎల్.నరసింహమూర్తి అన్నారు. గంజాయి, పశువులు అక్రమ రవాణాపై రాత్రి వేళల్లో ప్రత్యేక తనిఖీలను చేస్తున్నట్లు తెలిపారు. అక్రమ విద్యుత్‌తో వన్యప్రాణులను వేటాడుతున్నట్లు తెలిసిందన్నారు. తనిఖీలు చేస్తున్నామని చట్టపరంగా చర్యలు తీసుకొంటామని వెల్లడించారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు చెందినవారు సమస్యలను తెలుపవచ్చునని ఎస్.ఐ నరసింహమూర్తిఅన్నారు

# లబ్బర్తి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌గా మీనా

రాజవొమ్మంగి అక్టోబర్, 07, ప్రభాతవార్త

లబ్బర్తి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గా మీనా సోమవారం విధుల్లోకి చేరినట్లు ఎంపీడీఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. కాకినాడ జిల్లా పెదపూడి మండలం కైకలూరు నుండి బదిలీపై మీనా వచ్చారన్నారు. ఈ సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ లేరు.

# చంద్రబాబు హిందువులకు క్షమాపణ చెప్పాలి

## మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ డిమాండ్

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 07, ప్రభాతవార్త



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం పవిత్రతను దెబ్బ తీసేలా అసత్య ఆరోపణలు చేసిన సీఎం చం ద్రబాబు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులకు క్షమాపణ చెప్పాలని అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ డిమాండ్ చేశారు. విదేశాల్లో ఉన్న ఆయన సోమవారం ఫోన్లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. " సీఎం స్థాయిలో ఉన్న చంద్రబాబు లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందంటూ చేసిన వ్యాఖ్యలను సుప్రీంకోర్టు తప్పు పట్టిందన్నారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందటంటూ చెప్పడం చాలా దారుణమని ఆయన ధ్వజ మెత్తారు. చంద్రబాబు స్వార్థ, కుతంత్ర రాజకీయాలకు స్వామి వారే తగిన బుద్ధి చెబుతారని, కల్తీ నెయ్యి వ్యవహారంలో వాస్తవాలు త్వరలోనే బయటపడ తాయని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని ఇబ్బంది పెట్టాలని, మత వివాదాన్ని రేపి హిందువులను ఆయనకు దూరం చేయాలని చంద్రబాబు చూస్తు న్నారని విమర్శించారు. ఈ మొత్తం వ్యవహారంపై సుప్రీం కోర్టు జడ్జితో విచా రణ చేయాలని ఆయన కోరారు. కలి యుగ దైవంతో ఆటలు ఆడితే పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలలో డిపిఎన్ విద్యార్థుల ప్రతిభ



కశింకోట అక్టోబర్, 07, ప్రభాతవార్త

ఈ నెల 3వ తేది నుంచి 5వ తేది వరకు విజయవాడ రూరల్ మండలం "నున్న"జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో అశోక ఫంక్షన్ హాల్‌లో జరిగిన 68వ అంతర జిల్లాల రెజలింగ్ (కుస్తీ ) పోటీలలో కసింకోట డి. పి. ఎన్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఆచంట రవి తెలిపారు. అండర్ 17 బాలుర గ్రీకో –రోమన్ స్టైల్ లో కె. అఖిల్ 60కిలోల విభాగంలో రజిత పతకం, 51కిలోల విభాగంలోబి . రోహిత్ కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వి. ప్రభాకరావు తెలిపారు. ప్రతిభ చూపిన ఈ ఇద్దరి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఆర్.వి.అప్పారావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శ్రీమతి నక్కా నాగమణి, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## విద్యుత్ షాక్‌కు గురై మహిళ మృతి..



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై ఒక మహిళ మృతి చెందిన సంఘటన నక్కపల్లి పట్టణంలోని ఉప్మాకర రహదారిలో గల ఒక కిరాణా షాప్‌లో సోమవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. పట్నంలోని ఉప్మాక రహదారిలో నివాసం ఉంటున్న ఏ.లక్ష్మీనారాయణమ్మ(58), కిరాణా షాప్ నడుపుకుంటున్నారు. రోజు లాగానే షాప్ ఉదయం తెరిచిన వెంటనే బయటికి వెళ్లి తిరిగి వచ్చే సమయంలో గేటు ముట్టుకొనగా అప్పటికే తెగిపడి ఉన్న వైర్లు ఇనుప వస్త్రకు తగిలి ఉండడంతో అది గమనించని నారాయణమ్మ ఒక్కసారిగా పట్టుకోవడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందారు. సిఐ కే.కుమార్ స్వామికి మృతురాలు కుమారుడు శివ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తాసిల్దార్ నరసింహమూర్తిని సత్కరించిన 'కొప్పిశెట్టి'



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

నూతనంగా బాధ్యతలు చేపట్టిన నక్కపల్లి మండల తహసిల్దార్ ఆర్.నరసింహమూర్తిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మండలం టిడిపి నాయకులు మర్యాదపరంగా కలసి ఘనంగా సత్కరించారు. ముందుగా మండలానికి సంబంధించిన పలు విషయాలు ఆయనతో చర్చించారు. తాసిల్దార్ ను కలిసిన వారిలో అయినంపూడి అప్పలరాజు, పిక్కి శ్రీనివాసరావు, గంగరాజు, కోదండరావ్, ఎరుపల్లి శివాజీ ,దార్ల కృష్ణ ,ఎరుపల్లి అప్పలరాజు ,శంకర్రావు, వై. వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## పెన్సిల్ ముల్లుతో హెయిర్ క్రాఫ్స్..



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త


ఇండియన్ ఎయిర్ ఫోర్స్ డే సందర్భంగా సూక్ష్మ కళాకారుడు గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత మండలంలోని చిన్నదొడ్డిగల్లుకు చెందిన డాక్టర్ గెట్టం వెంకటేష్ పెన్సిల్ ముల్లుతో హెయిర్ క్రాఫ్స్ తయారు చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈ పెన్సిల్ ముళ్ళతో ఎయిర్ కాఫ్స్ తయారు చేయడానికి మూడు గంటలు పట్టిందని చార్కల్ పెన్సిల్ 18 (ఎం ఎం) పొడవు ,ఎనిమిది (ఎంఎం) వెడల్పుతో తయారు చేయడం జరిగిందని చెప్పారు. వెంకటేష్ తయారుచేసిన ఎయిర్ క్రాఫ్ట్ పలువుని ఆకర్షించింది.

## జిల్లా ప్రభుత్వ వైద్య,ఆరోగ్య ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా నరసింహారావు..



కశింకోట అక్టోబర్, 07, ప్రభాతవార్త

తెలుగునాడు జిల్లా ప్రభుత్వ వైద్య, ఆరోగ్య ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా కే.ఎస్.అర్.కె.జీ నరసింహారావు(శివ) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది జిల్లాలో ఉన్న వైద్య సిబ్బంది నరసింహారావును సోమవారం పలువురు అభినందించారు. నరసింహారావు తాళ్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా విశేషంగా సేవల అందించడమే కాకుండా, పలువురికి ఆదర్శంగా ఉంటున్న విషయం అందరికి తెలిసిందే. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ హెల్త్ ఉద్యోగులు సమస్యలను పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందించేలా కృషి చేసి, సంఘానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తానని చెప్పారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర నాయకత్వానికి ఆయన అభినందనలు తెలిపారు.




## శాకాంబరిగా అవతారం ఇచ్చిన దుర్గమ్మ

నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

పట్నంలోని చేనేత కాలనీలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులకు శాకంబరీగా అవతారం ఇచ్చి కనిపించారు. చుట్టుపక్కల భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దూసరపాములో ఉపాధిహామీ గ్రామసభ.. మూడు పంచాయతీల్లో గ్రామసభలు

రాజవొమ్మంగి అక్టోబర్, 07, ప్రభాతవార్త



సోమవారం దూసరపాము గ్రామపంచాయతీ కేంద్రంలో సర్పంచ్ చీడి శివ అధ్యక్షతన ఉపాధి హామీ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఏ. పి.ఓ సురేష్ కుమార్ మాట్లాడుతూ 2025 – 26 సం. లో ఉపాధిహామీ పనులు గుర్తింపుకు ఈ గ్రామసభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రెండో గ్రామసభ నాటికి అవసరమైన పనులపై అర్జీలను ఇస్తే వాటిని పంచాయితీ తీర్మానం చేసి ఉన్నత స్థాయి అధికారులకు పంపిస్తామన్నారు. ప్రతీ ఒక్కరూ 100 రోజులు ఉపాధి పని దినాలను పూర్తి చేసుకోవాలని అన్నారు. పోడు సాగు వారికి 150 పని దినాలు కల్పన జరుగుతున్నట్లు వెల్లడించారు. నూతన పనుల్లో చెరువులు, భూమి అభివృద్ధి, హార్టీకల్చర్,పంట కాలువలు, పుంతరోడ్లు ఇలా 78 రకాల పనులను ఉపాధి హామీ పథకంలో చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఎంపిటిసి నల్లా సత్యనారాయణ, ఏ.పి.ఓ సురేష్ కుమార్, మండల బిజెపి అధ్యక్షులు తాము సూరిబాబు, వార్డు మెంబర్లు మంతెన ముసలయ్య, మార్తి త్రిమూర్తులు, జె.ఇ,వై.రామశ్రీను, టి.ఏ రామలక్ష్మి, బిఎఫ్ తులసి తేజస్వని, ఫీల్డ్ అసిస్టెంట్ కె.వీర బాబు, సెక్రటరీ బాలురెడ్డి, సచివాలయం ఉద్యోగులు ప్రసన్న, సతీష్, ప్రసాద్, భరత్, శిరీష, ఉపాధిహామీ వేతనదారులు పాల్గొన్నారు. తంటికొండలో సర్పంచ్ అగూరి సుబ్బలక్ష్మి , కొండపల్లిలో సర్పంచ్ కె.జగన్నాధం ల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి.

## రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణం చేసిన బోడపాటి 'శివ దత్తు'



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు రాష్ట్ర కార్యాలయంలో చైర్మన్ తోట సుధీర్ తో పాటు డైరెక్టర్‌గా శివ దత్తు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా శివ దత్తు రాష్ట్ర పౌరు సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ సుధీర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇది ఎంతో భాగ్యంగా భావిస్తున్నానని ఇటువంటి అవకాశం కల్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పార్టీ నాయకత్వానికి శుభాకాంక్షలు తెలిపారు.

## జగన్‌పై అపనిందపోవాలని బెజవాడ కనకదుర్మ గుడికి బొడ్డు శివాజీ పాదయాత్ర

దేవీపట్నం,అక్టోబర్, 07, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం దేవిపట్నం మండలం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొడ్డు శివాజీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద తిరుపతి శ్రీవారి లడ్డు కల్తీ అయ్యిందని జగన్మోహన్ రెడ్డి మీద వేసిన అపనింద తొలగిపోవాలని కూటమి ప్రభుత్వం చేసిన లేనిపోని ఆరోపణలు తొలగిపోవాలని బెజవాడ కనక దుర్గమ్మ వారిని పాదయాత్రగా వస్తానని మొక్కుకున్నానని ఆయన అన్నారు ఈ యొక్క పాదయాత్రకి అల్లూరి సీతారామరాజు జిల్లా వైఎస్సార్ సీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కందుల బ్రహ్మజీరావు యువ నాయకులు దొరబాబు తదితరులు పాల్గొన్నారు

## భారీ ఎత్తున అమ్మవారి చీర, సారె...!



కొయ్యూరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త

దేవీ నవరాత్రుల సందర్భంగా ఐదవరోజు కొయ్యూరు శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారు చండిమాత అవతారంలో భక్తులు చూసి తరించిపోయారు. ఈ సందర్భంగా గ్రామంలో అమ్మవారికి భారీ ఎత్తున చీరసారే, పసుపుకుంకుమ, గాజులు భారీస్థాయిలో డప్పులు, మేళ తాళాలతో సమర్పించారు. ఈ కార్యక్రమం ఆలయ ధర్మకర్త ఎం వి.వి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, మేడిపోయిన చిన్న, సర్పంచ్ మాకాడ బాలరాజు,రాజు ప్రభుదాసు, రాజశేఖర్ నాగేశ్వరరావు, రాజేష్, గ్రామ మహిళలు, భవానీ భక్తులు గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివదత్తులను సత్కరించిన 'ఆకేటి'



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ తోపాటు డైరెక్టర్‌గా మంగళవారం ప్రమాణ స్వీకారం చేసిన బోడపాటి శివ దత్తును జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిసి రాజధానిలో సత్కరించారు. అనంతరం రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్‌ను ఆకేటి గోవిందరావు మర్యాదపూర్వకంగా కలిసి పాయకరావుపేట నియోజకవర్గం పెద్దపేట వేసినందుకు అభినందనలు తెలిపారు. ఆయనతోపాటు సత్కరించిన వారిలో జనసేన పార్టీ నాయకులు కురుందాసు అప్పలరాజు ,పాము గణేశ్వరరావు, ఎలమంచిలి చంద్రరావు ,పిక్కి స్వామి తదితరులు ఉన్నారు.

## కాగిత ఆలయంలో గోపూజ..



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కాగిత గ్రామంలో అమ్మవారి ఆలయం వద్ద భక్తులు అమ్మవారు దర్శించుకుని గోపూజ నిర్వహించారు గత వారం రోజుల నుంచి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహిస్తున్నారు.

## బీజేపీ సభ్యత్వ నమోదును త్వరితగతిన పూర్తి చేయాలి

### బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ - పాడేరులో బీజేపీలో చేరిన పీవీటిజి గిరిజనులు

పాడేరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో బీజేపీ సభ్యత్వాలు త్వరితగతిన పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు, పాడేరు, ఆరకు వేలి అసెంబ్లీ బీజేపీ మండల నాయకులు సమావేశం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ పాడేరు ముళ్లమెట్ట (పీవీటిజి) గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బీజేపీలో చేరిన (పీవీటిజి) గిరిజనులు సోమవారం పాడేరులో బీజేపీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర సభ్యత్వ సహ ప్రముఖ్, రవికుమార్ పెనుమాక, బీజేపీ పాడేరు సభ్యత్వ ప్రముఖ్ కుడుముల వెంకట రమణ మాస్టారు ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యాక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ బీజేపీ కండువాలు వేసి బీజేపీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్‌జీ మాట్లాడుతూ బీజేపీ ఆంధ్రప్రదేశ్‌లో బలోపేతం చేయడానికి ఈ నెల 15 తేదీ వరకు అన్ని పోలింగ్ బుతుల్లో కార్యకర్తలు బీజేపీ సభ్యత్వాలు చేయాలిని కోరారు, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉంది అని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు, రాష్ట్రంలో ప్రతీ గ్రామాల్లో గ్రామ పంచాయతీ నిధుల కేటాయింపు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నేరుగా నిధులు ఇస్తుందని తెలిపారు రాబోయే రోజుల్లో సంస్థ గత ఎన్నికల్లో పోటీ చెయ్యాలంటే ప్రతీబూత్‌లో సభ్యత్వం చేయాలని కోరారు, కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాంగి రాజరావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు (ట్రైకార్ డైరెక్టర్), రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు మఠం శాంతకుమారి,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ,డా, రాఘవేంద్రరావు, పాడేరు మండల బీజేపీ సభ్యత్వ ప్రముఖ్ లకే అబ్బాయి దొర (రిటైర్డ్ ఆర్మీ ఇంజనీర్) బీజేపీ ఓబీసీ అధ్యక్షుడు కాకరపల్లి సుబ్రహ్మణ్యం, బీజేపీ మైనారిటీ మోర్చా అల్లూరి జిల్లా సభ్యత్వ ప్రముఖ్ కదుల్ల శ్రీనివాసరావు, బీజేపీ పాడేరు అసెంబ్లీ కో కన్వీనర్ జైతే ప్రభాకర్, బీజేపీ అల్లూరి జిల్లా సభ్యత్వ ప్రముఖ్ సెరభ వేమనబాబు,బీజేపీ మైనారిటీ మోర్ఛా జిల్లా ఉపాధ్యక్షుడు గొర్లె సోమేశ్వరవు, తదితరులు ముళ్ల మెట్ట యువకులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉద్దండపురంలో గ్రామసభ..



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

గ్రామాలకు సంబంధించిన పలు విషయాలపైన సోమవారం గ్రామపంచాయతీ నిర్వహించిన గ్రామసభలో పలు ప్రణాళికలను సిద్ధం చేశారు. పంట నష్టపరిహారం మీద రైతులు వ్యవసాయశాఖ అధికారి రాకేష్ కూటమి నాయకుడు నిలదీశారు. గ్రామ సభలో స్థానిక హైస్కూల్‌కు 5 ఎకరాల భూమి సర్వేచేసిన కాంపౌండు వాళ్ళు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ భాస్కర్‌ను కోరారు. డ్వాక్రా మహిళలకి గ్రామీణ బ్యాంకుపాయింట్ అందుబాటులో లేదని టీడీపీ అధ్యక్షులు తుమ్మల వెంటరమణ, మాజీ ఉపసర్పంచ్ బొల్లం రమణ ,జనసేన మండల ప్రధాన కార్యదర్శి తుమ్ముల శ్యాంకిశోర్, హైస్కూల్ సభ్యులు బొడ్డ రాజు. వంగళపూడి రమణ. టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్ కొంతం రమణ . పేకెటి రామ్.కుర్ర బాబ్జి.ఐ టీడీపీ ఇంచార్జ్ పొడగట్ల వీరబాబు.కొంతం వీరబాబు, బిజెపి కో– సోషల్ మీడియా కన్వీనర్ సీతల స్వామి, జనసేన అధ్యక్షులు అమలకంటి హరికృష్ణ ,హైస్కూల్ చైర్మన్ వెలగ శ్రీను, జనసేన కార్యదర్శి గణశాల శివ కోరారు.

## గ్రామాభివృద్ధి ప్రణాళికపై గ్రామసభ..



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

గ్రామాభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్ కిల్లాడ కృష్ణ ఆధ్వర్యంలో కార్యదర్శి నరసింగరావు, గ్రామసభను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ కొండ్రకాసులు, కో– ఆప్షన్ మండల సభ్యులు లొడగల చంద్రరావు, ఎంఈఓ లు నరేష్ వేమగిరి నూకరాజు, ఇన్‌ఛార్జి పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, గింజల లక్ష్మణరావు, శ్రీనివాసరావులు ఉన్నారు.

## ఐటిడిఏ ప్రత్యేక గ్రీవెన్సుకు 70 అర్జీలు



పాడేరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో నిర్వహించని ప్రత్యేక గ్రీవెన్సుకు 70 ఫిర్యాదులు అందాయి. గిరిజన సంక్షేమ (విద్య) విభాగంలో ఉద్యోగుల అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సోమవారం వివిద మండలాల నుండి వచ్చిన ఉద్యోగుల నుండి వినతులు స్వీకరించారు. గిరిజన సంక్షేమ ఉద్యోగుల పదోన్నతులు, ఇంక్రిమెంట్లు, పెండింగ్ జీతాలు, సర్వీసు రెగ్యులరైజేషన్ ,డిప్యూటేషన్లు, బదిలీలపై ఎక్కవగా ఫిర్యాదులు సమర్పించారు. ఈ సందర్భంగా ఐటిడి ఏ పి. ఓ మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శుక్రవారం ప్రత్యేక గ్రీవెన్సు నిర్వహించి గిరిజన సంక్షేమ (విద్య) ఉద్యోగుల సమస్యలను తమ పరిధిలో ఉన్న మేరకు పరిష్కరిస్తా నన్నారు. అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇన్చార్జి ఉప సంచాలకులు ఎల్.రజని, సహాయ గిరిజన సంక్షేమాధికారులు క్రాంతి కుమార్, వెంకట రమణ, మల్లిఖార్జున రావు, పలువురు ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డిఎల్‌పురం గ్రామంలో కేంద్ర బృందం పర్యటన



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన డియల్ పురం లో కేంద్ర పరిశీలన బృందం సోమవారం పర్యటించారు. ఎండిఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఈవోపిఆర్డి మజ్జి శ్రీనివాసరావు సారధ్యంలో గ్రామానికి వచ్చిన కేంద్ర కేంద్ర బ ృందం హైస్కూలు అంగన్వాడీ కేంద్రం తదితర పరిసరాలను పరిశీలించారు. అక్కడున్న విద్యార్థులు ప్రజలతో మాట్లాడారు అనంతరం సర్పంచ్ కిల్లాడ కృష్ణ, కార్యదర్సి నర్సింగరావులతో మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాల్లో ఏ విధమైన పరివేక్షణ ఉన్నదనేది పరిశీలించారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేస్తామని పరిశీలనకు వచ్చిన బ ృందం తెలిపారు.

## టీఎస్ఆర్ కల్యాణ మండపంలో అమ్మవారి పూజలు



నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

మండలకేంద్రమైన నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున జరుగుతున్న అమ్మవారి పూజా కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఆరో రోజు దీక్షలో భవాని భక్తులకు ఏర్పాటుచేసిన బిక్ష (అన్న ప్రసాదం) కార్యక్రమం ఆరో రోజుకు చేరుకుంది.

## బత్తుల.. పీలా.. సత్కరించిన" మీగడ"

నక్కపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త



రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్‌గా బత్తుల తాతయ్య బాబు నాయుడు, ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణలను టిడిపి నక్కపల్లి మండల పార్టీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

## ఆదివాసీ మహిళను కులంపేరుతో దూషించిన విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి - పొద్దు బాలదేవ్

అరకులోయ, అక్టోబర్, 07 ప్రభాతవార్త




అల్లూరి జిల్లా పాడేరు విద్యాశాఖ కార్యాలయంలో ఆదివాసీ మహిళ మొస్య సుజాతను కులంపేరుతో దూషించి ఆగ్రహావేశాలతో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎడి , జూనియర్ అసిస్టెంట్లను అరెస్టు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, జిల్లా ఉపాధ్యక్షులు గతుం బుజ్జిబాబు, గురుమూర్తి, నానిబాబు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల కోడ్ కారణంగా సస్పెన్షన్ కు గురైన ఉపాధ్యాయుడు తెలగంజి దేవదాస్ విషయమై జిల్లా కలెక్టర్, డిఇఒ సస్పెన్షన్ ఎత్తివేత ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ, జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆదివాసీ మహిళా మొస్య సుజాత ప్రశ్నించినట్లు తెలిపారు. దీనికి స్పందించిన జిల్లా విద్యాశాఖ ఏడి వినయ్‌మోహన్, జూనియర్ అసిస్టెంట్లు వినీల్ వీరబాబు ఆగ్రహావేశాలతో ఆదివాసీ మహిళ మొస్య సుజాతకు కులం పేరుతో దూషించి అసభ్యకరమైన పద జాలంతో కార్యాలయం నుండి బయటకు నెట్టేశారని, ఈ సంఘటనపై మొస్య సుజాత పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారన్నారు. ప్రాథమిక విచారణ చేసి జిల్లా విద్యాశాఖ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, తక్షమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివాసీ మహిళ పై ఇటువంటి సంఘటనలు జరగడం తీవ్ర అన్యాయమని, భవిష్యత్లో ఇటువంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది.

## ఘనంగా అమ్మవారి సారె ఊరేగింపు



అనకాపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు భాగంగా సోమవారం పెద్దసంఖ్యలో మహిళలు అమ్మవారి సారె ఊరేగింపు నిర్వహించారు. అర్చకులు అంపోలు గోపాల కృష్ణశర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి సారి ఊరేగింపు అనంతరం అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## ఫీడర్ అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి...

### జిల్లా మేనేజర్ శ్రీనివాస్ నాయక్

రాజవొమ్మంగి అక్టోబర్, 07, ప్రభాతవార్త



ప్రజలు ఫీడర్ అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఫీడర్ అంబులెన్స్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. సోమవారం రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి, దోనెలపాలెం, అమ్మిరేకుల, కింద్ర గ్రామాలలో ఉన్న ఫీడర్ అంబులెన్స్‌ల పనితీరును ఆయన పరిశీలించారు. అనంతరం సిబ్బంది ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈసందరరేగా ఫీడర్ అంబులెన్స్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఫీడర్ అంబులెన్స్‌లు నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నాయని, 108 వెళ్లలేని గ్రామాలకు సైతం ఫీడర్ అంబులెన్స్‌లు వెళ్లి గిరిజన ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఫీడర్ అంబులెన్స్ ఇ.యం.టి లు మల్లయ్య, కుమారస్వామి, విజయ్, కామేష్ , రాజబాబు, లోవరాజు, శ్రీను, వర్మ, పాల్గొన్నారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు



అనకాపల్లి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

అనకాపల్లి గవరపాలెం శతకం పట్టులో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి మహోత్సవంలో భాగంగ సోమవారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మెన్ కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ రాజు, రాణి వేషధారణలో కొట్టగుల్లి సింహాచలం నాయుడు దంపతులు

పాడేరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త



రాజస్థాన్‌లో జరిగిన అంత్జాతీయ శాంతి సదస్సుకు పాడేరు ఆధ్యాత్మిక సేవాసంఘం ప్రతినిధులు హాజరయ్యారు. ఈ పర్యటనలో భాగంగా రాజస్థాన్ రాజులు నాటి వేషదారణపై సభ్యులు ఆకర్షితులయ్యారు. రాజస్థాన్ రాష్ట్రంలో అక్కడ రాజు, రాణీ వేషధారణలో దుస్తులు ధరించి రాజస్థాన్ సంప్రదాయాలు, సాంస్కృతికి గౌరవిస్తూ ఫోటో దిగిన సందడి చేసారు.రాజస్థాన్ రాజు, రాణీ వేషధారణలో దుస్తులు ధరించి అందరినీ పాడేరు శ్రీ ఉమానీలకంటేశ్వర ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు, పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ సిహెచ్ రమాదేవి దంపతులు. సభ్యులు సందడి చేసారు.

## ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ కోశాధికారి శ్రీనాథ శ్రీను పుట్టినరోజు వేడుకలు

పాడేరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ట్రెడిషనల్ కోశాధికారి శ్రీనాథ శ్రీను పుట్టినరోజు సందర్భంగా కనకదుర్గ గుడిలో అమ్మవారికి చీర ఇవ్వడం, శివాలయంలో ఉన్న రాజరాజేశ్వరి అమ్మవారికి చీర, మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో స్టీల్ ప్లేట్స్ ఇవ్వడం అలాగే కేజే పురం సంతోషిమాత ఆలయంలో భక్తులకు భోజనం పెట్టారు. శ్రీనాదు శ్రీను పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్ ఇండియా బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ పోటీలో నేషనల్‌కి అర్హత సాధించిన మచ్చా చరణ్, సిహెచ్ రితికా

నర్సీపట్నం అక్టోబర్, 07 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి మహిళ, పురుషుల షటిల్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. అల్ ఇండియా సబ్(U-15, U-17) జూనియర్ నేషనల్ ర్యాంకింగ్ విజయవాడలో జరుగుతున్నా బ్యాడమెంటేన్ పోటీలలో నర్సీపట్నం నుంచి మొట్టమొదటిగా మచ్చా చరణ్ సింగిల్స్ విభాగంలో 5 రౌండ్స్ గెలిచి నేషనల్‌కి క్వాలిఫై అయ్యాడు అలాగే మిక్స్ డుబుల్ (భాగస్వామి సిహెచ్ రితికా గోవాతో) విభాగంలో ఇదివరకు గోవా హైద్రాబాద్ పూణే లలో క్వాలిఫై అవడం వల్లన్న ఇప్పుడు డైరెక్ట్ మెయిన్ డ్రా ఆడుతున్నాడు.వీరు ఇరు వురు విశాఖపట్నం ఎం.వి.పి ఎస్3 స్పోర్ట్స్ అరిన గల కిరణ్ అకౌడమీ నందు కిరణ్ గారి ఆధ్వర్యంలో ప్రాక్టీస్ చేసున్నారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. నిత్య సాధనతో ప్రతి క్రీడాకారుడు అనుకున్న లక్ష్యాన్ని చేధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు,అసోసియేషన్ ప్రతినిధులు, ఆటగాళ్ల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహాచండి అవతారంలో అమ్మవారికి పూజలు

రాజవొమ్మంగి అక్టోబర్, 07, ప్రభాతవార్త



దేవీశరన్నవ రాత్రులులో భాగంగా ఆదివారం వట్టిగడ్డ గ్రామంలో అమ్మవారిని భారీ ఎత్తున భక్తులు దర్శించుకొని పూజలను చేశారు. జడ్డంగిలో మహా చండి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శినమివ్వగా, భక్తులు పూజలను చేశారు. మండలంలో శరభవరం, కిర్రాబు, లబ్బర్తి, రాజవొమ్మంగి, దూసరపాము, గింజర్తి, వట్టిగడ్డ, జడ్డంగి, చెరుకుంపాలెం, వైకుంఠపురం, అమినాబాద్ కాలనీ, చికిలింత, కరుదేవపాలెం, పెదగర్రంగి పలుగ్రామాల్లో దసరా పూజలను చేస్తున్నారు.

## హమ్మయ్య... ఎట్టకేలకు పునః ప్రారంభమైన రోడ్డు పనులు

### బూదరాళ్ల పంచాయతీ పరిధి గిరిజనుల హర్షం



కొయ్యూరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త

గత కొంతకాలంగా నిలిచిపోయిన మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ గరిమండ- కన్నవరం రోడ్డు పనులు ఎట్టకేలకు సోమవారం పునః ప్రారంభం అవడంతో పంచాయతీ పరిధి పలు గ్రామాల గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలోని గరిమండ నుండి వంతమర్రి మీదుగా కన్నవరం వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించి సుమారు రెండు సంవత్సరాల క్రితం పరులు ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే అనివార్య కారణాలతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశారు. ఈ రోడ్డు పనులు పునఃప్రారంభించాలని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సాగిన సంజీవ్, వంతమర్రి వైసిపి నేత, ఎంపీటీసీ వంతల కుమారి సోదరుడు నారాయణ పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నపాలు చేసుకున్నారు. ఈ రోడ్డు పనులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో ఈ గ్రామాల గిరిజనులు రాకపోకలు సాగించడానికి ఎన్నో అవస్థలు పడేవారు. అయితే ఎట్టకేలకు సోమవారం పనులు ప్రారంభం అవడం గిరిజనులకు సంతోషాన్ని కలిగిస్తోంది.

## నారాయణరాజుపేట గ్రామంలో కేంద్ర కమిటీ పర్యటన-పథకాలపై సమీక్ష

మాకవరపాలెం అక్టోబర్, 07, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జాతీయ స్థాయిలో జరుగుతున్న ప్రతి అభివృద్ధి పథకంపై ప్రజలకు అవగాహన కలిగించే బాధ్యత అధికారులు తీసుకోవాలని కేంద్ర గ్రామీణ మానిటరింగ్ బృంద సభ్యులు అనిల్ గైక్వాడ్, అనిల్ నింబోర్ కర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మాకవరపాలెం మండలం నారాయణ రాజుపేట గ్రామంలో కేంద్ర కమిటీ సభ్యులు పర్యటించారు. సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఉపాధి పథకం పనితీరు కూలీలకు అందుతున్న వేతన వివరాలు, పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ల భట్వాడా పద్ధతి పరిశీలించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల పంది దినాలు అందుతున్న వేతనాలపై కమిటీ సభ్యులు తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అమలు జరుగుతున్న పథకాలు లబ్ధిదారులకు ఏ మేరకు ప్రయోజనం పొందుతున్నారో బృంద సభ్యులు ఆరా తీశారు. స్వయం సహాయక సంఘాల పనితీరుపై సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బ్యాంకులో రుణాలు తీసుకునే పద్ధతి చెల్లించే విధానం ఒక్క మహిళా సభ్యురాలు ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణ రాజపేట సర్పంచ్ పీలా వరలక్ష్మి గ్రామంలోని సమస్యలను కేంద్ర కమిటీ సభ్యులకు వివరించారు. మాజీ సర్పంచ్ దుబసి వెంకటగిరి మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పంచాయతీల మౌలిక సదుపాయాలు అభివృద్ధికి పదిశాతం పంచాయతీ నిధులు కలుపుకొని 90% నిధులు ప్రభుత్వం మంజూరు చేసేదన్నారు. ప్రస్తుతం 25% పంచాయతీ నిధులు చెల్లించాలంటూ నిబంధన వచ్చిందన్నారు. కమిటీ సభ్యులు పరిశీలించి గతంలో వలె 10 శాతం పంచాయతీ వాటాగా పనులకు నిధులు మంజూరయ్యేలా సభ్యులు నివేదిక పంపించాలని వెంకటగిరి కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో సీత మహాలక్ష్మి గ్రామ పెద్దలు పీల సూరిబాబు ఎన్ఆర్ఈజీఎస్ ఏ పీ ఓ వరలక్ష్మి తెలుగు ఏపీఎం మంగ, చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో అప్పులు చేసి మోసపోవద్దు : సి.ఐ సన్యాసినాయుడు




రాజవొమ్మంగి అక్టోబర్, 07, ప్రభాతవార్త

ఆన్ లైన్‌లో అప్పులు చేసి మోసపోవద్దని రాజవొమ్మంగి సి.ఐ సన్యాసినాయుడు గిరిజనులకు అవగాహన కల్పించారు. సోమవారం మారేడుబాక. పంచాయితీ ఉర్లాకులపాడు గ్రామంలో జడ్డంగి ఎస్ఐ చిన్నబాబు ఆధ్వర్యంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ బ్యాంకులు, మహిళా సంఘాలు ద్వారా అనేక విధాలుగా రుణ సౌకర్యం ఉందని అన్నారు. ఆన్‌లైన్ అప్పులు వల్ల ఇబ్బందులు పడుతుంటే తమ దృష్టికి తేవాలన్నారు. యువత గంజాయి, సారా, మత్తు పదార్థాలు జోలికి పోరాదని సూచించారు. గంజాయి సాగు చేయడం, రవాణా, అమ్మడం కూడా నేరమని వివరించారు. ఈకార్యక్రమంలో జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటన

### బ్యాంక్ ఖాతాల వరద బాధితులకు జమ అయిన డబ్బులు

పాడేరు, అక్టోబర్, 07, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో సెప్టెంబర్ / అక్టోబర్-2024లలో వరద మరియు భారీ వర్షాలు కారణంగా మండలాల్లో దెబ్బతిన్న ఇల్లు, నీటలో మునిగిన ఇల్లు, జీవనోపాది దెబ్బతిన్న కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం ప్రకటించిందని అల్లూరి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్‌కుమార్ వెల్లడించారు. ప్రభుత్వం జిఓ ఎం.ఎస్. నంబర్ -5 తేదీ 14ను సవరణ చేస్తూ జిఓ 13ను 23 అక్టోబర్ , జీవనోపాధి కోల్పోయినవారికి పది వేల రూపాయలు చొప్పున మంజూరు చేశామన్నారు. అలాగే జీవనోపాధి దెబ్బతిన్న కుటుంబాలకు రూ.4,800, (కుటుంబంలో ఇద్దరకు, రోజుకు ఆరు వందల రూపాయలు చొప్పున ఎనిమిది రోజులకు చొప్పున నష్ట పరిహారం మంజూరు చేసిందన్నారు. జిల్లా మొత్తంగా మండలాల వారీగా నష్టపోయిన లబ్దిదారులను 19,892గా గుర్తించామన్నారు. జారి చేసిన మండలాల్లో దెబ్బతిన్న ఇల్లు, నీటలో మునిగిన ఇల్లు, జీవనోపాది దెబ్బతిన్న కుటుంబాల జాబితా సంబంధిత సచివాలయంలో ప్రకటించారు. ఈ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాల్సిందిగా కలెక్టర్ స్పష్టం చేసారు. మొత్తం లబ్ది దార్లు 20,226 కు గాను 15,642 మందికి ప్రభుత్వం వారికి నేరుగా బ్యాంకు ఖాతాలో నగదు జమ చేస్తామని చెప్పారు. వరద భాదితులు, లబ్ది దారులు తమ బ్యాంకు ఎకౌంటులలో నగదు జమ అయ్యింది లేనిది పరిశీలించుకోవాలని కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

## వైద్యుల నిర్లక్ష్యం - తల్లిదండ్రుల పాలిట శాపం

### సకాలంలో వైద్యమందక చిన్నారి మృతి

### వైద్యుల నిర్లక్ష్యమే చిన్నారి మరణానికి కారణమంటూ బంధువులు ఆరోపణ



గూడెం కొత్తవీధి, అక్టోబర్, 07, ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్యాధికారుల నిర్లక్ష్యం తల్లితండ్రులకు శాపంగా మారింది. సీలేరు ప్రభుత్వాసుపత్రిలో సకాలంలో వైద్యమందక ఓ చిన్నారి మృతి చెందింది. అందుకు సంబంధించిన వివరాలను బంధువులు తెలిపారు. గూడెంకొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ వలసగెడ్డ కాలనీకు చెందిన సొమర దంపతులకు జన్మించిన రెండునెలలు చిన్నారి అనారోగ్యం భారినపడడంతో వైద్యం కోసం సీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యం చేయాల్సిన వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. చిన్నపిల్లల వైద్యులు తమ ఆసుపత్రిలో లేరని వైద్యం చేయలేమని చెప్పడంతో అవగాహన లేని తల్లితండ్రులు ఏమి చేయాలో తోచక ఇంటికి తీసుకువెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి పదకొండు గంటలు సమయంలో మరలా చిన్నారి అస్వస్థతకు గురవ్వడంతో మళ్లీ సీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిన్నారి పరిస్థితి విషమించడంతో అంబులెన్స్ సహాయంతో చింతూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చిన్నారి ప్రాణాలు విడిచింది.సీలేరు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది నిర్లక్ష్యం తమకు శాపంగా మారిందని సకాలంలో వైద్యం అందించి ఉంటే తమ చిన్నారి బ్రతికుండేదని తండ్రి సొన్ను వైద్యులపై ఆరోపించారు.దీనిపై సీలేరు ప్రభుత్వాసుపత్రి విద్యాధికారికి వివరణ కోరగా ఆదివారం మాకు సెలవుదినం కావడంతో ఆన్‌కాల్‌లో వైద్యసేవలందించామని, వైద్యసిబ్బంది నిర్లక్ష్యమేమి లేదన్నారు.గిరిజన ప్రాంతాలలో చిన్నారుల మరణం అధికమవుతున్నాయని పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించి అన్నివేళలా అందుబాటులో ఉండేలాగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతీయులు కోరారు.

## నర్సీపట్నంలో ఇసుకను ప్రజలను అందకుండా చేసింది మీరే

### టీడీపీ మున్సిపల్ కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు

నర్సీపట్నం అక్టోబర్, 07 ప్రభాతవార్త



నర్సీపట్నంలో ఇసుకను ప్రజలకు అందకుండా చేసింది మాజీ ఎమ్మెల్యే గణేష్ అని నర్సీపట్నం మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ ధనిమిరెడ్డి మధు ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సీపట్నం గబ్బాడ ఇసుకలో ఐదు కోట్ల కుంభకోణం జరగబోతుందని ప్రెస్ మీట్ పెట్టి చెప్పింది. నువ్వే కాదా అని ప్రశ్నించారు. . ఐదు కోట్ల కుంభకోణం ఏంటని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఈ ఇసుకపై విచారణ జరపాలని ఆదేశించారన్నారు. ఆ విచారణలో విస్తీర్ణంగా నిజాలు బయటపడ్డాయన్నారు. రాజమండ్రి ఇసుక రేవులో గాయత్రి 10 ఇసుక పాయింట్ వద్ద నుండి దొంగతనంగా మీ ప్రభుత్వంలో ఇసుకను తీసుకువచ్చి ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. నర్సీపట్నం స్టాక్ చేసిన ఇసుకపై మైన్స్ వారు దర్యాప్తు చేసి దీనిపై ప్రతిమ ఇన్రా సంస్థకు 18.7 కోట్ల జరిమానా విధించారన్నారు. ఈ కుంభకోణంలో నువ్వు కాంట్రాక్టర్ కలిసి ప్రజలను ప్రభుత్వాన్ని మోసం చేశారన్నారు. దొంగతనం జరిగింది కాబట్టే అన్ని కోట్లు జరిమానా విధించారన్నారు. ఇది ప్రజలకు తెలియాల్సిన విషయమన్నారు. మీ తప్పును కప్పిపుచ్చుకోవడానికి 21న శాంతియుత ర్యాలీ, ధర్నా అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ఆర్డీవో త్వరలోనే ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారన్నార. అయినా 21న శాంతియుత ర్యాలీ ఎందుకు అని ప్రశ్నించారు. ఇసుక నా వల్లే వచ్చిందని చెప్పుకోవడానికి నాటకాలు అడుతున్నారని దుయ్యబట్టారు. నువ్వు ధర్నా చేసినా, చేయకపోయినా స్పీకర్ అయ్యన్నపాత్రుడు త్వరలోనే ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తెచ్చే ఏర్పాట్లు పూర్తి చేశారని చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు రుత్తల కృష్ణ, పైల గోవిందు, లాలం మురళి, కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్,రవివర్మ, మార్కెట్ రాజ పాల్గొన్నారు

## జనసేనలో చేరిన కుంజం సత్యనారాయణమ్మ

### మంత్రి కందుల దుర్గేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం...



ఎటపాక,అక్టోబర్, 07, ప్రభాతవార్త

సంఘ సేవకురాలు కుంజాం వీర వెంకట సత్యనారాయణమ్మ ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరం లోని టూరిజం ,సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పార్టీ కదువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధరరేగా సత్యనారాయణమ్మ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన మండల అధ్యక్షులు గంగాధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ సిద్దాంతాలు,ఆశయాలకు కట్టుబడి పార్టీ అభివ ృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కష్టపడతానని అన్నారు.

## అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధికి తోడ్పడుతుంది...

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్...



ఎలమంచిలి, అక్టోబర్, 07, ప్రభాతవార్త



జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి లోని నాయకులందరూ కలిసికట్టుగా ఉండాలని రానున్న రోజుల్లో ఎలమంచిలి మున్సిపాలిటీ ఎంతో అభివ ృద్ధి చేయాలని ఈ అభివృద్ధి చేయాలంటే అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి సాధ్యమని తెలిపారు . ఎలమంచిలి పట్టణంలో ప్రధానంగా యానాద్రి కాలువ ఎన్నో సంవత్సరాలుగా ఎవరూ పట్టించుకోలేదని ఇప్పుడు యానాద్రి కాలువ అభివృద్ధికి , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని త్వరలోనే ఇది ప్రారంభమవుతుందని ,రోడ్లు, 50 పడకల ఆసుపత్రి కూడా త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఇవన్నీ జరగాలంటే కూటమి లోని నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండాలని అభివ ృద్ధి చేసిన తర్వాత మీకే పేరు వస్తుందని మీ హయాంలోనే అభివ ృద్ధి జరిగిందంటూ ప్రజలు మీ పట్ల ఆదరాభిమానాలు పెరుగుతాయని అన్నారు కూటమి నాయకులు కార్యకర్తలు గాని ఒకరినొకరు విమర్శించుకోకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మజ్జి రామక ృష?, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీను, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు నానాజీ, కొటారు సాంబ మున్సిపాలిటీ పరిధిలో గల కూటమి నాయకులు పాల్గొన్నారు

## కనుల పండువగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఆనందపురం, అక్టోబర్, 07, ప్రభాతవార్త



మండలంలోని భీమిలి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న సత్య కళ్యాణ్ గృహ సముదాయంలో ఎస్ కే భక్తి గ్రూప్ ఆధ్వర్యంలో దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ఎస్ కే భక్తి గ్రూప్ మహిళా సభ్యులు స్వయంగా తాము తయారు చేసిన అన్న ప్రసాదాలను భక్తులకు వితరణ చేస్తున్నారు.అలాగే రాత్రి పూట పిల్లలకు, మహిళలకు, వయో వ ృద్ధులకు వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో గృహ సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది.



## క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

ఆరిలోవ, అక్టోబర్ 7, ప్రభాతవార్త

స్థానిక 12వ వార్డు పరిధిలోగల సిద్ధార్థ బీసీ కాలనీ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మితో పాటు శ్రీనివాస కార్‌కేర్ అధినేత బోని శ్రీనివాసరావు, గురు భవాని అభిరామ్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం క్రికెట్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు వాళ్ళు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారికి ఆధ్యాత్మిక కార్యక్రమంలో తమని భాగస్వామ్యం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి మరిన్ని మంచి కార్యక్రమాలకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘు, సత్యనారాయణ, హరీష్, మురళి, శ్రీనివాస్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

## విమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు

**స్ట్రోక్ యూనిట్ ద్వారా ఉచితంగా రూ.55వేలు ఇంజక్షన్ -మూడు నెలల్లో ఉచితంగా 1016 ఎండోస్కోపీలు -రాష్ట్రంలో ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీ శస్త్ర చికిత్సలు చేస్తున్న తొలి ప్రభుత్వ ఆసుపత్రి -విమ్స్ డైరెక్టర్ డా.కె.రాంబాబు**

ఆరిలోవ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ఆరిలోవ ప్రాంతానికి చెందిన జగన్నాధ రావు(70) బ్రెయిన్ స్ట్రోక్ గురికావడంతో ఒక్కసారిగా పక్షవాతంతో కుప్పకూలి పోయాడు. నిరుపేద కుటుంబానికి చెందినటువంటి జగన్నాధ రావును నేరుగా విమ్స్ ఆసుపత్రికి కుటుంబసభ్యులు తీసుకొని వచ్చారు. న్యూరో మెడిసిన్ వైద్యులు ఆ రోగిని పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ స్ట్రోక్‌కు గురైనట్లు గుర్తించారు. దీనితో ఆయన కోలుకోవడానికి 55 వేల రూపాయలు విలువ చేసిన ఇంజక్షన్ అందించి ఆరోగ్యం కుదుటపడేలా చేశారు. దీంతో వారం రోజుల్లోనే పూర్తిగా కోల్కొని డిశ్చార్జ్ అయ్యారు. ఇలా అనేక అత్యాధునిక వైద్య సేవలకు విమ్స్ ఆసుపత్రి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుంది.

### సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీలో అత్యాధునిక సేవలు ..

సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో క్లిష్టమైన సర్జరీలను అనగా లాప్రోస్కోపీ ద్వారా లివర్ అండ్ బిలియారీ ట్రాక్ట సర్జరీలు, స్ప్లీనోరీనల్ షంట్, లాప్ స్ప్లీనెక్టమి, గాస్ట్రెక్టమి ఏసోఫేజెక్టమి, డిస్టల్ పాంక్రీయటెక్టమి, లాప్ కొలొరెక్టల్ ఆపరేషన్.. డయాఫ్రగ్మటిక్ హెర్నియాస్ వంటి శస్త్ర చికిత్సతలను చేయటం జరుగుతుందన్నారు. ఈ వైద్య సేవలను ఉత్తరాంధ్ర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాండ్ అంబాసిడర్‌గా సచిన్ టెండూల్కర్

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా క్రికెట్ లెజెండ్ సచిన్ టెండ్యూలర్‌ను బ్యాంకు సంతకం చేసినట్లు ప్రకటించింది. సచిన్ టెండూల్కర్ బ్యాంక్ ఆఫ్ బరోడా మధ్యవ్యూహాత్మక భాగస్వామ్యం శ్రేష్టత నమ్మకం వంటి ప్రధాన విలువల లోతైన అమరికపై నిర్మించబడింది. బ్యాంక్ ఆప్ బరోడాతో భాగస్వామ్యం అనుకూల సమయంలో వస్తుంది. ఇది సచిన్ బ్రాండ్ ప్రభను పెంచుతూ వేగవంతమైన వృద్ధి పథన్ని అనుసరిస్తున్నందున దాని పరివర్తన ప్రయాణం తదుపరి దశను స్క్రిప్ట్ చేయడానికి సిద్ధంగా ఉంది. ప్లే ది మాస్టర్ స్ట్రోక్ పేరుతో సచిన్ తన మొదటి ప్రచారాన్ని ప్రారంభించింది. లక్షలాది మంది విశ్వసించే శతాబ్దానికి పైగా వారసత్వంతో మద్దతునిచ్చే బ్యాంక్‌ను ఎంచుకోవడం ద్వారా ఆర్థిక ఆకాంక్షలను సాకారం చేసుకోవడానికి మాస్టర్‌స్ట్రోక్ ఆడటానికి పెద్ద స్కోర్ చేయడానికి ప్రజలను ప్రోత్సహిస్తుంది.

## అల్లుడు తిడతాడని అత్త హైడ్రామా

**18 రోజుల శిశువును కుక్క ఎత్తుకుపోయిదంటూ పుకారు -పోలీసులకు చెమటలు పట్టించిన హైడ్రామా -సురక్షితంగా శిశువును తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు**

ఆరిలోవ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ఓ ఫోన్ కాల్ జీవితాన్నే మార్చేస్తాది.. అది సినిమా డైలాగ్. కాని ఓ ఫోన్ కాల్ ఆరిలోవ పోలీసులకు చెమటలు పట్టించిది. కంటి మీద నిద్రలేకుండా అర్ధరాత్రి అంతా పోదల్లో, చెరువులో, రామకృష్ణాపురం గ్రామ వీదుల్లో ఆరిలోవ పోలీసులకు పరుగుపెట్టించింది. చివరకు విషయం తెలుసుకొని శిశువును ఎంతో చాకచక్యంతో తల్లిదండ్రులకు అప్పగించి ఆరిలోవ పోలీసులు శభాష్ అనిపించుకున్నారు. ఈ మేరకు సోమవారం ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో విలేఖర్లు సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ జి. గోవిందరావు తెలిపిన వివరాలు... స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురంలో 18 రోజుల శిశువు ను కుక్క ఎత్తికెళ్ళిపోయినట్లు ఫోన్ కాల్ రావడంతో పోలీసులు హుటహుటిన గాలింపు చర్యలు చేపట్టారు. నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డిసిపి పర్యవేక్షణలో ద్వారకా సబ్‌డివిజన్ ఏసిపి ఎస్. రాంబాబు, ఆరిలోవ సీఐ జి.గోవిందరావు, ఎస్ఐలు వై.కృష్ణ, రామదాస్‌తో పాటు సిబ్బంది కలిసి అర్ధరాత్రి స్పందించి శిశువు కనిపించకుండా పోయిన ఇంటి చుట్టు, గ్రామం చుట్టు, పోదల్లోకి, చెరువులోకి దిగి, చూట్టు ప్రక్కల గల పోలాల్లోకి, డంపింగ్ యార్డ్ చూట్టు గాలించారు. అయిన ఎటువంటి ఫలితం లేకపోవడంతో చివరికి పోలీసులకు అనుమానం కలిగి కటుంబసభ్యులను ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. రామకృష్ణాపురంలో నివాసముంటున్న మువ్వల శ్రీనివాస్ మంగా దంపతులు కుమారుడు అయిన మువ్వల బాలాజీతో కలిసి ఉంటున్నారు. తన కుమార్తె డొక్కా చంటి భవాని, అల్లుడు డొక్కా శివకు మొదటి కాన్పులో ఆడపిల్ల పుట్టింది. మరల రెండో కాన్పులో కూడా ఆడపిల్ల జన్మించడంతో ఇద్దరు కుమారెల పోషణ కష్టంగా భావించి అత్త మువ్వల మంగా దగ్గర బంధువైన కొల్లా నాగ అప్పారావు అనే వ్యక్తికి దత్తత ఇవ్వాలని ఒప్పందం చేసుకుని అతనికి ఆ శిశువును ఇచ్చేసింది. ఈ విషయం తెలిస్తే అల్లుడు తిడతాడని భావించి శిశువును కుక్క ఎత్తుకెళ్ళి పోయిందని అబద్దం చెప్పినట్టు పోలీసులు తెలియజేయడంతో వెంటనే ఆ శిశువును కంకోట మండలం ఏఎస్ పేటలో వెతికి పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించినట్టు సీఐ తెలిపారు. శాంతిభద్రతల ఎస్.ఐలు వై.కృష్ణ, రామ్‌దాస్ పాల్గొన్నారు.

## దసరా, దీపావళి పండుగల కోసం సూత్ర ప్రత్యేక ప్రదర్శన

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ఫ్యాషన్ సంప్రదాయ దుస్తులు కోరుకునే వారి కోసం సూత్రా భారతదేశం నలుమూలల నుంచి తెచ్చిన వస్త్రాలతో ప్రత్యేక అమ్మకాలు నిర్వహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. కమ్మ ఎగ్జిబిషన్ వైజాగ్‌లోని నోవాటెల్ నందు అక్టోబర్ 8నుంచి 9వ తేదీలలో ప్రదర్శన ప్రారంభించినట్లు ప్రకటించి విందన్నారు. దసరా, దీపావళి పండుల కోసం ప్రత్యేక వస్త్రాలు అందించాలనే ఉంతంపైన దృష్టి టసారించిందని దని మహిళల దుస్తులు, సాంప్రదాయ దుస్తులు ఫ్యూజన్ దుస్తులు ఉపకరణాలు నగలు బ్యాగ్‌లు గృహాలంకరణ జీవనశైలి వస్తువులు గిఫ్ట్ ఐటంలు మొదలైన ఎన్నో రకాల ఉత్పత్తులు ప్రదర్శనలో ప్రదర్శిస్తున్నారు.

## సెబీ వద్ద డీఆర్‌హెచ్ పీకే ఆల్ టైమ్ ప్లాస్టిక్స్ దరఖాస్తు

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఆల్ టైమ్ ప్లాస్టిక్స్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్‌ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీతో సీల్ చేసింది. రూ.350కోట్ల వరకు ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ, 52,50,000 ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తుంది నికర ఆదాయాన్ని కంపెనీ ద్వారా పొందడానికి రూ.120కోట్ల మొత్తం లేదా కొన్ని బకాయి రుణాలలో కొంత భాగాన్ని ముందస్తు చెల్లింపు లేదా తిరిగి చెల్లించడం కోసం కంపెనీ ప్రతిపాదిస్తుంది.

## కార్పొరేటర్ పీవీ సురేష్ పై రౌడీ షీట్

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

అధికారుల ఉత్తర్వుల మేరకు రౌడీషీట్ తెరిచిన మల్కాపురం పోలీసులు విశాఖ గాజువాక మల్కాపురం స్టేషన్ పరిధిలో వైఎస్‌ఆర్‌సీపీ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి పీవీ సురేష్ పై రౌడీ షీట్ తెరిచినట్లుగా స్థానిక సీఐ విద్యాసాగర్ తెలియజేశారు. ఒక ఎస్సీ ఎస్టీ కేసు సహా నాలుగు కేసులలో నిందితుడిగా ఉన్న పీవీ సురేష్ పై చర్యలు తీసుకొవాలి.

## వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ కె.రంగారావు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం

మధురవాడ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా 101 గవర్నర్ కె.రంగారావు అధ్యక్షతన క్యాబినెట్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఎంవీపీకాలనీ ఐఎంఏ కళాశాలలో జరిగిన సమావేశంలో వర్కర్స్ ఇంటర్నేషనల్ ఉద్యమంలో స్ఫూర్తివంతంగా కీలకపాత్ర పోషిస్తున్న సంఘసేవకులు వాకర్ సెంటర్ నేషనల్ పీఆర్‌ఓ కమల్ బైద్ సేవలనుకునే ఆదుకున్న సమస్త ప్రతినిధుల ఆయన్ను ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా పీఎం పాలెం వనిత వాకర్ అధ్యక్షురాలు జ్యోతి కమలేశ్వర్ డోనర్ అయినందుకు గవర్నర్ కె.రంగారావు, కమల్ బైద్ సత్కరించడం జరిగింది. జిల్లా ఏజీ.సత్యనారాయణ నందూరి రామకృష్ణ ఉప్పులేటి సుభాష్ ద్వారకానాథ్ నరసింహారావు అప్పారావు వెంకట్రావు నాగార్జున శ్రీనివాస రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు ఘన సన్మానం

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ఏపీ సర్వే ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన బొమ్మన రాజేశ్వరరావు కి ఘన సన్మానం అనంతరం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ చిరంజీవి రావు, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, అడ్వైజర్ రామకృష్ణ ఎస్ సుధాకర్ ఎం రాజేశ్వరరావు కార్యదర్శి ఎన్.అప్పలస్వామి పొనన శ్రీనివాస్ ఆడిట్ రత్నాకర్ బాబు, రవీంద్రనాథ్ ఏ.సోమశేఖర్ విశాఖ జిల్లా అధ్యక్షులు ఆర్. త్రిమూర్తి జిల్లా కార్యదర్శి కె.మహేష్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు బెటి నాయుడు, పి గవ్వయ్య కె శ్రీహరి మాజీ ప్రధాన కార్యదర్శులు ఎమ్ఎస్ ప్రసాద్, విజర్ వేదవ, కె హరిబాబు, పి వీజె ఆదార పి శ్రీనివాస్ అనంతపురం హరి వి మీనాకుమారి, అనకాపల్లి మనిషి డిఎస్ఎల్ వీఎస్పీ కె సూర్యారావు డిఎస్ఎల్‌ఓ విజయనం, వై.యజ్ఞేశ్వర రావు మన్యం డిఎల్ఓ పి లక్ష్మణరావు ఎస్ఎల్ డిఎస్ఎల ఒ కె దేవేంద్రుడు విఆర్ఓ అసోసియేషన్ పోతురాజు, వినయ్‌మోహన్ టీవర్స్ అసోసియేషన్ హజరయ్యారు.

# భగీరథి అమ్మవారికి దర్శించుకున్న కర్రి సాయికృష్ణ

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



శ్రీభగీరథి అమ్మవారి దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఎలమంచిలి నియోజకవర్గం అచ్చుతాపురం మండలం అందలాపల్లి గ్రామంలో కొండపై వెలిసిన శ్రీ భగీరథ అమ్మవారిని ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ స్వీకరించారు. ఈకార్యక్రమంలో



భీమరశెట్టి శ్రీనివాస్, పెంటకోట విజయ్ అలయ కమిటీ ప్రెసిడెంట్ భీమిశెట్టి ఆది జగ్గారావు మాజీ ఆవ నీటి సంఘం ప్రెసిడెంట్ బుద్ధ సత్యారాము బుద్ధ నాగేశ్వరరావు బుద్ధ చిన్న కాంగ్రేగుల మోహన్ రావు శరగడం భాగ్యరాజ్ కేంద్రుగుల జగదీష్, అనకాపల్లి పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడ కేంద్రగుల శంకర్, ఎదురు రాము, పెంటకోట శ్రీరామ్మూర్తి విల్లూరి సాయిరాం, రాము, ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## సంభవ్ స్టీల్ ట్యూబ్స్ డిఆర్‌హెచ్‌పి దాఖలు

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

సంభవ్ స్టీల్ ట్యూబ్స్ టమిటెడ్ తనగ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పక్టస్ ను సెబీ వద్ద రూ.540 కోట్ల వరకు దాఖలు చేసింది. ఐపీఓ కోసం సంభవ్ స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్ మార్చి 31 నాటికి స్థాపిత సామర్థ్యం ప్రకారం భారతదేశంలో ఎలక్ట్రిక్ రెసిస్టెన్స వెల్డెడ్ స్టీల్ పైపులు స్ట్రక్చరల్ ట్యూబ్‌ల ముఖ్య తయారీదారులతో ఒకటిగా ఉంది 2024క్రిసిల్ నివేదిక ప్రకారం దాని డ్రాఫ్ట్ రెడ్‌ను దాఖలు చేసింది మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియాతో హెరింగ్ ప్రాస్పెక్టస్ నమోదు చేసింది.

## వైద్యుల నిర్లక్ష్యం - తల్లిదండ్రుల పాలిట శాపం

గూడెంకొత్తవీధి అక్టోబర్ 7 ప్రభాతవార్త

ప్రభుత్వ వైద్యాధికారుల నిర్లక్ష్యం తల్లితండ్రులకు శాపంగా మారింది. సీలేరు ప్రభుత్వాసుపత్రిలో సకాలంలో వైద్యం అందక ఓ చిన్నారి మృతి చెందింది. అందుకు సంబంధించిన వివరాలను బంధువులు తెలిపారు. గూడెంకొత్తవీధి మండలం దుప్పులవాడ పంచాయితీ వలసగెడ్డ కాలనీకు చెందిన సోమర దంపతులకు జన్మించిన రెండునెలలు చిన్నారి అనారోగ్యం భారినపడడంతో వైద్యం కోసం సీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యం చేయాల్సిన వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. చిన్నపిల్లల వైద్యులు తమ ఆసుపత్రిలో లేరని వైద్యం చేయలేమని చెప్పడంతో అవగాహన లేని తల్లితండ్రులు ఏమి చేయాలో తోచక ఇంటికి తీసుకువెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి పదకొండు గంటలు సమయంలో మరలా చిన్నారి అస్వస్థతకు గురి కావడంతో మళ్లీ సీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిన్నారి పరిస్థితి విషమించడంతో అంబులెన్స్ సహాయంతో చింతూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చిన్నారి ప్రాణాలు విడిచింది. సీలేరు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది నిర్లక్ష్యం తమకు శాపంగా మారిందని సకాలంలో వైద్యం అందించి ఉంటే తమ చిన్నారి బ్రతికుండేదని తండ్రి సొన్ను వైద్యులపై ఆరోపించారు. దీనిపై సీలేరు ప్రభుత్వాసుపత్రి విద్యాధికారికి వివరణ కోరగా ఆదివారం మాకు సెలవు దినం కావడంతో ఆన్‌కాల్‌లో వైద్యసేవలందించామని, వైద్యసిబ్బంది నిర్లక్ష్యమేమి లేదన్నారు. గిరిజన ప్రాంతాలలో చిన్నారుల మరణం అధికమవుతున్నాయని పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించి అన్నివేళలా అందుబాటులో ఉండేలాగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని ఆ ప్రాంతీయులు కోరారు.

## కూనవరం మండల తహశీల్దార్‌గా శ్రీనివాసరావు

కూనవరం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



కూనవరం మండల నూతన తహశీల్దార్‌గా శ్రీనివాసరావు సోమవారం రోజున బాధ్యతలను స్వీకరించారు. గతంలో జగ్గంపేట తహశీల్దార్‌గా కార్యాలయంలో పనిచేసి ఇక్కడకు బదిలీపై రావడం జరిగిందది. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన గిరిబాబు పత్తిపాడుకు బదిలీపై వెళ్ళనున్నారు.

## పులాంగ్‌లో సిఎంఆర్ జ్యూయలరీ ఎక్స్‌క్లూజివ్ షోరూం ప్రారంభం

విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద గ్రూప్ సిఎం ఆర్ టెక్స్‌టైల్స్ అండ జ్యూయలర్స్ వారు తమ ఎక్స్ క్యూజివ్ జ్యూయలరీ షోరూమును పులాంగ్ నిజామాబాద్‌లో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా ప్రారంబోత్సవం జరిగింది. ముఖ్య అతిథులుగా నిజామాబాద్ మేయర్ దండు నీతు కిరణ్ జ్యోతిప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ అక్బర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. సిఎంఆర్ గ్రూప్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ నిజామాబాద్‌లో అతిపెద్ద బంగారు ఆభరణాల ఎక్స్‌క్లూజివ్ షోరూమును ఏర్పాటు చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. వినియోగదారుల అభిరుచికి శైలిని తగ్గట్టుగా ప్రాచీనత నుంచి ఆధునికత వరకు అన్ని రకముల అభరణాలపై అతితక్కువ తరుగు 3శాతం నుంచి ప్రారంభం అన్నారు. వెండి వస్తువులపై తరుగు మజూరీ లేదు అని ఈసందర్భంగా తెలిపారు. అదేవిధంగా ప్రారంభోత్సవం సందర్భంగా గ్రాముకు 250 వరకు తగ్గించామని ఈసందర్భంగా తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సీటును టిడిపి బిసి తూర్పుకాపులకు కేటాయించాలి

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త




ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సీటును టిడిపి కూటమి అభ్యర్థిగా బిసి తూర్పుకాపులకు కేటాయించాలని ఉత్తరాంధ్ర కాపు సంఘం అధ్యక్షులు గొర్లెశ్రీనివాసనాయుడు డిమాండ్ చేసారు. గత అసెంబ్లీ ఎన్నికల ల్లో ఉత్తరాంధ్రలో కూటమి కూర్ప సందర్భంగా తూర్పుకాపుల సీటులను వేరే సామాజిక వర్గం అభ్యర్ధులకు కేటాయించడం వలన ఉత్తరాంధ్రలో నెల్లిమర్ల, ఎచ్చెర్ల సీట్లు తూర్పుకాపులకు కేటాయించాలని అన్నారు. ఏ పార్టీ అయితే తూర్పు కాపులకు సీటు ఇస్తుందో వారికితమ మద్దతు తెలియచేస్తామని ఉత్తరాంధ్ర తూర్పు కాపు సామాజికవర్గం నాయకులు తెలియచేసారు. ఉత్తరాంధ్ర తూర్పుకాపు సామాజిక వర్గం అద్యక్షులు గొర్లెశ్రీనివాసనాయుడు బలగ సుధాకర్, లోగిస గణేష్,రెడ్డి వెంకటరమణ,రమణ తదితరులు పాల్గొన్నారు.

## రెల్లి, ఉపకులాలకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని కలెక్టర్‌కు వినతి.. భారీ ర్యాలీ

జగదాంబ,అక్టోబర్ 5, ప్రభాతవార్త



విశాఖ జిల్లా రెల్లి అండ్ రెల్లి ఉపకులాల ఆద్వర్యంలో బహిరంగ ర్యాలీ జరిగింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో రెల్లిల వెనుకబాటుతనాన్ని గుర్తించి 5శాతం రిజర్వేషన్ కేటాయించాలని రెల్లిలు వాటి ఉప కులాలు విద్య, ఉద్యోగ రాజకీయాల్లో వెనుకబాటుగా ఉన్నామని, ప్రస్తుతం సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రకారం వెనుకబడిన వర్గాల వారికి ప్రాదాన్యత ఇవ్వాలని తీర్పు ఉందని రెల్లికుల నాయ కులు చెప్పారు. రెల్లిపెద్దలు డా.ఆడమ్స, కళ్యాణముని, వడ్డాది మధుసూదన్, మాజీ రెల్లికార్పొరేషన్ చైర్మన్, ఇంటి గురు మూర్తి, ఎర్రంశెట్టిశ్రీనివాసరావు, కార్పొరేటర్ చెన్నా జానకీరామ్, బంగారు ఈవ్వరరావు, చెన్న పాల్, వడ్డాది ప్రకష్, సురుపల్లి మోహన్‌కుఆర్, మాడుగుల భాస్కర్, ధశమంతుల చిన్ని, కొట్నాల రవి రెల్లిపెద్దలు పాల్గొన్నారు.

## అడవిలో పులి ఉంటే అన్ని ఉన్నట్టే.. రేంజ్ అధికారి కరుణాకర్

చింతూరు అక్టోబర్ 07ప్రభాతవార్త



అడవిలో పులి,లేదా చిరుతపులి ఉంటె అన్ని సమపాళ్ళల్లో ఉన్నట్టె అని కూనవరం రేంజ్ అధికారి కరుణాకర్ అన్నారు.సోమవారం ఏడుగురాళ్ళపల్లి గ్రామములో 70వ వన్యప్రాణి వారోత్సవాలను అటవిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మనిషి స్వార్ధం కోసం ప్రతి ఏడాది 5500రకాల వన్యప్రాణులను బలితీసుకుంటున్నట్టు ఒక సర్వేలో తేలిందని,అడవుల రక్షణ, వన్యప్రాణి సంరక్షణకు అందరు కృషిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లం సుబ్బమ్మ అటవిశాఖ సిబ్బంది విజయలక్ష్మి, దేశయ్య, సాయి, వెంకటరమణ, శంకర్‌రెడ్డి, శివప్రసన్న కుమార్, అనిల్‌కుమార్,సీతారామరాజు,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గోన్నారు.

## అటవి దురాక్రమణ కేసులో ఇద్దరు అరెస్టు

చింతూరు అక్టోబర్ 07 ప్రభాతవార్త

కూనవరం ఫారెస్టు రేంజ్ పరిధిలోని చింతూరు మండలం చుక్కలపాడు గొత్తికోయ గ్రామము పరిధిలోని మద్దిగూడెం సమీపంలో ఉన్న సిరిసిల్ల గుట్ట వద్ద ఉప్పనపల్లి రిజర్వులో పోడు వ్యవసాయం పేరుతో అటవి దురాక్రమణకు పాలుపడ్డ ఇద్దరు వ్యక్తులపై అటవిశాఖ అధికారులు కేసు నమోదు చేసినట్టు రేంజ్ అధికారి కరుణాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మావోయిస్టు వారోత్సవాల్లో కూంబింగ్ బలగాలకు విద్యుత్‌షాక్

**అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఎయస్‌ఐ మృతి -డొంకరాయి స్టేషన్ పరిధిలో ఘటన**

చింతూరు అక్టోబర్ 07ప్రభాతవార్త



మావోయిస్టు వారోత్సవాల్లో కూంబింగ్ బలగాలకు విద్యుత్ షాక్ తగిలింది. ఈ ఘటనలో సిఆర్‌పియఫ్ బలగాలకు చెందిన ఎయస్‌ఐ ర్యాంక్ అధికారి తిరునావక్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనకు సంభధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మావోయిస్టు వారోత్సవాలు జరుగుతుండటంతో ఏజెన్సీ పోలీసు స్టేషన్ల పరిధిలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చింతూరు పోలీసు సర్కిల్ పరిధిలో పోలీసు బలగాలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటంతో పాటు, ఏరియా డ్యామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగా అటవి ప్రాంతంలో కూబింగ్ నిర్వహిస్తుండగా డొంకరాయి పోలీసు స్టేషన్ పరిధిలోని మెట్టగూడెం అటవి ప్రాంతంలో కొందరు వ్యక్తులు అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు విధినిర్వహణలో ఉన్న ఎయస్‌ఐకు తగిలాయి. చికట్లో వైర్లు తగిలి ఎయస్‌ఐ ప్రాణాలు కోల్పోయాడు.దాంతో మృతదేహాన్ని చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు తమిళనాడు రాష్టం సేలం జిల్లా వీరకుట్టిపాల్యంకు చెందిన వ్యక్తి.సిఆర్‌పియఫ్ 42 బెటాలియన్‌కు చెందిన వ్యక్తి.ఎయస్‌ఐ మృతితో పోలీసు బలగాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే

7వ పేజీ తరువాయి..

ఉండాలని చెప్పారు. అలా జరగాలంటే అధికారులు బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో పని చేయడం అనివార్యమన్నారు. కాలంతోపాటు రాజకీయాల్లో కూడా మార్పులు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్యే ఒకటి రెండు రోజులు కనిపించపోయినా ప్రజలు ప్రశ్నిస్తున్నారని గతంలో వారం, పదిరోజులు తిరిగితే గానీ అందని పెన్షన్లు ఇప్పుడు 1వ తేదీ నాటికి పెన్షనర్ల ఇళ్లకే చేరుతున్నాయని తెలిపారు. ఆనందపురం మండలంలోని ఆన్ సర్వేడ్ భూములని తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి నాయుడు విజ్ఞాప్తి చేశారు. పెద్దఎత్తున ప్రజలు వచ్చి వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జానకి, ఎమ్మార్వో శ్యాం ప్రసాద్, ఎంపిపి మజ్జి శారద ప్రియాంక కూటమి నాయులు పచంకర్ల సందీప్ కె.రామానాయుడు, గాడు వెంకటప్పడు తదితరులు పాల్గొన్నారు.

## సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేస్తేనే సెయిల్‌లో స్టీల్‌ప్లాంట్‌ను విలీనం చేస్తేనే

7వ పేజీ తరువాయి..

తీర్మానించారన్నరు. సెయిల్‌లో స్టీల్ ప్లాంట్ కలిపితే ఉక్కు టన్నుకు 10వేలు తగ్గుతుందని. ఏడాదికి ఒక బొడ్డు విషయంలో 1200కోట్లు అదనంగా చెల్లిస్తున్నారని. ఏపీ నుంచి ప్రజా ప్రతినిధులు అంతా కలిసి స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ సమితి ఉద్యమానికి అభినందనలు తెలిపారని చెప్పారు. ఎక్కడ ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఉద్యమాన్ని చేస్తూన్నారని సెయిలలో ఉన్న పాలసి స్వల్ప మార్పు చెయ్యాలని మంగళవారం ఢీల్లీలో స్టీల్ ప్లాంట్ మీద కీలక సమావేశం నిర్వహిస్తూన్నారని ఆయన తెలిపారు. ఆ సమావేశంలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందన్నాదని. విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నారా లోకేష్ కూటమి ఎంపీలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ తీసేసి అక్కడ రాజధాని భవనాలు నిర్మాణం చేయాలని ఆలోచించిందని. స్వయంగా అప్పటి స్టీల్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఈ విషయం వెల్లడించారని చెప్పారు. ఒక్కసారి సెయిల్లో విశాఖ స్టీల్ ప్లాంట్ విలీనం చేస్తే అన్ని సమస్యలకు పరిష్కారం అవుతాయి ఆయన అభిప్రాయపడ్డారు. ప్లాంట్ నిర్దిష్ట యాజమాన్యం ఉండాలి అని కేంద్రం అలోచిస్తుందని. ఢిల్లీలో జరిగే సమావేశంలో స్టీల్ ప్లాంట్ సమస్యపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. వైసీపీ హాయంలో అన్ని కల్తీ జరిగాయని సుప్రీం నిర్ణయం హార్షణీయం మని ఐదుగురు సభ్యులతో సీబీఐ విచారణకు ఆదేశాలు స్వగతిస్తూన్నామని తెలిపారు. తిరుపతికి అన్యమతస్తులు ఎవ్వరు వచ్చిన విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేసారు.

## అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ చేసిన గంటా

7వ పేజీ తరువాయి..

బాగుందని ఈ సందర్భంగా గంటా పేర్కొన్నారు. భోజనం కోసం వచ్చిన వాళ్ళతో కొంతసేపు ముచ్చటించారు. అన్నా క్యాంటీన్‌లో వడ్డిస్తున్న భోజనం పట్ల వారందరూ సంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ లలో భోజనానికి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదవాడికి రూ.5కే కడుపు నిండా మంచి భోజనం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారందరూ ప్రశంసించారు.

## వయో శ్రీయోజన లబ్ధిదారులకు ..

7వ పేజీ తరువాయి..

జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ఆయేన మాట్లాడుతూ 817 మంది వయో శ్రీలకు 44లక్షల రూపాయలు విలువగల 3083 ఉపకరణములను అందజేశారు. ప్రధాని మోడీ దివ్యాంగుల వయో స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు వీరికి ప్రభుత్వ పరంగా నఅన్ని రకాల సహాయ సహకారములు అందజేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమానికి అధ్యక్షురాలుగా ప్రభుత్వ వయోవృద్ధులు దివ్యాంగుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జె.మాధవి, వ్యవహరించారు. గౌరవ అతిధులుగా అలీమ కోడిప్యూటీ జనరల్ మేనేజర్ సంజయ్‌సింగ్ రవిశంకర్ (ఆలీమ్ కోప్రోగ్రాం ఆఫీసర్) భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ ప్రసంగించారు. ఈకార్యక్రమంలో లబ్దిదారులకు వీల్ చైర్లు వినికిడి యంత్రములు నెక్‌కాలర్ నీబెల్ట్ నడుము బెల్టులు, రోలెటర్ క్లచ్చస్ ఎల్బొ, వాకింగ స్టిక్‌లు అందిజేశారు.

### రైల్వే శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

7వ పేజీ తరువాయి..

రైల్వే శాఖకు చైర్మన్‌గా ఉన్నతమైన బాధ్యతను అందించినందుకుగాను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పార్లమెంట్ భవనం మీటింగ్ మాల్‌లో ఏర్పాటు చేసిన రైల్వే శాఖ కమిటీ మొదటి సమావేశం లోకమిటీ సభ్యులుగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పరిచయ కార్యక్రమం అనంతరం మొదటిసారిగా ఏర్పాటైన కమిటీ సమావేశంలో 2024-25 వార్షిక సంవత్సరంలో రైల్వేలో చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి సుదీర్ఘంగా చర్చించారు.

## మౌళిక వసతుల కల్పనలో ప్రభుత్వం మరింత చొరవ

7వ పేజీ తరువాయి..

ఎస్ఇ, పంచాయితీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ పథక సంచాలకులు గృహ నిర్మాణం సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులతో కలెక్టర్ ఈ దిగువ సూచనలు చేయమైందివిశాఖ జిల్లాలో అనిన ఎస్సీ అవాస ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు గురించి సర్వే చేసి వివరాలు ప్రణాళిక ప్రభుత్వ వెబ్సైట్ లో నమోదు చేయాలని ఆదేశించారు.

## అందరూ కలిసికట్టుగా ఉంటే..

7వ పేజీ తరువాయి..

త్వరలోనే ఇది ప్రారంభమవుతుందని రోడ్లు, 50పడకల ఆసుపత్రి కూడా త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని ఇవన్నీ జరగాలంటే కూటమిలోని నాయకులు అందరూ కలిసికట్టుగా ఉండాలని అభివృద్ధి చేసిన తర్వాత మీకే పేరు వస్తుందని మీ హాయాంలోనే అభివృద్ధి జరిగిందంటూ ప్రజలు మీ పట్ల ఆదరాభిమానాలు పెరుగుతాయని అన్నారు. కూటమి నాయకులు కార్యకర్తలు గాని ఒకరినొకరు విమర్శించుకోకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు నానాజీ, కొటారుసాంబ మున్సిపాలిటీ పరిధిలోగల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కేజిహెచ్‌లో సుభోజన నూతన భోజన వసతి కౌంటర్

విశాఖపట్నం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



కేజిహెచ్‌లో హరేకృష్ణ మూమెంట్ టచ్‌స్టోన్ చారిటీస్ వారి సౌజన్యంతో భోజనం నూతన భోజనం సౌకర్యం కౌంటర్‌ను దక్షిణ నియోజవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా కేజిహెచ్ విచ్చేసిన శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌తోపాటు సూపరిటెండెంట్ డాక్టర్ శివానంద, హరేకృష్ణ మూమ్మెంట్ పెద్దలు సాదరంగా స్వాగతం పలికారు. రోగుల సౌకర్యార్థం హరేకృష్ణ మూమెంట్ ఇలాంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం శుభపరిణామం అని ఆయన తెలిపారు. కెజిహెచ్ సూపరిటెండెంట్ డాక్టర్ శివానంద, ప్రిన్సిపాల్ రాజు, దాస్, స్థానిక కార్పొరేటర్ అప్పలరత్నం, కూటమి నేతలు శివప్రసాద్ రెడ్డి యజ్ఞశ్రీ, సిఎం రమణ, గాయత్రి జోగిరాజు, అల్లి అప్పలనారాయణ, ఎమ్‌ఎల్ పి రాజు, రఘువర్మ, హరేకృష్ణ మూమ్మెంట్ పెద్దలు, పాల్గోన్నారు.

## జివిఎంసి ప్రజాసమస్యల పరిష్కారవేదికకు 75 వినతులు

**పరిష్కారదిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి: జివిఎంసి అదనపు కమిషనర్ ఎస్ఎస్.వర్మ**

(విశాఖపట్నం-ప్రభాతవార్త)




రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజా సమస్యల పరిష్కారవేదికకు 75 వినతులు వచ్చాయని, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కారదిశగాచర్యలు చేపట్టాలని అధికారులను ఆదశిస్తూ అదనపు కమిషనర్ ఎస్ఎస్.వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసిప్రధానకార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు హాజరైన అన్ని విభాగాల అధికారులతో అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన వినతులు, పిర్యాదులపై వారి వారి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ప్రజా సంక్షేమంకోసం రాష్ట్ర ప్రబుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ పిజీఆర్‌ఎస్‌పై కో-ఆర్డినేటింగ్ మీటింగ్ నిర్వహించి సోమవారం అధికారులందరికి ఆదేశించారన్నారు. ఈ విషయమై ప్రతి సోమవారం జివిఎంసి నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజా వినతులు/ ఫిర్యాదులపై వెంటనే సంబంధిత అధికారులు ఆయా సమస్యలను పరిష్కరించేదిశగా చర్యలు చేపట్టాలని, అలా కానియెడదల ప్రతివారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదులు ఎక్కువవుతాయని కలెక్టర్ ఆదేశించారన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అధికారులు ప్రజల వినతులు పరిష్కార విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. జోన్‌ఒకు 02,జోన్2కు 11,3వ జోన్‌కు 17,4వ జోన్‌కు 07,5వ జోన్‌కు 12, 6వజోన్‌కు 11, 8వ జోన్‌కు04, జివిఎంసి ప్రధాన కార్యాల యానికి 11 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ అండ్ అకౌంట్స్ విభాగానాకి 02, రెవెన్యూ విభాగానిఇ 10, ప్రజారోగ్య విభాగానికి 05, పట్టణ ప్రణాళిక విభాగానికి 38, ఇంజనీరింగ్ విభాగానికి 13, ఉద్యానవనం విభాగానికి 02, యుసిడి విభాగానికి 05 కలిపి మొత్తంగా 75 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రధానవైద్యధికారి డా.నరేష్‌కుమార్, ముఖ్యపట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకరరావు, డిసి (రెవెన్యూ) శ్రీనివాస రావు, డిడి హెచ్ ఎం.దామోదరరావు, కార్యదర్శి బివిరమణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఇ.వాసు దేవరెడ్డి, ఎఫ్ఎ అండ్ఎ.ఒ.మల్లికాంబ, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, శాంసన్‌రాజు, రామ్మోహన్రావు, సిటీ ప్లానర్ మీనాకుమారి, సంపత్‌కుమార్, డిపిఒ చంద్రిక, యుసిడి పిఒడి లక్ష్మి, డిసిపి పద్మజ, సిటి వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ ఎన్.కిషోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి, ఆర్ఎఫ్ఒ హనుమంతరావు, డిప్యూటీ తహసిల్దార్ రమా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే చర్యలే

**విశాఖ సిటీ పోలీస్ 'ప్రజాసమస్యల పరిష్కారవేదికకు 77 ఫిర్యాదులు : నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి**

విశాఖ క్రైమ్-ప్రభాతవార్త



విశాఖ నగర పోలీస్‌కమిషనరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికకు 77 ఫిర్యాదులు వచ్చాయని నగర పోలీస్‌కమిషనర్ శంఖబత్ర బాగ్చి తెలిపారు. కాన్ఫరెన్స్ హాల్లో సిపి ఆధ్వర్యంలో నగర సబ్-డివిజన్ ఏసిపిలు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని 77 మంది నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతీ ఫిర్యాదనున సిపి స్వయంగా పరిశీలించిసంబంధిత పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి భాధితుల సమస్యలను తక్షణం పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేస్తే తగు చర్యలు తీసుకోబడతాయని అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసారు. ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూవివాదాలు, భార్య భర్తలు గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ : ఎమ్మెల్యే



**శృంగవరపుకోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేసిందని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. సోమవారం ఎస్.కోట ఎంపిడివో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కోళ్ళ ఆధ్వర్యంలో ప్రజాదర్భార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా కోళ్ళ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజుల్లోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం వల్ల రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు తన నలబై ఏళ్ళ రాజకీయ అనుభవంతో సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిచేందుకు చక్కటి ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. ఇక ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను పక్కాగా అమలు చేస్తారని దీపావళి పండుగను ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అమల్లోకి రానుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా వృద్దులు, వితంతు, వికలాంగుల పెన్షన్ల మంజూరు కొత్త రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు, పాత హౌసింగ్ బిల్లులు, విద్యుత్ సమస్య, డ్రైనేజీలు ఏర్పాటు తదితర సమస్యల పరిష్కారించాలని కోరుతూ మండల ప్రజలు ఎమ్మెల్యే కోళ్ళకు విజ్ఞప్తులు, ఆర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సొండి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ, తహశీల్దార్ అరుణకుమారి, ఎంపిడివో ఎం.రాజేష్, మండలంలోని అన్ని శాఖాధికారులు, మండల టిడిపి అధ్యక్షుడు జిఎస్ నాయుడు, మాజీ ఎంపిపి రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి



**చీపురుపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో ఏ విధమైనటువంటి భూ సమస్యలు అపరిష్కృతంగా ఉండరాదని పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని సత్వరమే పరిష్కరిం చేలాగా చర్యలు చేపట్టాలని చీపురుపల్లి ఎమ్మెల్యే తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ మంత్రి కిమిడి కళా వెంకట్రావు ఆర్డీఓ బత్తుల వెంకవాణికి సూచించారు. చీపురుపల్లి నూతన ఆర్డీఓగా బాద్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం చీపురుపల్లి శాసన సభ్యుడు మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కిమిడి కళా వెంకట్రావుని చీపురుపల్లి ఆర్డీవో బత్తు వెంకట సత్యవాణి మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం పువ్వుల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కిమిడి మాట్లాడుతూ చీపురుపల్లి రెవెన్యూ డివిజనల్ పరిధిలోగల అన్ని మండలాల నుంచి అపరిష్కృతంగా మిలిగి ఉన్నటువంటి భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆయన సూచించారు. చెరువు గర్బాలు గెడ్డ వాగులు, ఇతర ప్రభుత్వ భూములు అక్రమణలకు తావు లేకుండా అధికారులు పని చేయాలని ఆయన అన్నారు.

# కూరగాయల మార్కెట్లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**రామభద్రపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** స్థానిక కూరగాయాల మార్కెట్లో సుమారు పది లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన, అలాగే 5.5లక్షల రూపాయలతో నిర్మించి పైపులైన్, కొళాయిలను మంగళవారం ఎమ్మెల్యే బేబినాయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయతీ నిధులతో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండల కేంద్రంలో గొల్లవీధి, గూడెపువీధి, యాతవీధి, కనిమెరకవీధి, ఆగురువీధి, ముందు వెనుక భాగంలో కొళాయిలు నిర్మాణం చేపట్టడం జరిగింది. ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ మాట్లాడుతూ 2024-25 సంవత్సరంలో 15వ ఆరిథక సంగం నిధులతో 25 లక్షలత రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పంచాయతీ నిధులతో కాకుండా ఎమ్మెల9్య మంజూరు చేసి నిధులతో కూడా రామభద్రపురం గ్రామంను అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు వసంతల తిరుపతినాయుడు, భవిరెడ్డి చంద్ర, కొండకెంగువ మాజీ సర్పంచ్ సిరిపురం శ్రీనివాస్, కోట సిర్లాం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు మహిళ మృతి : ఆరుగురికి గాయాలు



**గజపతినగరం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని కె.ఎస్.ఆర్.పురం గ్రామంలో సోమవారం విషాద సంఘటన చోటు చేసుకుంది. మద్యాహ్నం బారీ వర్షం కురిసిన సమయంలో పిడుగుపాటుకు గురై ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఆరుగురికి తీవ్రంగా గాయపడ్డారు. మృతి చెందిన మహిళ కొత్త శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన బూడి అప్పలమ్మ (65) గా గుర్తించారు. గాయపడ్డ ఆరుగురు మహిళలు లింగాలవలస, గడసాం గ్రామాలకు చెందిన వారిగా తెలుస్తుంది. ప్రతిరోజు లాగే వీరందరూ సోమవారం కొత్త శ్రీరంగరాజపురం గ్రామంలో గల ఒక యజమాని పత్తి పొలంలో పని చేసేందుకు వచ్చారు. పనిచేస్తున్న సమయంలో ఒక్కసారిగా వర్షం రావడంతో సమీపంలో గల ఓ చెట్టు వద్ద తలదాచుకున్నారు. అదే సమయంలో ఒక్కసారిగా అదే ప్రాంతంలో పిడుగు పడటంతో అప్లమ్మ అక్కడికక్కడే మృతి చెందగా ఆరుగురి మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు



**కురుపాం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మహిళలు న్యాయ వ్యవస్థపై పూర్తి అవగాహన కలిగిన ఉండాలని కురుపాం పస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్డు న్యాయమూర్తి సౌమ్య జోనఫిన్ అన్నారు. సోమవారం కురుపాం మండల న్యాయ సేవ సహకార సమితి ఛైర్మన్, కురుపాం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ రమ్య జోష్న ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సదస్సుకు బి.సోరెన్స్ పర్సన్‌గా ఏబీనెన్ పద్మజ, సివి వరలక్ష్మి, పారా వాలంటీర్ అంధవరపు కోటేశ్వర రావు, విజయలక్ష్మి అధిక సంఖ్యలో మమిళలు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


# ఎన్‌ఎల్‌ఎంటీ పరిశీలన



**మక్కువ, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని సోమవారం ఎన్ఎల్ఎం టీమ్ కాశీపట్నం, మార్కొండపుట్టి గ్రామంలో ఈ టీం పరిశీలించడం జరిగింది. ఇందులో పెన్షన్ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పనులు, రికార్డులు హౌసింగ్ లబ్దిదారులు, మహిళలు సంఘాలు, వివోలు సమాచారం రికార్డ్స్ పరిశీలించారు. ఇందులో డిల్లీ నుంచి టీం సభ్యులు ఎం.కె.వశి అపస్, కేజి సలీమ్‌కుమార్, డిఎల్‌డిఒడిఏపిడి ఎస్.రమేష్ రామన్న, మండలస్థాయి అధికారులు ఏపివో ఈశ్వరమ్మ, ఎపిఎం సన్నిబాబు హౌసింగ్ ఏఈ సింహచలం, ఆర్.డబ్ల్యు.ఎస్ జెఈ జోగారావునాయుడు, పంచాయతీరాజ్ జెఈ బి.రజిత్, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు గ్రామ పెద్దలు అన్ని శాఖల లబ్దిదారులు పాల్గొన్నారు.

### ఉత్తమ లయన్స్ క్లబ్ అవార్డు

# సొంతం చేసుకున్న శ్రీరాంనగర్ లయన్స్ క్లబ్



**గరివిడి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** శ్రీరాంనగర్ లయన్స్‌క్లబ్‌కు ఉత్తమ లయన్స్‌క్లబ్ అవార్డు లభించింది. శ్రీరాంనగర్ లయన్స్‌క్లబ్ అందించిన సేవలకు గాను ఉత్తమ లయన్స్‌క్లబ్ అవార్డుతో పాటు క్లబ్‌లో వివిధ హోదాల్లో గల ప్రతినిధులకు ఉత్తమ పురస్కారాలు లభించాయి. శ్రీరాంనగర్ లయన్స్‌క్లబ్ ఉత్తమ లయన్స్‌క్లబ్ అవార్డుని లయన్స్‌క్లబ్ గవర్నర్ లయన్ గోపాల్‌రావు, పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర విజయకుమార్ రాజుల ద్వారా స్థానిక క్లబ్ ప్రతినిధులు స్వీకరించారు. శ్రీరాంనగర్ లయన్స్‌క్లబ్‌కి చెందిన జాతీయ ప్రతినిధులు లయన్ ఎంఎస్ఎస్‌శర్మ లయన్ టి.కమలాకరరావులకు ఇంటర్ నేషనల్ లీడర్ షిప్ అవార్డు లభించింది. శర్మ, కమలాకర్‌కు విజయ్‌కుమార్‌రాజు, గోపాల్ రావుల ద్వారా పురస్కారం అందుకున్నారు. కాగా ద్వితీయ ఉత్తమ కోశాధికారిగా మహేష్, ద్వితీయ ఉత్తమ అధ్యక్షుడుగా ఎస్.వి.ఎల్.ఎస్.రాజు, ఉత్తమ కార్యదర్శిగా వై.వి.వి.ఆర్.ప్రసాద్, బెస్ట్ డి.పి అవార్డు వి.జి.రామకృష్ణ, బి.రవి, కమలాకర్‌లు పొందారు. శ్రీరాంనగర్ లయన్స్‌క్లబ్ గత కొన్నేళుళగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్మమాలు చేపట్టి ప్రజాభిమానాన్ని పొందడం ముదావహం. ఈ క్లబ్ సేవలకు గుర్తింపుగా ఉత్తమ క్లబ్‌గా నిలవడం అభినందనీయం. ఉత్తమ లయన్స్‌క్లబ్‌గా అవార్డు అందుకున్న సభ్యులు, ప్రతినిదులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజా దర్బార్‌ను జయప్రదం చేయండి

## ఎమ్మెల్యే బేబి నాయన



**రామభద్రపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన పిలుపు నిచ్చారు. సోమవారం ఉదయం స్థానిక తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి దర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ దర్బార్ ఉదయం పది గంటల నుంచి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రజల నుంచి పార్టీలకతీతంగా సమస్యలపై వినతులను తీసుకుని తక్షణమే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, స్థానిక సర్పంచ రవ్వా ఈశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి చింతల చిన్నమ్మ తల్లి, రగామ కమిటీ అద్యక్షుడు కనిమెరక వెంకటి, మండల పార్టీ నాయకులు పత్తి గుళ్ల యోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల బలోపేతానికి దోహదం : జెడ్పీటీసీ



**గజపతినగరం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** పంచాయతీల మరింత బలోపేతానికి దోహదపడుతుందని జడ్పీటీసీ గార తవుడు అన్నారు. స్థానిక పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఆర్.జి.ఎస్.ఎ పథకం కార్యచరణ ప్రణాళిక 2024-25పై ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు నిర్వహించనున్న నాలుగు రోజుల శిక్షణా తరగుతులను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారమూల గ్రామ పంచాయతీలను బలోపేతం చేసి ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకుని వచ్చిందన్నారు. ఈ శిక్షణా తరగతులు ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపిడివో బి.కల్యాణి మాట్లాడుతూ శిక్షణా తరగుతులలో నేర్చుకున్న అంశాలను పంచాయతీల్లో అమలు చేయాలన్నారు. తద్వారా ఈ పథకం లక్ష్యం నెరవేరుతంఉదన్నారు .ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర ఈవోపిఆర్‌డి సి.హెచ్.సుగుణాకరరావు, గజపతినగరం ఈవో జనార్ధనరావు, వివిధ పంచాయతీల ఉప సర్పంచ్‌లు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు న్యాయ అవగాహన కలిగి ఉండాలి




**బొబ్బిలి, ఆక్టోబర్7, ప్రభాతవార్త :** ప్రతీ మహిళలకు న్యాయవ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని విధాన్ సమాధన్ పథకంలో జితీయ మహిళా కమీషణ సహాకారంతో ఎంపిడిఓ ఆఫీసులో అవగాహ నదస్స నిర్వహించారు. ఈ సదస్సులో సీనియర్ సివిల్‌జడ్జి చైర్మన్ మండలన్యాయ సేవా కమిటీ అరుణ శ్రీ ఆద్వర్యంలో వివిద పనిచేసే మహిళలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్ సిడిపిఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓని కలిసిన వైసిపి నాయకులు



**దత్తిరాజేరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** నూతన ఎంపిడివోగా బాద్యతలు చేపట్టిన వై.వి వెంకట రాజేంద్రప్రసాద్‌ను మాజీ జడ్పీటీసీ మంత్రి అప్పలనాయుడు, సర్పంచ్ క్రాంతికుమార్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మండల శ్రీనివాసరావు, జె.సి.ఎస్ కన్వీనర్ మహాదేవ్ ఫణీంద్ర, ఎంపిడివో కార్యాలయంలో సోమవార కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధి కృషి చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా ప్రజలకు అందించాలని ఎంపిడివోను కోరారు.

# తోటపల్లి కుడి కాలువకు గండ్లు



**గరుగుబిల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడికాలువకు సోమవారం మూడు చోట్ల గండ్లు పడ్డాయి. వరుపెంట, గొట్టివలస, సాంబాని వలస వద్ద కాలువలకు గండ్లు పండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సమాచారం తెలుసుకున్న వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రభుత్వ, సిబ్బంది మాధవరావు గండ్లు పడిన ప్రాంతాలను పరిశీలించారు. నీరు బటయకు వెళ్ళకుండా ఇసుక బస్తాలను అడ్డుగా వేశారు. కాగా గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ళుగా తోటపల్లి కాలువలను పట్టించుకోలేదు. దీంతో పిచ్చిమొక్కలతో నిండిపోయాయి. ఫలితంగా ఎక్కడకక్కడే గండ్లు పడుతున్నాయిన. కొత్త ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేయకపోవడంతో సిబ్బంది తమ సొంత నిధులను వెచ్చించిన పరిస్థితులు నెలకొన్నాయి. చిన్నపాటి గండ్లు పడితే అధికారులు సహాయంతో ఉద్చేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. కుడికాలువ పరిధిలో ఒకవైపు గండ్లు మరోవైపు శివారు భూములకు సాగునీరు పరిస్తిఇ ఏర్పడుతుంది. ఇప్పటికైనా కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు



**బాడంగి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు ప్రారంభ గ్రామ సభలలో సమీక్షించినాంశాలు పైనల్ గ్రామ సభలో నిర్వహించాల్సిన అంశాలు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గుర్తించాల్సిన పనులు సమీక్ష నిర్వహించటం జరిగింది. ఇందులో ఎపిఒ సాంకేతి సహాయకులు పాల్గొన్నారు. ఈ సమీక్ష ఎంపిడివో ఎస్.రామకృష్ణ నిర్వహించారు.

# ఆసక్తి గల అభ్యర్ధులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలి




**కురుపాం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** నూతన మద్యం పాలసీ విధానం 2024-26 దరఖాస్తు గడువు అక్టోబర్ 9 సాయంత్రం వరకు ఉందని ఆసక్తిగల అభ్యర్థులు నిర్దేశించిన గడువులోగా నాన్ రిపండబుల్ డిడి గుర్తింపు దృవీకరణ పత్రాలతో కురుపాం ఎక్సైజ్ కార్యాలయంలో సమర్పించాలని ఎక్సైజ్ ఎస్.ఐ జె.రాజశేఖర్ కోరారు. కురుపాం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస మండలానికి చెందిన ఆరు షాపులుకు సోమవారం సాయంత్రం నాటికి నలబై రెండు దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు.

# తేడాలుంటే చర్యలు తప్పవు : సబ్ కలెక్టర్



**గరుగుబిల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** ఈ గ్రాప్ నమోదు వివరాలపై తేడాలు ఉంటే చర్యలు తప్పవని పార్వతీపురం సబ్‌కలెక్టర్ అనుతోష్ శ్రీవాత్సవ హెచ్చరించారు. సోమవారం గరుగుబిల్లిలో ఈ క్రాప్ నమోదును పరిశీలించారు. ఈ సంద ర్భంగా రైతుల నుంచి సమాచారాన్ని సేకరించారు. వ్యవసాయశాఖ సిబ్బంది నిర్వహించిన ఏ గ్రాప్ పరిశీలనకు కొన్ని గ్రామాలు గుర్తించాం ప్రత్యేక యాప్ చేస్తాం గతంలో రైతులు వేసిన పంట ఒకరకమైతే ఈ గ్రాప్లో మరో పంట నమోదు చేయరాదు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారిని రేగిడి విజయబారతి 16032 ఎకరాల్లో ఈ గ్రాప్ పూర్తయిందన్నారు. 15వేలు ఎకరాల్లో వరి, 1032 ఎకరాల్లో ఉంటే ఆయిల్ పంప్ కాయగూరల పంటలు అవుతున్నట్లు వివరించారు. సిఎం కిసాన్ కింద 18వ విడతలో ఎనిమిది వేలు మందికి రెండు వేల రూపాయలు చొప్పున మంజూరైనట్లు చెప్పారు. ఇకవైసి కరువు పెంచినట్లు వెల్లడించారు. ఈ పరిశీలనలో వ్యవసాయశాఖ సిబ్బంది వంశీకృష్ణ కావ్య పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

# మనవైభవాన్ని చాటి చెప్పే విధంగా విజయనగరం ఉత్సవాలు



**విజయనగరం, అక్టోబర్ 7 ప్రభాతవార్త ప్రతినిధి :** విజయనగరం వైభవాన్ని, సంస్కృతిని చాటి చెప్పి విధంగా ఉత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర ఎస్.ఆర్.ఐ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చెప్పారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, జాయింట్ కలెక్టర ఎస్.సేతు మాదవన్‌తో కలిసి సోమవారం పట్టణంలోని ఉత్సవ వేడుకలను పరిశీలించారు. మంత్రి ముందుగా శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఆయనకు ఆలయ పూజారులు అధికార లాంఛనాలతో స్వాగతం పలికారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణాన్ని, క్యూలైన్లు మంత్రి పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం హుకుంటపేట వెళ్ళారు. అక్కడ సిరిమానును తయారీని మంత్రి పరిశీలించారు. పూజారులతో చర్చించారు. సిరిమానుని అమ్మవారి ఆలయం దగ్గరికి వీలైనంత వేగంగా తరలించాలని మంత్రి కోరారు. ఇరుసుమాను, రధాలను కూడా మంత్రి పరిశీలించారు. అనంతరం మెగా ఈ వెంట్ జరిగే అయోధ్య మైదానానికి మంత్రి చేరుకున్నారు. 13,14 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే మెగా ఈవెంట్‌పై సంబందిత వేదికల ఇన్‌చార్జిలతో చర్చించారు. ఈవెంట్ భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సందరభంగా మంత్రి కొండపల్లి మీడియాతో మాట్లాడుతూ మన జిల్లా వైభవాన్ని చాటిచెప్పే విధంగా విజయనగరం ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సిరిమానోత్సవానికి సంబందించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా పక్కా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 14వ తేదీన యువత, ప్రేక్షకులు మెచ్చే విధంగా మెగా ఈవెంట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఆహ్వానించామని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ భక్తులందరూ అమ్మవారిని దర్శించుకునేలా ఈ ఏడాది ఉచిత దర్శన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా రెండు రోజుల్లో విఐపి దర్శనాలకు సంబందించి ఉదయం, సాయంత్రం మాత్రమే తక్కువ సమయంలో విఐపి దర్శనాలు అయ్యేట్లు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఈ పర్యటలో జెసి ఎస్.సేతుమాధవన్, డిఆర్ఓ ఎస్.డి.అనిత, ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ త్రినాధరావు, ఆర్డీఓ డి.కీర్తి, ఈఓ డి.వి.వి ప్రసాదరావు, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, డిఆర్‌డిఎ పిడి కల్యాణ చక్రవర్తి, ఆర్‌అండ్‌బి ఎస్.ఈ క్రాంతిమతి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులతో కలియుగ దైవదర్శనం : మంత్రి



**సాలూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతిలో బ్రహ్మోత్సవాలలో భాగంగా మహిళా శిశు గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి కుటుంబ సభ్యులతో కలిసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. సోమవారం ఉదయం అక్కడికి చేరుకున్న మంత్రి సంధ్యారాణికి టిడిపి అధికారులు అర్చకులు సాధారంగా స్వాగతం పలికారు. దేవస్థాన వేద పండితులు మంత్రి కుటుంబ సభ్యులకు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

# వీధిలైట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**సాలూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** కొత్తగా వచ్చిన మున్సిపల్ కమిషనర్‌గా చెక్కా సత్యనారాయణ పట్టణ అభివృద్ధిపై అప్పుడే దృష్టి పెట్టారు అందులో భాగంగా కొన్ని వార్డుల్లో విద్యుత్ స్తంభ దీపాలు వెలగకపోవడంతో రాత్రి పూట వార్డు ప్రజలు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని స్వయంగా సోమవారం ఉదయం 28,29 వార్డుకు వెళ్ళి ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో వీధిలైట్లు దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఇలాగే మున్సిపాలిటీ అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని వాటిపై కూడా ఇదే జోష్‌తో పరిష్కార మార్గం చూపెడతారని పట్టణ ప్రజలు గట్టిగా కోరుతున్నారు.

# తూటికాడ కషాయం తయారీపై అవగాహన



**బాడంగి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండలంలో బీమవరం గ్రామంలో టి.సత్యనారాయణ పొలంలో సుడి దోమ ఎక్కువగా ఉండటం వల్ల తూటికాడ కషాయం తయారు చేయడం జరిగింది. పది కేజిలు కాడ ఆకు 15 లీటర్ల ఆవు మూత్రం నాలుగు పొంగులు వచ్చేవరకు మరగ నియ్యాలి తయారైన మిశ్రమాన్ని 24 గంటలు చల్లారిన తరువాత ఒక ట్యాంకుకి లీటర్ చొప్పున ఈ తూటే కాడ కషాయం పిచికారి చేయాలని ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ తులసి ఎల్.వన్ ఈశ్వరరావు, ఐసిఆర్‌పి గౌరమ్మ కుమారి, అన్నపూర్ణ, రైతులు హాజరు కావడం జరిగింది.

# మహాలక్ష్మి అవతారంలో పూజలందుకున్న దుర్గమ్మ



**లక్కవరపుకోట, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండలంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మ వారి మహాలక్ష్మి అవతారంలో దుర్గమ్మ పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎల్.కోట మండల కేంద్రంలో సీతారామాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో ఉదయం సాయంత్రం అమ్మవారికి వేద పండితులు అక్కాజోష్యుల శ్రీహరిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహలక్ష్మి అవతార విశేషాలను భక్తులకు తెలియజేశారు.

# ఎమ్మెల్యే కళా వెంకటరావుకు పండుగ ఆహ్వానం



**చీపురుపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** విజయనగరంలో జరగనున్న శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి మూడు రోజల పండుగ ఉత్సవాలకు కుటుంబ సభ్యులతో హాజరు కావాలని ఆలయ అధికారులు చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు కలిసి సోమవారం నాడు పత్రికను అందజేశారు. ఈ నెల 13, 14, 15 తేదీలలో విజయనగరంలో జరగనున్న శ్రీశ్రీశ్రీ పైడితలి అమ్మవారి ఉత్సవాలకు ఎమ్మెల్యే కళా వెంకట్రావు కుటుంబ సభ్యులతో పాటు హాజరై పండుగ వేడుకల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా ఆలయ అధికారులు కళా వెంకట్రావుని కోరారు.

# అక్రమంగా నిల్వ చేసిన పిడిఎస్ బియ్యం స్వాధీనం



**గరుగుబిల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** మండలంలోని మరుపెంట పంచాయతీ పరిధిలోని గొల్లవాని వలస గ్రామ సమీపంలోని గొడౌన్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన పి.డి.ఎస్ బియ్యం 480 బియ్యం బస్తాలను (27కేజిలు) సోమవారం పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. గొల్లవానివలస గ్రామ సమీపంలోని గొడౌన్ బియ్యం అక్రమంగా న్వి చేసినట్లు అందిన సమాచారం మేరకు స్థానిక హెడ్ కానిస్టేబుల్ ఎస్.ఈశ్వరరావు, ఎస్.రాముల ఆధ్వర్యంలో దాడులు నిర్వమించి బియ్యంను స్వాదీనం చేసుకున్నారు. స్వాదీనం చేసుకున్న బియ్యంను మండల రెవెన్యూ పరిశీలకులు మండంగి కృష్ణ, గ్రామ రెవెన్యూ అధికారి ఉద్దవోలు కరుణాకర్‌లకు అప్పగించారు. ఈ మేరకు పిడిఎస్ బియ్యంను అక్రమంగా నిల్వ చేసిన ముగ్గురు వ్యక్తులపై 6ఎ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులుతెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది మందరాడ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ రైడింగ్ చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదు

## - కొత్తూరు సిఐ ప్రసాద్



**కొత్తూరు, అక్టోబర్ 7,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన కొత్తూరు నాలుగురోడ్ల కూడలిలో సోమవారం సాయంత్రం ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు.ప్రధానంగా ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని కొత్తూరు సిఐ చింతాడ ప్రసాద్ స్థానిక విలేకర్లకు తెలియజేసారు.రాత్రిసమయాల్లో తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపడుతూ పెండింగ్ పెనాల్టీలు ఉన్న వాహన చోదకులతో వేలాది రూపాయలను చలానా రూపంలో కట్టించారు. అలాగే అనుమానం ఉన్న వాహనాలను సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. ఎటువంటి పత్రాలు లేకుండా రోడ్లపై వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.దీంతో పాటు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణీకులకు అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రధానంగా యువత ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు నడపరాదన్నారు. ఒకవేళ యువత పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే సంబంధిత తల్లిదండ్రులు స్టేషన్ కు వచ్చి సమాదానాలు చెప్పాల్సి ఉంటుందని పరోక్షంగా తల్లిదండ్రులకు హెచ్చరికలు జా రీచేసారు. వాహన తనిఖీల్లో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చింతాడ ప్రసాద్ తో సహా పలువురు కానిస్టేబుళ్ళు కూడా ఉన్నారు.

### పెరుగుతున్న నిత్యవసర ధరలను

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించాలి : సీపీఎం డిమాండ్

## - పేదవాడికి పెనుభారంగా మారిన నిత్యవసర సరకుల ధరలు
## - మార్కెట్లో మండిపోతున్న నిత్యవసర సరకుల ధరలు



**కొత్తూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న నిత్యవసర ధరలును తగ్గించేలా చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది.సోమవారం మండల కేంద్రమైన కొత్తూరులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు. సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు హద్దే లేదా? ఏలే వారికి బుద్దేలేదా అని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఎద్దేవా చేసారు.పెట్రోల్, డీజిల్, కూరగాయలు, నిత్యవసర ధరలు పెరిగి సామాన్య మద్య తరగతి నిరుపేద ప్రజానీకంపై తీవ్రమైన భారాలను వేస్తున్నారని .సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరల నియంత్రణ పెరిగిన డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్య వసరధరలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ల లాభాల కోసం దేశప్రజానీకంపై ధరలభారాలు వేస్తూ ప్రజలను ఇబ్బందులు పాలచేస్తున్న దని ఆయన ఆరోపించా రు. ధరలను అదుపు చేయటంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని పెరుగుతున్న నిత్యవసర ధరలను. వంటనూనెల,కూరగాయలు, నిత్యవసర ధరలు అదుపు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని లేకపోతే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఆయన హెచ్చ రించారు. నిత్యవసరధరలు పెరిగి ప్రజానీకం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మేము అధికారం లోకి వస్తే ధరలను అదుపులోకి తీసుకువస్తామని ఎన్నికల్లో ఊదరగొట్టిన పాలకులకు ప్రస్తుతం పెరుగుతున్న నిత్యవసర ధరలు తెలియవా అని సూటిగా ప్రశ్నించారు. ధరలు నియంత్రణ, ప్రజావ్యతిరేక విదానాలపై ప్రజానీకాన్ని సమీకరించి ఐక్య పోరాటాలు తీవ్రతరం చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిమ్మకఅప్పన్న, మోహనరావు, దుర్గారావు, గణపతి, తెల్లన్న తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న

# స్కూల్ ఆయాలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి




**సంతకవిటి, అక్టోబర్ 7, ప్రభాత వార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ ఆయాలకు (స్వీపెర్స్ ) పెండింగ్ వేతనాలు చెల్లించాలని, రాజకీయ వేధింపులు, తొలగింపులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్మిక నేత సిహెచ్ , రామ్మూర్తి నాయుడు సంతకవిటి మండల కేంద్రంలో పి,రాంబాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిమాండ్ చేశారు సంతకవిటి హైస్కూల్ ఆవరణలో జరిగిన సమావేశం ఉద్దేశించి రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ గత ఆరు మాసాలుగా వేతనాలు బకాయి ఉండటం తో వారి వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని మరోపక్క అనేక స్కూల్లో రాజకీయ వేధింపులతో ఆయాలపై ఒత్తిడి చేసి తొలగింపులు గురి చేస్తున్నారని వీటిని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలలో గత తొమ్మిది సంవత్సరాల నుండి పాఠశాల ఆవరణ మరియు బాత్రూం శుభ్రపరచడానికి ప్రభుత్వం ఆయాలను నియమించిందనీ, వేలకు కనీస వేతనాలు గానీ పీఎఫ్ గానీ ఈఎస్ఐ గాని ఉద్యోగ భద్రత వంటి కనీస సౌకర్యాలు కూడా అమలు చేయకుండా వీళ్ళతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నాయని తీవ్రంగా విమర్శించారు ,వీరికి గత ప్రభుత్వం నెలకు 6000 రూపాయలు ఇస్తూ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు రోజుకు నాలుగు సార్లు బాత్రూంలో శుభ్రం చేస్తూ పనిచేయాలని నిబంధనతో చెప్పారు .కానీ స్వఛభారత్ లో భాగంగా ఆయాలు కాకుండా కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూపం 11500 ఇవ్వాల డిమాండ్ అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయడం వలన 100 నుండి 300 మంది వరకు పిల్లలు ఉండడం వలన దీనికి ఒక ఆయాతో పని చేయించడం చాలా ఇబ్బందికరంగా ఉంది .ఎందుకంటే గత ప్రభుత్వంలో పాఠశాలలో బాత్రూంలో సంఖ్య రెండు లేక మూడు ఉండేవి ఇప్పుడు ఆ రెండు ఎనిమిది వరకు మరియు 12 బాత్రూంలో హైస్కూల్లో ఇంకా ఎక్కువగా ఉన్నాయి విలీనం చేయడం వలన జిల్లాలో 100దాటిన పిల్లలకు ఒక ఆయాను నియమించడం వలన పనిచేయని పరిస్థితుల్లో కార్మికులు ఆందోళన చెందుతున్నారు .అలాగే ఆయాలు ఏదైనా రోగం వచ్చి ఆసుపత్రికి వెళ్లాలంటే పాఠశాలలో సెలవు కూడా ఇవ్వని పరిస్థితి కొన్ని పాఠశాలలో వాటర్ ట్యాంకులు లేక వాటర్ బయట నుండి బిందెలతో తీసుకొని బాత్రూం లో రోజు కూడా శుభ్రం చేస్తున్నారు. ఇలాంటి పేద మహిళలు రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నారు, కానీ వీరుపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ప్రభుత్వం విళ్ళ సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుచున్నాము.

**డిమాండ్స్ :** రాజకీయ వేధింపులను తక్షణమే అరికట్టాలి. పెండింగ్లో ఉన్న పాత వేతనాలు వెంటనే విడుదల చేయాలి .ప్రతి 100 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలి. నెలలో ఒకసారి మెడికల్ లీవ్ మంజూరు చేయాలి. 108 జీవో ప్రకారం 11,500 జీతం ఇవ్వాలి. గుర్తింపు కార్డుమరియు నాణ్యమైన యూనిఫాం ఇవ్వాలి. 2015 నుండి పని చేస్తున్న వారిని ఏ కారణం చేత తొలగించకుండా కొనసాగించాలి. అమ్మ ఒడి నుంచి కాకుండా ప్రత్యేకంగా టాయిలెట్ మెయింటెన్స్ కింద బడ్జెట్ కేటాయించాలి. ఈ సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులు రాంబాయి, పద్మా, సూరమ్మ, కరుణ, రవన్మమ, లక్ష్మి, నారాయణమ్మ పాల్గొన్నారు.

# సీది గ్రామంలో విశ్రాంత సైనికులకు ఘన సన్మానం



**పాతపట్నం, అక్టోబర్ 7, ప్రభాత వార్త :**

పాతపట్నం మండలం సిది గ్రామంలో అజాద్ యూత్ అసోసియేషన్, సుబేదార్ మేజర్ చిన్నాల పాపారావు అధ్యక్షతన నిర్వహించిన విశ్రాంత సైనికుల సన్మాన సభకు ముఖ్యఅతిథిగా పాత పట్నం మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు టంకాల రామారావు హాజరయ్యారు. సిది గ్రామం నుండి భారత ఆర్మీ లో టెక్నికల్ విభాగంలో సేవలు అందించిన సుబేదార్ లాల్ కిరణ్ 2024 ఫిబ్రవరి లో రిటైర్ అయ్యి 28 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నారు. హవల్దార్ రావాడ శ్యాంసుందర్, భారత ఆర్మీలో సిగ్నల్ విభాగంలో 22 ఏళ్ళు సేవలు అందించి ఫిబ్రవరి 2024 లో పదవీ విరమణ చేశారు, అలాగే హవల్దార్ బొజ్జ శంకర్ 21 ఏళ్ళు సేవలు అందించి ఫిబ్రవరి 2024 లో పదవి విరమణ చేసిన ఈ ముగ్గురికి ఘనంగా సత్కరించి సన్మానించి మేమేంటోలను అందించారు ఈ సందర్భంగా అజాద్ యూత్ అసోసియేషన్ సభ్యుడు మాట్లాడుతూ ఒక సగటు మనిషి తను ఉద్యోగం చేసుకుంటూ సాయంత్రానికి ఇంటికి వచ్చే కుటుంబ సభ్యులతో సహా ఆనందంగా గడిపి హాయిగా నిద్రపోతాడు కానీ ఆర్మీలో పనిచేసిన సైనికుడు కుటుంబాలకు దూరంగా ఉంటూ ఈ దేశ పౌరుల ప్రాణ రక్షణకు తన ప్రాణాలను లెక్కచేయకుండా, మనందరం హాయిగా నిద్ర పోవడానికి వాళ్ళు జీవితాలను పణంగా పెట్టి మైనస్ 24 డిగ్రీల గడ్డకట్టిన మంచులో అలాగే 55 డిగ్రీల ఉష్ో?గ్రతల్లో వారు సేవలు అందిస్తూ వారి ప్రాణాలను పణంగా పెట్టి దేశ పౌరుల కోసం పనిచేస్తున్న అలాంటి సైనికులను మనం సత్కరించడం ఆనందదాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు, అజాద్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోల్ఫ్ టోర్నీలో అంగద్ చీమా విజయం

**టెక్కలి అక్టోబర్ 7, ప్రభాత వార్త :**

అత్యంత ప్రతిష్టాత్మక ది ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (పీజీటీఐ), విశాఖలోని ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించిన 'వైజాగ్ ఓపెన్ 2024' గోల్ఫ్ టోర్నమెంట్‌లో చండీగఢ్ గోల్ఫ్ క్రీడాకారుడు అంగద్ చీమా మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. రూ.15 లక్షల చెక్కును అందుకున్నారు. రెండో స్థానంలో పాట్నాకు చెందిన అమన్ రాజ్ నిలిచారు. మూడో స్థానాన్ని బెంగుళూరుకు చెందిన ఆర్యన్ రూపా ఆనంద్, గురుగ్రామ్ కు చెందిన కార్తిక్ శర్మ గెలుచుకున్నారు.

# ఉనికి కోసమే ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు

## - టిడిపి సీనియర్ నాయకులు తమ్మినేని



**ఆమదాలవలస, అక్టోబర్ 7, ప్రభాత వార్త :**

ఉనికి కోసమే ఎమ్మెల్యే కూన రవికుమార్ పై లేనిపోని ఆరోపణలు చేయడం అర్థరహితమని సీనియర్ టిడిపి నాయకులు, లీగల్ సెల్ కార్యదర్శి తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. సోమవారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే కూన రవికుమార్ పై లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆరోపించారు. ఎమ్మెల్యే రవికుమార్ పై వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం జోనల్ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ లిక్కర్ మాఫియా, ఇసుక దందాలు చేస్తున్నారని లేనిపోని ఆరోపణలు చేసి తన ఉనికిని కాపాడుకోవడానికి ఆరో పణలు చేయడం తగదని హెచ్చరించారు. ఇసుక దందాలు, భూ దందాలు, లిక్కర్ మాఫియా గత వైకాపా ప్రభుత్వంలో జరిగాయని, అప్పుడు మీరు నోరు మెదపక ఇప్పుడు లేనిపోని ఆరోపణ చేయడం తగదని అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యే రవికుమార్ పై తప్పుడు ఫిర్యాదులు చేసావని, మీ వైకాపా ప్రభుత్వంలో ఒక్కటి కూడా రుజువు కాలేదని ఇది గ్రహించాలని హితువు పలికారు. ఆముదలవలస నియోజకవర్గం వైకాపా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టడానికి లేనిపోని ఆరోపణలు ఎమ్మెల్యే రవికుమార్ పై చేసి అధిష్టానం మెప్పు పొందడానికి ఇలాంటి ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని అప్పుడు ఏమీ చేయలేని జోనల్ ఇంచార్జ్ ఎమ్మెల్యే రవికుమార్ పై నోటికి వచ్చినట్లు ఆరోపిస్తే ప్రజలే మిమ్మల్ని ఛీ కొడతారని అన్నారు. గతంలో ఎమ్మెల్యే రవికుమార్ పై చాలా ఆరోపణలు చేశావని, మీ వైకాపా ప్రభుత్వంలో ఒక్కటైన రుజువు చేయగలిగావా అని ప్రశ్నించారు. లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. జనాధారణ కలిగిన నాయకుడు కూన రవికుమార్ అని అలాంటి వ్యక్తిపై ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరని అన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ మచ్చలేని చంద్రుడు లాంటివాడిని అలాంటి వ్యక్తిపై ఆరోపణలు చేయడం తగదని బీఅన్నారు. ఈ కార్యక్రమంలో బి.వి. రమణమూర్తి (కొండబాబు) తంగి గురయ్య, జీడి ప్రసాద్, మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న శాస్త్రీయ సంగీత గాన కచేరి






**ఇచ్ఛాపురం , అక్టోబర్ 07, ప్రభాత వార్త :**

స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో దసరా దేవి శరన్నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణం సాంస్కృతిక వేదికపై మహతి సాంస్కృతిక కళాసేవ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కళాకారులు బెంగళూరు వాస్తవ్యులు పట్టాభి రామ పండిట్ తనదైన శైలిలో గాత్ర విన్యాసాలని శ్రోతలను ప్రేక్షకులను ఎంతో మంత్ర ముగ్దులను చేసారు. వాతాపి గణపతిం భజే అంటూ మొదలుపెట్టి ఎందరో మహానుభావులు, త్యాగరాజు స్వామి, ముత్తుస్వామి, పురందరదాసు మరియు దేవి స్తోత్రాలు గానం చేసి అందరినీ మైమరిపింప చేశారు. వయోలిన్ సహకారం ఆముదలవలస ఉషవానిపేట వాస్తవ్యులు ఆల్ ఇండియా రేడియో ఏ గ్రేట్ కళాకారులు బ్రహ్మశ్రీ మావుడూరు సత్యనారాయణ శర్మ, మ ృదంగ సహకారం అదే గ్రామానికి చెందిన ఆల్ ఇండియా రేడియో విశాఖపట్నం ఏ గ్రేడ్ ఆర్టిస్ట్ బ్రహ్మశ్రీ మావుడూరు సూర్యప్రసాద్ శర్మ, కంజీర సహకారం కవిటి మండలం చండీ పుట్టుక వాస్తవ్యులు గొణప లక్ష్మణమూర్తి, ఘటం సహకారం చలపరాయి వినోద్ కుమార్ సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ, ఎంపీపీ బోర పుష్ప, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నర్తు నరేంద్ర యాదవ్, జనసేన నాయకులు దాసరి రాజు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ప్రతినిధి పిలక సంతోష్, తెలుగు యువత అధ్యక్షులు కాళ్ళ జయదేవ్ యాదవ్, కౌన్సిలర్ కాళ్ల దిలీప్ కుమార్, వైస్ ఎంపీపీ వివేకనంద రెడ్డి, సర్పంచ్ నర్తు వరప్రసాద్, సర్పంచ్ కాయ భీమసేన్, చలపరాయి ఏకాంబర రావు, నర్తు లక్ష్మణరావు, మరియు స్వేఛావేతి ఆలయ అభివ ృద్ధి కమిటీ సభ్యులు, ఇచ్ఛాపురం కవిటి కంచిలి సోంపేట కళాకారులు పాల్గొన్నారు. అనంతరం మహతి సాంస్క ృతిక కళా సేవా సంస్థ, స్వేఛావేతి ఆలయ అభివ ృద్ధి కమిటీ, విశ్వహిందూ పరిషత్ ఇచ్ఛాపురం శాఖ, చైతన్య భజన బ ృందం ఆధ్వర్యంలో కళాకారులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహతి సాంస్క ృతిక కళ సేవా సంస్థ సలహాదారులు తిప్పన దాలయ్య రెడ్డి, ఎస్ఎంఎస్ కే అధ్యక్షులు రంగాల జానకి రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్తు గంగయ్య మాస్టర్, ప్రధాన కార్యదర్శి తిప్పన ధనంజయ రెడ్డి, ఉప కార్యదర్శికారింగి తులసయ్య రెడ్డి, కోశాధికారి కొప్పల హేమంత్, ఉప కోశాధికారి కారింగి త్రినాథ్ రెడ్డి, సలహాదారులు బోర రామారావు రెడ్డి, గుజ్జు కూర్మరావు, కరగాన లక్ష్మీనారాయణ, బచ్చు మోహన్, మణి కుమారి, చిన్న గురుస్వామి, ఎంకే రావు, బుగత జగన్, మోహన్ రావు ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యే... విద్యార్థులకు ఊతం : జిసిడిఓ



**వీరఘట్టం అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

వృత్తి విద్య విద్యార్థులకు ఊతం ఇస్తుందని ఆ దిశలోనే విద్యార్థులు పయనించాలని జిసిడిఓ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిడ్డిక సోంబర అనుమతితో పిఎమ్ శ్రీ వృత్తి విద్యా కోర్సులో భాగంగా దసరా సెలవుల్లో పదవ తరగతి విద్యార్థులకు పదిరోజుల పాటు ఇంటర్నషిప్ ప్రోగ్రాం ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆటోమోటివ్ ట్రేడ్ విభాగంలో పది మంది విద్యార్థులు, అపరల్ ట్రేడ్ విభాగంలో పది మంది విద్యార్థులు పాల్గొంటున్నారన్నారు. ఈ కార్యక్రమం అమలు జరిగే విధానం పరిశీలన నిమిత్తం జిల్లా బాలికా విద్యా అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు, అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ హరి ప్రసాద్‌లు కార్యక్రమం అమలు జరిగే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. వృత్తి విద్య ద్వారా విద్యార్థులు నైపుణ్యాలను నేర్చుకుని జీవితంలో గొప్పగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంను వృత్తి విద్యా ఉపాధ్యాయులు ఆర్ కుమారి, టి.ఈశ్వరిలు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిసిఎస్ సబ్ ఇన్‌స్పెక్టర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 7, ప్రభాత వార్త :**

శ్రీకాకుళం జిల్లా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కె. కృష్ణ ప్రసాద్ సోమవారం జిల్లా పోలీసు కార్యా లయంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అంద జేశారు. కృష్ణ ప్రసాద్ శ్రీకాకుళం విఆర్ నుంచి సిసిఎస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్ళేరు.

# దేవ్ ఎక్సెలెరేటర్ డిఆర్‌హెచ్‌పీ దాఖలు

**గార, అక్టోబర్ 7, ప్రభాత వార్త :**

ఐపిఓ ద్వారా నిధులను సేకరించేందుకు దేవ్ ఎక్సెలెరేటర్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి దాఖలు చేసింది. దేవ్ ఎక్సెలెరేటర్ లిమిటెడ్ ఉమేష్ ఉత్తమ్‌చందానీ, పార్త్ షా, రుషిత్ షా & దేవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్ ద్వారా ప్రమోట్ చేయబడింది.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన

**ఆమదాలవలస, అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

ఆమదాలవలస నియోజకవర్గంలో గల నాలుగు మండలాలలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టడం కోసం రోడ్డు పనులు చేపట్టుటకు 3243.90 కోట్లు నిధులు ప్రభుత్వ నుంచి మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆమదాలవలస మండలానికి 96 పనులకు 883.04 లక్షలు, పొందూరు మండలానికి 81 పనులకు 1449.00 లక్షలు, సరుబుజ్జిలి మండలానికి 60 పనులకు 376.45 లక్షలు బూర్జ మండలానికి 70 పనులకు 535.90 లక్షల రూపాయలు నిధులు మంజూరనట్లు తెలియజేశారు. ఈ నిధులు విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# బెంబేలెత్తిస్తున్న విష జ్వరాలు



**సరుబుజ్జిలి, అక్టోబర్ 07 (ప్రభాతవార్త) :**

మండలంలో ఆయా గ్రామాలలో సకాల విష జ్వరాలు బెంబేలెక్కిస్తున్నాయి. ఆరోగ్య వైద్య సిబ్బంది సూచనల మేరకు పరిసర ప్రాంతాల్లో ఎలాంటి మురికి నీరు నిల్వలు ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. మురికి నీటిపై దోమల కాటు వలన మలేరియా డెంగు లాంటి తీవ్ర విష జ్వరాలు, డయేరియా వంటి రోగాలకు గురిఅయ్యే అవకాశం ఉంది అని అన్నారు మండల కేంద్రంలో గల చింతాడ పేట వీధిలో పలువురికి జ్వరాలు విరోచనాలు అవడం వలన వైద్య సిబ్బంది కి తెలియజేయడంతో తక్షణమే స్పందించి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి ఏఎన్ఎం జి.పద్మ ఆశ వర్కర్ ఈ నిర్మల రోగాల బారిన పడిన వ్యక్తులకు రక్త పరీక్షలు చేసి దానికి సంబంధించిన ఔషధాలను పంపిణీ చేశారు. సకాల విష జ్వరాలకు డయేరియా వంటి రోగాలు సంభవించే అనుమానం వస్తే వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ వైద్యాధికారులకు సంప్రదించవలెనని కోరారు.

శ్రీకాకుళం వార్త



# ప్రజా పిర్యాదులపై చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలి

## - మీ కోసం కార్యక్రమానికి 51 వినతలు



**శ్రీకాకుళం అక్టోబర్,07, ప్రభాత వార్త :**

ప్రజా పిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి,చట్ట పరిధిలో త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. సకాలంలో బాధితులకు న్యాయం చేయా లని, సంతృప్తి చెందేలా పిర్యాదులు పరిష్కరించాలన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి,వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు. ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా అర్జీ దారులు వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పీ అధికారులు ఆదేశించారు. ప్రజా పిర్యాదులు స్వీకరణ, పరిష్కార నిర్వహణ కార్యక్రమంలో 51 వినతలు స్వీకరించారు.

# ప్రజలకు మంచి సేవలు అందించండి

## - మండల తెలుగుదేశం పార్టీ నాయకులు



**కంచిలి, అక్టోబర్7, ప్రభాత వార్త :**

కంచిలి మండల ప్రజలకు మంచి సేవలు అందిం చాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాల యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ఎన్.రమేష్ కు పూల బొక్కేయలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిని రామా రావుతో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వయంగా పాల్గొని

# వినతులను స్వీకరించిన ఎమ్మెల్యే బగ్గు



**సారవకోట, అక్టోబర్7, ప్రభాత వార్త :**

సారవకోట తహశీల్దార్ గారి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'మీ-కోసం' (ప్రజా సమస్యల పరి ష్కార వేదిక) (గ్రీవెన్స్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన వివిధ శాఖలకు సంబంధిం చిన అర్జీలను స్వయంగా స్వీకరించి, సంబంధిత అధికా రులకు సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి



## ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

**సారవకోట, అక్టోబర్ 7, ప్రభాత వార్త :**

సారవకోట మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క సభ్యులు పంచాయతీ వ్యవస్థ పనితీరు తెలుసు కోవాలని, పంచాయితీ నిర్వహణ గురించి అవగాహన కల్పించుకోవాలన్నారు. వీటి పట్ల అవగాహన పెంపొందించుకునేందుకు ఇది సరైన వేదిక అని, ఈ రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి అవగాహనతో పంచాయితీల్లో సభ్యుల ప్రమేయం పెరగాలని ఆకాంక్షించారు.

# పలాస-విజయవాడ బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**కాశీబుగ్గ, అక్టోబర్7, ప్రభాత వార్త :**

శ్రీకాకుళం జిల్లా పలాస ఆర్టీసీ డిపో నుంచి నూతన ఆర్టీసీ బస్సును సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్డిఏ కూటమి ప్రభుత్వ హయాంలో పలాస నుంచి నూతన బస్సు సర్వీస్‌ను రాష్ట్ర రాజధాని విజయవాడకు నడపడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశాన్ని ఇటు భవాని స్వాములు అటు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం పలాస ఆర్టీసీ డిపో ఆవరణంలో ఆమె మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పి.విటల్ రావు, దువ్వాడ శ్రీకాంత్, సూర్యనారాయణ, బి.నాగరాజు, ఎస్.నవీన్, టి.నరసింహమూర్తి, కె.శంకర్, జె.మల్లీ, ఎం.శ్రీను, ఆత్మరావు, డి.శంకర్, కె.సురేష్, టి.గంగారం, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ సిటీగా శ్రీకాకుళం : కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 7, ప్రభాత వార్త :**

శ్రీకాకుళం నగరాన్ని స్వచ్ఛ సిటీగా మార్చేందుకు కృషి చేయాలని, ప్రజలతో ముడిపడి ఉన్న పారిశుధ్య వ్యవస్థపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని శ్రీకాకుళం నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మున్సిపల్ అధికారులతో సోమవారం సాయంత్రం ఆయన సమీక్ష నిర్వహించారు. నగరపాలక సంస్థ పరిధిలోని పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని, అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యతలను ముందుగా గుర్తించాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రాత్రి వేళల్లో పారిశుధ్య నిర్వహణ పనులు మరింత మెరుగు పడాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటామని స్పష్టం చేశారు. శానిటేషన్ డ్రైవ్ సరిగ్గా జరగడం లేదనే ఫిర్యాదు ఒక్కటి కూడా రాకూడదని, అలాంటి చోట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. చెత్తను విచక్షణా రహితంగా వేయకూడదని ప్రజలను ఆలోచింప జేయాలన్నారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్లు, కార్పొరేషన్ ఆదాయ వ్యయాలపై ఆయన ఆరా తీశారు. చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను గుర్తించి డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇంటింటి చెత్త సేకరణ పూర్తిగా జరిగేలా 'డస్ట్‌బిన్ ఫ్రీ సిటీ'గా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో కమిషనర్ పివివిడి ప్రసాదరావు, మున్సిపల్ ఇంజనీర్ పీవి.గంగాధరరావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పి.సుధీర్ కుమార్, టీపీఓ ఉమా మహేశ్వరరావు, హార్టికల్చర్ ఏడి పి.ప్రసాద్, వై.శివ శంకర్, పలువురు ఇంజనీరింగ్ అధికారులు హాజరయ్యారు.

8-9pg10exQ.qxd:8-9pg10exQ.qxd 1/1/02 6:14 AM Page 1



# టాప్ జట్లకు లంక షాక్




## భారత్ సహా అగ్ర జట్లపై సంచలనాలు

## వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌లో 3వ స్థానం

**న్యూఢిల్లీ:** ఒకప్పుడు ఏ ప్రధాన ఇంటర్నేనల్ క్రికెట్ టోర్నీ జరిగినా శ్రీలంక జట్టు టైటిల్ ఫేవరెట్లలో ఒకటిగా ఉండేది. కాని దిగ్గజాలు కుమార సంగక్కర, మహేల జయవర్ధనే, తిలకరత్నే దల్షాన్, అజంతా మెండిస్, లసిత్ లింగ్‌లు రిటైర్మెంట్ అనంతరం లంక తన వైభవాన్ని క్రమంగా కోల్పోయింది. స్టార్ క్రికెటర్లు ఒక్కొక్కరుగా రిటైర్ కావడం వల్ల జట్టు బలహీన పడింది. ఆ తర్వాత వచ్చిన ప్లేయర్లు అంచనాలకు తగినట్టు రాణించ లేకపోయారు. జట్టులో సమన్వయం లోపం స్పష్టంగా కనిపించేది. వరల్డ్ కప్‌లో గ్రూప్ స్టేజీ దాటడం కూడా కష్టమైపోయింది. గత కొన్నేళ్లుగా ఇదే తంతు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. అంతర్జాయతీయ క్రికెట్‌లో శ్రీలంక మళ్లీ బలపడు తోంది. కొన్నేళ్లుగా చిన్న టీమ్‌లపై కూడా గెలవడా నికి చెమటోడ్చిన లంక, ఇప్పుడు బలమైన జట్లను చిత్తు చేస్తోంది. ఈ విధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో ఇటీల శ్రీలంక సంచలన ప్రదర్శన చేస్తోంది. బల మైన జట్లకు షాకిస్తూ విజయాలను అందుకుం టుంది. కొన్నినెలల్లోనే వరుసగా భారత్, ఇంగ్లండ్, న్యూజిలాండ్‌పై సంచలన విక్టరీలు సాధించింది. 27 ఏళ్ల తర్వాత భారత్‌ను ఓడించింది. ఈ ఏడాది అగస్టులో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత్ శ్రీలంకలో పర్యటించింది. శ్రీలంక స్పిన్‌ని ఎదుర్కోలేక భారత్ సిరీస్‌ను కోల్పోయింది. మొదటి మ్యాచ్ డ్రా కాగా, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో శ్రీలంక విజయం సాదించింది. దీంతో టీమిండియాపై శ్రీలంక ఏకంగా 27 ఏళ్ల తర్వాత వన్డే సిరీస్‌ను సొంతం చేసుకుంది. ఇక అగస్టు, సెప్టెంబరులో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కోసం శ్రీలంక ఇంగ్లండ్‌లో అడుగు పెట్టింది. తొలి రెండు టెస్టుల్లో ఆతిధ్య జట్టు విజయం సాధించింది. శ్రీలంక 2-0తో సిరీస్ కోల్పోయింది. అయితే నామ మాత్రపు మూడో టెస్టులో లంక బలంగా పుంజు కుంది. 8 వికెట్లు తేడాతో ఇంగ్లండ్‌పై ఘన విజయం అందుకుంది. దశాబ్దం తర్వాత ఇంగ్లండ్ గడ్డపై శ్రీలంక విజయం రుచి చవిచూసింది. లాగే ఇటీవల సొంత గడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన రెండు మ్యాచ్ టెస్టు సిరీస్‌ని శ్రీలంక క్లీన్ స్వీప్ చేసింది. తొలి టెస్టులో 63 పరుగులు, రెండో టెస్టులో ఇన్నింగ్స్, 154పరుగుల తేడాతో విజయం సాధించింది. కివీస్‌పై దాదాపు 15 సంవత్సరాల తర్వాత లంకేయులు గెలుపు సాధిం చారు.

ఇక న్యూజిలాండ్‌పై టెస్టు సిరీస్ విజయంతో ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్ పాయింట్ల శాతాన్ని కూడా శ్రీలంక మెరుగుపరుచుకుంది. ఈ సిరీస్‌కు ముందు 49.9 గెలుపు శాతంతో 5వ స్థానంలో శ్రీలంక కివీస్‌పై క్లీన్‌స్వీప్‌తో 55.56 శాతానికిచేరి మూడో స్థానానికి ఎగబాకింది. దీంతో భారత్, ఆస్ట్రేలియాతో పాటు, వరల్డ్ టెస్టు ఛాంపి యన్‌షిప్ ఫైనల్ రేసులోకి వచ్చింది. ఈ సీజన్లో శ్రీలంకకు వరుసగాఇది మూడోవిజయం. మొత్తంగా 9మ్యాచ్‌ల్లో శ్రీలంక 5మ్యాచ్‌ల్లో నెగ్గింది.



# స్నూకర్ టోర్నీ విజేతగా పంకజ్

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ స్నూకర్ విజేతగా భారత్ నిలిచింది. భారత్ దిగ్గజ క్యూ స్పోర్ట్స్ (బిలియర్డ్స్- స్నూకర్) ప్లేయర్ పంకజ్ అద్వానీ అంతర్జాతీయ స్థాయిలో మరో టైటిల్ సాధించాడు. సింగపూర్‌లో ముగిసిన ఓపెన్ స్నూకర్ టోర్నమెంట్‌లో పంకజ్ అద్వానీ ఛాంపియన్‌గా నిలిచాడు. సింగపూర్‌కు చెందిన జాడెన్ ఓంగ్‌తో జరిగిన ఫైనల్లో పంకజ్ 5-1 (65-57, 62-46, 85-18, 15-66, 71-62, 75-11) ఫ్రేమ్‌ల తేడాతో విజయం సాధించాడు. సెమీ ఫైనల్లో పంకజ్ 4-3తో ప్రపంచ మాజీ స్నూకర్ ఛాంపియన్, థాయ్‌లాండ్‌కు చెందిన దెచావత్ పూమ్‌జేంగ్‌పై గెలుపొందాడు. ఐదు దేశాల నుండి మొత్తం 123 మంది ప్లేయర్లు ఈ టోర్నమెంట్‌లో పోటీపడ్డారు. వీరందరినీ అధికమించి టైటిల్ దక్కించుకుని విజేతగా నిలిచిన పంకజ్‌కు 11 వేల సింగపూర్ డాలర్లు (భారతన కరెన్సీలో 7 లక్షల రూపాయలు) ప్రైజ్ మనీగా లభించాయి. పుణేలో జన్మించి బెంగుళూరులో స్థిరపడ్డ 39 ఏళ్ల పంకజ్ తన కెరీర్‌లో వివిధ ఫార్మాట్లలో 27 ప్రపంచ టైటిల్స్‌ను సాధించాడు.




# భారత్‌కు ఎటిపి ఛాలెంజర్స్ డబుల్స్ టైటిల్

**న్యూఢిల్లీ:** అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఛాలెంజర్ డబుల్స్ టైటిల్‌ను భారత్ కైవసం చేసుకుంది. స్పెయిన్‌లో జరిగిన విలేనా ఓపెన్ ఎటిపి ఛాలెంజర్-100 టోర్నమెంట్‌లో భారత్‌కు చెందిన అనిరుధ్ చంద్రశేఖర్, నిక్కీ కలియంద పునాదా జోడీ విజేతగా నిలిచింది. ఫైనల్లో అనిరుధ్, నిక్కీ ద్వయం 7-6 (7/2), 6-4తో మొనాకోకు చెందిన రొమైన్ అర్నియోదో-స్పెయిన్‌కు చెందిన ఇనిగో సెర్వాంటెస్ జోడీపై గెలిచింది. 87 నిముషాలపాటు జరిగిన ఈమ్యాచ్‌లో అనిరుద్-నిక్కి నాలుగు ఎఎస్‌లు సంధించి, నాలుగు డబుల్ ఫాల్ట్‌లు చేశారు. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను రెండు సార్లు బ్రేక్ చేశారు. టైటిల్ గెలిచే క్రమంలో భారత జంట ఈ టోర్నీలో ఒక్క సెట్ మాత్రమే కోల్పోయింది. అనిరుధ్-నిక్కీ జోడీకి 6,845 యూరోలు (భారత్ కరెన్సీ ప్రకారం 6 లక్షల 31 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 100 ర్యాకింగ్ పాయింట్లు లభించాయి. 26 ఏళ్ల అనిరుధ్ ఈ ఏడాది మనకోర్ ఓపెన్, ఓల్‌రాస్ ఓపెన్ టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచి ఓల్‌రాస్ ఓపెన్, విలేనా ఓపెన్‌లలో టైటిల్స్ సాధించాడు.



## భారత్ మహిళల రగ్బీ టీమ్‌కు రజతం

**న్యూఢిల్లీ:** ఆసియా రగ్బీఎమిరేట్స్ సెవెన్స్ ట్రోఫీలో భారత్ మహిళల జట్టు రజత పతకం కైవసం చేసుకుంది. నేపాల్‌లో జరిగిన ఈ సెవెన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో భారత్ 5-7 పాయింట్ల తేడాతో ఫిలి ప్పీన్స్ చేతిలో ఓటమి పాలైంది. శిఖాయాదవ్ సారథ్యంలోని భారత్ జట్టు అంతకు ముందు సెమీ ఫైనల్లో 24-7 తేడాతో గువామ్‌పై గెలిచి పట్టికలో అగ్రస్థానంతో తుది పోరుకు చేరింది. భారత్ రగ్బీ ప్లేయర్లంతా సమష్టిగా సత్తా చాటారు. కఠిన ప్రత్యర్థులపై చక్కటి ప్రదర్శన కనపర్చడంతో రజత పతకం సాధించింది.

# మహిళల వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ విజయం




## స్కాట్లాండ్‌కు రెండో ఓటమి

### 11.4 ఓవర్లలో 100 పరుగుల టార్గెట్ ఛేదన

**న్యూఢిల్లీ:** మాజీ ఛాంపియన్ వెస్టిండీస్ జట్టు మహిళల టీ20 ప్రపంచ కప్‌లో తమ రెండో లీగ్ మ్యాచ్‌లో గెలుపు ఖాతా తెరిచింది. తొలి మ్యాచ్‌లో సఫారీ చేతిలో ఓడిన 2016 టీ20 వరల్డ్ కప్ ఛాంపియన్ తాజాగా గ్రూప్ బిలో జరిగిన పోరులో 6 వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌కు దిగిన స్కాట్లాండ్ మహిళల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి స్వల్పంగా 99 పరుగులు చేసింది. ఓపెనర్లు సారా బ్రిస్ 2 పరుగులు, సస్కియా హార్లీ 11 పరుగులను ఆరంభంలోనే ఔట్ చేయడంతో స్కాట్లాండ్ తిరిగి పుంజుకోలేకపోయింది. వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ కేథరిన్ బ్రిస్ 25 పరుగులు, 1 ఫోర్, అయిల్సా లిస్టెర్ 26 పరుగులతో కాసేపు క్రీజులో నిలబడటంతో స్కాట్లాండ్ ఆ మాత్రమైనా స్కోరు చేయగలిగింది. కరేబియన్ బౌలర్లలో అఫీ ఫ్లెచర్ 3 వికెట్లు తీయగా, చినెల్లి హెన్రీ, హేలీ మాథ్యూస్, కరిష్మా తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వెస్టిండీస్ ఆరంభంలోనే ఓపెనర్లు స్టెఫానీ టేలర్ 4 పరుగులు, హేలీ మాథ్యూస్ 8 పరుగులతో వికెట్లను కోల్పోయి తడబడింది. అయితే క్వినా జోసెఫ్ 31 పరుగులు, డియాంద్రా డాటిన్ 28 పరుగులతో నాటౌట్‌గా, చినెల్లి హెన్రీ 18 పరుగులతో ధనాధన్ ఆట ఆడి వేగంగా మ్యాచ్‌ను ముగించారు. దీంతో విండీస్ 11.4 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 101 పరుగులు చేసి గెలిచింది. ఒలివియా బెల్‌కు 2 వికెట్లు దక్కాయి. రాచెల్, ప్రపియనాజ్ ఛటర్జీ చెరో వికెట్ తీశారు.

# జర్మనీ కంపెనీపై అదానీ ఫోకస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** దేశంలో తమ సిమెంట్ వ్యాపారాన్ని మరింత విస్తరించేం దుకు అదానీ గ్రూప్ సిద్ధమైంది. జర్మనీ కి చెందిన హైడెల్‌బెర్గ్ మెటీరియల్స్ ఇండియన్ యూనిట్ హైడెల్‌బెర్గ్ సిమెంట్ ఇండియాను కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు తెలు స్తోంది. ఇందుకోసం చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అదానీ గ్రూప్ కంపెనీ అయిన అంబుజా సిమెంట్ ద్వారా రూ.10వేల కోట్లకు కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు తెలిసింది. అదానీ గ్రూప్ కొనుగోలు వార్తల నేపథ్యంలో హైడెల్‌బెర్గ్ ఇండియా షేర్లు సోమవారం దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 18శాతం మేర లాభపడ్డాయి. బిఎస్ఇలో 17.95శాతం లాభంతో 52 వారాల గరిష్ట స్థాయికి రూ.257.85కు చేరింది. అటు ఎన్ఎస్ఇలోనూ షేరు ధర రూ.258కి చేరింది.



తర్వాత షేరు ధర క్షీణించింది. దేశంలో సిమెంట్ రంగంలో అగ్రగామిగా నిలవాలన్న లక్ష్యంతో అదానీ గ్రూప్ దూసుకెళుతోంది. 2022లో అంబుజా, ఎసిసిని హోల్సిమ్‌గ్రూప్ నుంచి కొను గోలు చేసిన అదానీ గ్రూప్ తర్వాత పెన్నా, సంఘీ ఇండస్ట్రీస్‌ను కొనుగోలు చేసింది. మరిన్ని కంపెనీల్లో వాటాల కొనుగోలుకు సిద్ధ మవుతోంది. తద్వారా సిమెంట్ రంగంలో అగ్రగామి గా ఉన్న బిర్లాగ్రూప్ నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌ను దాటేసి నంబర్‌వన్ స్థానాన్ని ఆక్రమిం చాలనుకుంటోంది. అటు అల్ట్రాటెక్ సైతం విస్తరణ పథంలో నడుస్తోంది. మరోవైపు హిడెల్‌బెర్గ్ సిమెంట్ కంపెనీ మైసెమ్, జువారీ సిమెంట్స్ పేరిట దేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలునష్టాల్లో ముగిసాయి. ఉదయం ఐటి స్టాక్స్ అండతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు, తీవ్ర ఒడుదుడుకుల మధ్య ఆరంభ లాభాలు కోల్పోయి వరుసగా ఆరోరోజూ నష్టపోయాయ. ముఖ్యంగా ఎఫ్ఐఐసి అమ్మకాలు, అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగడం వంటి కారణాలతో పతనమ య్యాయి. ముఖ్యంగా హెచ్‌డి ఎఫ్‌సి, రిలయన్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 900 పాయింట్ల మేర పతనం కాగా, నిఫ్టీ 24,800 పాయింట్ల స్థాయికి చేరింది. ఉదయం సెన్సెక్స్ 81,926.99 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,137.77 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 638.45 పాయింట్ల నష్టంతో 81,050 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 218.85 పాయింట్ల నష్టంతో 24,795.75 పాయింట్ల వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, భారతీ ఎయిర్ టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు లాభాల్లో ముగి సాయి. అంతర్జా తీయంగా బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 79.46 డాలర్ల వద్ద ట్రేడయింది.







# అమెజాన్ చేతికి ఎంఎక్స్ ప్లేయర్..

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ తన వీడియో స్ట్రీమింగ్ పోర్ట్ ఫోలియోను మరింత విస్తృతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా దేశీయ ఫ్రీ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ఎంఎక్స్ ప్లేయర్‌ను కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. దీన్ని తమ ప్రకటనలతో కూడిన ఒటిటి సేవలందించిన స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ మినీటీవీలో విలీనం చేసి అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్‌గా తీసు కొచ్చినట్లు వెల్లడించింది. ఎంతకు కొను గోలు చేశా రనే వివరాలను మాత్రం కంపెనీ వెల్ల డించలేదు. పెద్ద సంఖ్యలో ప్రేక్షకులకు ఉచితంగా ప్రీమియం కంటెంట్‌ను అందిం చనున్నట్లు అమెజాన్ ఈ సందర్భంగా తెలిపింది. ఎంఎక్స్ ప్లేయర్ సేవలను యాప్, అమెజాన్‌డాట్ ఇన్ షాపింగ్ యాప్, ప్రైమ్ వీడియో, ఫైర్ టీవీ కనెక్టెడ్ టీవీల్లో వీక్షించొచ్చని అమెజాన్ తెలిపింది. అమెజాన్ ఎంఎక్స్ ప్లేయర్ విలీనం ఆటోమేటిక్ గా జరిగిపోతుందని, ఇందుకోసంయాప్‌ని ఈఇన్ స్టాల్ గానీ, అప్‌గ్రేడ్‌గానీ చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది.

# సోషల్ మీడియా వార్‌తో ఓలా ఎలక్ట్రిక్ షేర్ల పతనం..

**ముంబై, అక్టోబరు 7:** విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ షేర్లు మరోసారి పతనమయ్యాయి. ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీల్లో నమోదైన ఈ కంపెనీ, గరిష్ట స్థాయిల నుంచి దాదాపు 43శాతం పతనమైంది. కంపెనీ సేవ లపై ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న ఫిర్యాదులు దీనికి కారణమయ్యాయి. సోమవారం కూడా ఎన్ఎస్ఇలో కంపెనీ షేరు 8శాతం మేర క్షీణించి రూ.90.37 వద్ద ట్రేడవుతున్నాయి. తాజా పతనానికి కంపెనీ సిఇఒ భవీశ్ అగర్వాల్, ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కర్మల మధ్య సోషల్ మీడియాలో నడిచిన వివాదమే కారణమని మార్కెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఓలా ఎలక్ట్రిక్ సర్వీసుల గురించి కమెడియన్ ఎక్స్‌లో పోస్ట్ చేయడంతో వీరి మధ్య వివాదం మొదలైంది. ఓలాకు తగినన్ని సర్వీసు సెంటర్లు లేవని, దీంతో కస్టమర్లు విసుగు చెందుతున్నారని పేర్కొం టూ తొలుత కునాల్ కర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై స్పందించిన భవీశ్ అగర్వాల్ 'నీ కామెడీ కెరీర్ పూర్తవడంతోనే ఇలాంటి పెయిడ్ పోస్టులు పెడుతున్నావు' అంటూ విరుచుకుపడ్డారు. తన సర్వీసు ఓల సర్వీసు స్టేషన్ వద్ద విధులు నిర్వహిస్తే కామెడీ షోల కంటే ఎక్కువ మొత్తం ఇస్తానంటూ పేర్కొన్నారు. దీనికి ప్రతిగా కునాల్ కూడా 'అసంతృప్తితో ఉన్న కస్టమర్లకు పూర్తి రిఫండ్ ఇవ్వగలరా?' అంటూ సవాల్ విసిరారు. ఇలా సిఇఒ కమెడియన్‌ల మధ్య నెలకొన్న ఈ మాటల యుద్ధంలో కొందరు నెటిజన్లు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కొందరు కునాల్ మాటలతో



ఏకీభవించగా, మరికొందరు భవీశ్‌కు అండగా నిలిచారు. కస్టమర్ల ఇబ్బందులను పట్టించుకోకుండా ఓ కమెడియన్‌తో ఇలా వాదనకు దిగడం సరికాదంటూ కొందరు విమర్శించారు. తన వాహనాన్నిసర్వీసు చేయలేదన్న కారణంతో ఓ కస్టమర్ సర్వీసు సెంటర్‌కు నిప్పు పెట్టిన ఉదంతాన్ని ఈ సందర్భంగా ఓ నెటిజన్ గుర్తుచేశారు.

# నేను బాగానే ఉన్నా.. రతన్ టాటా

**ముంబై, అక్టోబరు 7:** ప్రముఖ పారిశ్రామిక వేత్త రతన్ టాటా సోమవారం ఆసు పత్రికి వెళ్లారు. దీంతో ఆయన తీవ్ర అస్వస్థతకు గురైనట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో దీనిపై స్పందించిన ఆయన, తన ఆరోగ్యంపై స్పష్టతని చ్చారు. తాను బాగానే ఉన్నానని, ఎలాంటి ఆందో ళన అవసరం లేదని పేర్కొన్నారు. ఐసియులో చేరినట్లు వస్తున్న వార్తలను ఖండించారు. బిపి లెవల్స్ పడిపోవడంతో 86 యేళ్ల రతన్ టాటా, సోమవారం ఉదయం ముంబై లోని బ్రీచ్ క్యాండీ



ఆసుపత్రికి వెళ్లా రు. దీంతో ఆయన ఆరోగ్యంపై కథనాలు వచ్చాయి. ఆయనను ఐసియులో చేర్చినట్లు పలు కథనాలు పేర్కొన్నాయి. దీంతో రతన్ టాటా తన ఎక్స్ ఖాతాలో ప్రకటన విడుదల చేశారు. నా గురించి ఆలోచిస్తున్నందుకు చాలా కృతజ్ఞతలు. నా ఆరోగ్యం గురించి జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. వయసు రీత్యా ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల నేపథ్యంలో మెడికల్ చెకప్ చేయించుకుంటున్నా. ఇందులో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను క్షేమంగానే ఉన్నా. అవాస్తవ సమాచారాన్ని ప్రచారం చేయొద్దని ప్రజలు, మీడియాను కోరుతున్నా అని ఆయన వెల్లడించారు.

# వాణిజ్యం

## నిరాశపరచిన ఫెయిల్డ్ ఐపిఒ

**ముంబై, అక్టోబరు 7:** ఫెయిల్డ్ ఐపిఒ సాజ్ హోటల్స్ ఎన్ఎస్ఇ ఎస్ఎమ్ఇ కేటగిరీలో మార్కెట్లోకి అడుగుపెట్టాయి. ఈ క్రమంలో సాజ్ హోటల్స్ ఐపిఒ షేర్లు వాస్తర ఇష్యూ రేటు కంటే 15శాతం తగ్గింపు రేటు రూ.55 వద్ద ఒక్కో షేరు మార్కెట్లోకి అడుగుపెట్టాయి. ఈ క్రమంలో డిస్కౌంట్ రేటు వద్ద తొలిరోజు మార్కెట్లోకి ఐపిఒ షేర్లు అడుగుపెట్టడంతో బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లు పూర్తిగా నిరాశ చెందారు. దీనికి ముందు గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లు ఎలాంటి ప్రీమియం లేకుండా ట్రేడింగ్




కొనసాగించిన విషయం విదితమే. వాస్తవానికి గ్రేమార్కెట్లు అనధికారిక పర్యావరణ వ్యవస్థ ఇక్కడ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడక ముందే షేర్లు ట్రేడింగ్ జరుగుతుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.27.63 కోట్లను సమీకరించింది. ఇందుకోసం పూర్తిగా 42.5లక్షల తాజా ఈక్విటీ షేర్లను కంపెనీ విక్రయించింది. ఐపిఒ రిటైల్ ఇన్వెస్టర్ల కోసం సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1 వరకు అందుబాటులో ఉంది. ఈ క్రమంలో కంపెనీ తన ఇష్యూ ధరను ఒక్కో షేరుకు రూ.65గా ఉంచింది. అలాగే లాట్ పరిమా ణాన్ని 2000 షేర్లుగా నిర్ణయించడంతో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.1.30 లక్షలు పెట్టుబడి గా పెట్టాల్సి వచ్చింది. కంపెనీ తాజా ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను ఇప్పటికే ఉన్న రిసార్ట్‌లను విస్తరించడానికి, వర్కింగ్ కేపిటల్ అవసరాలను తీర్చడానికి, సాధారణ కార్పొరేట్ ఖర్చులను కవర్ చేయడానికి ఉపయోగించాలని నిర్ణయించింది. కంపెనీ నిర్వహిస్తున్న రిసార్టులు ఈవెంట్స్, వెడ్డింగ్స్, మీటింగులు నిర్వహించుకునేందుకు వీలుగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.